పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 174 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 25-9-2026 పేజీలు 15 వేల 5/-

జ్ఞానేశ్‌కుమార్..
రాజీనామా చెయ్

మోదీ, అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ దేశద్రోహులు: రాహుల్

దేశద్రోహులకు కచ్చితంగా శిక్ష పడుతుందని హెచ్చరిక

అపూవర్‌గా మారాలని జ్ఞానేశ్ కుమార్‌కు సూచన

సీఈసీపై అభిశంసన తీర్మానానికి విపక్షాలు సిద్ధం!

48 గంటల్లోగా జ్ఞానేశ్ రాజీనామా చేయాలి

సీజేపీ అల్టిమేటం.. దేశవ్యాప్త ఉద్యమానికి రెడీ

ఆయన రాజీనామా చేయకపోతే జంతర్‌మంతర్ 2.0 తప్పదని హెచ్చరిక

జ్ఞానేశ్ ప్రజాస్వామ్యానికి పెనుముప్పు: అభిజీత్‌దీప్కే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 మీడియా టుడే

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల కమిషనర్లే అభ్యంతరం వ్యక్తం చేశారంటూ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో వచ్చిన వార్తాకథనం నేపథ్యంలో.. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారు దేశంలో ఓట్ల వ్యవస్థను నాశనం చేశారని ఆరోపించారు. వారిని దేశద్రోహులుగా అభివర్ణించారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన రాహుల్.. సీఈసీ జ్ఞానేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో అప్రూవర్‌గా మారిపోవాలని సీఈసీకి సూచించారు. ఆయన చేసింది దేశ వ్యతిరేక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికలూ రిగ్ అవుతున్నాయని.. 2024 సార్వత్రిక ఎన్నికలు పూర్తిగా బూటకమని మండిపడ్డారు. దేశానికి చేసిన నష్టానికిగాను మోదీ, షాలపై దర్యాప్తు జరుగుతుందని.. ప్రజాస్వామ్యం నాశనమవుతుంటే తాము మౌనంగా చూస్తూ కూర్చోబోమని, బాధ్యులను శిక్షిస్తామని హెచ్చరించారు. దేశ ప్రజాస్వామిక వ్యవస్థలను నాశనం చేసే వ్యక్తులు దేశద్రోహులేనని దుయ్యబట్టారు. "గుర్తు పెట్టుకోండి. దేశ ద్రోహులకు కచ్చితంగా శిక్ష పడుతుంది" అని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో రాహుల్.. 'కుట్రదారులు', 'పావులు' అనే పేర్లతో కొందరి ఫొటోలను తెరపై ప్రదర్శించారు. కుట్రదారులు అనే శీర్షిక కింద మోదీ, అమిత్ షా, గౌతమ్ అదానీ, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్, ప్రధాని పీఎస్ పీకే మిశ్రా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చిత్రాలను ఉంచారు. వారు చెప్పినట్టల్లా ఆడుతున్నారనే అర్థం వచ్చేలా.. 'పావులు (పాన్స్)' అనే శీర్షిక కింద కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, విద్యాశాఖ మాజీ మంత్రి ధర్మేంద్ర పధ్రాన్, ప్రముఖ పాత్రికేయుడు అర్ణబ్ గోస్వామి, యోగా గురు రాందేవ్ బాబా తదితరుల ఫొటోలను ప్రదర్శించారు. బీజేపీ మరో 30 ఏళ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్ షా, 'ఈసారి 400 సీట్లు' అని మోదీ అంటున్న వీడియోలను కూడా చూపిన రాహుల్.. ప్రజాస్వామిక వాతావరణంలో పనిచేసే ఏ రాజకీయ నాయకుడూ అలాంటి వ్యాఖ్యలు చేయరని విమర్శించారు. భారతదేశంలో.. ప్రజా వ్యతిరేకత అనే సహజమైన ప్రజాచైతన్యం ఉంటుందని, అది ఎవరినీ వదిలిపెట్టదని గుర్తుచేశారు. తానొక రాజకీయ కుటుంబం నుంచి వచ్చానని, ప్రభుత్వ పాలనపై ప్రజా వ్యతిరేకత ఎలా ఉంటుందో తనకు తెలుసునని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్ యుద్ధంలో గెలిచిన తర్వాత కూడా ఇందిరాగాంధీ ఒకటిరెండేళ్లలోనే పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత ఎదుర్కొన్నారని ఆయన ఉదహరించారు. దేశంలో ప్రాంతీయ పార్టీలు కూడా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొన్నాయని.. కానీ నరేంద్రమోదీ, అమిత్ షా మాత్రం ప్రజావ్యతిరేకతను ఎందుకు ఎదుర్కొనడం లేదనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు మనందరికీ తెలుసని వ్యంగ్యంగా అన్నారు. "ప్రజా వ్యతిరేకత పూర్తిగా కనిపించకపోవడమా? ఇది సద్దాంహుస్సేన్ పాలనలోని ఇరాక్‌లో, ఉత్తర కొరియా వంటి చోట్ల మాత్రమే జరుగుతుంది" అని వ్యాఖ్యానించారు.

ఓటే పోతే..

ఓటే మన ప్రజాస్వామ్యానికి పునాది అని.. ఎన్నికల కమిషన్ సంరక్షించే ఓటు రాజ్యాంగాన్ని కాపాడుతుందని రాహుల్ పేర్కొన్నారు. "అంతటి కీలకమైన ఓటే ధ్వంసమైపోతే రాజ్యాంగం కూడా నాశనమైనట్టే. దానికి ఎలాంటి శక్తీ ఉండదు. రాజ్యాంగం ధ్వంసమైతే.. చట్టాలు అక్రమంగా, వ్యవస్థలు అరరహితంగా మారుతాయి" అని ఆందోళన వెలిబుచ్చారు. ఓటు చోరీ వల్ల చట్టాల చోరీ, వ్యవస్థల చోరీ జరుగుతుందని వ్యాఖ్యానించారు. దేశంలో ఓటు చోరీ కుట్రకు తెరతీసినవారెవరో దేశానికి తెలుసన్నారు. ఓట్ల చోరీ తర్వాత చేసిన చట్టాలన్నీ చెల్లనివేనన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టి తొలగించేందుకు లోక్ సభ, రాజ్యసభల్లో వచ్చేవారం నోటీసులు సమర్పించాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. దీనితో ప్రతిపక్షాలు మూడోసారి సీఈసీ తొలగింపునకు నోటీసు ఇచ్చినట్లవుతుంది. ఇందుకోసం ఇండియా కూటమి పార్టీలన్నీ మరో సారి సమావేశం కానున్నాయి. జ్ఞానేశ్‌కుమార్ తొలగింపునకు 73 మంది విపక్ష ఎంపీలు ఈ ఏడాది ఏప్రిల్ 24న ఇచ్చిన నోటీసు ప్రస్తుతం రాజ్యసభలో పెండింగ్‌లో ఉంది.



అనుమతులుంటే
22ఏలో ఉన్నా రిజిస్ట్రేషన్

జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతుల పత్రాలిస్తే చాలు

2 లక్షల ఇళ్లు, ప్లాట్లు, ప్లాట్లకు లైన్ క్లియర్

ఉత్తర్వుల అమలుకు జిల్లా స్థాయి కమిటీ

ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం: పొంగులేటి

హైదరాబాద్, సెప్టెంబరు 24 మీడియా టుడే



సెక్షన్-22ఏలో ఉన్న ఆస్తులు/భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 22ఏ ప్రకారం నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ.. సంబంధిత ప్రభుత్వ సంస్థల నుంచి చట్టబద్ధమైన అనుమతులు పొంది అభివృద్ధి చేసిన ఓపెన్ ప్లాట్లు, ఇళ్లు, ఫ్లాట్లకు నిర్దేశిత నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ గురువారం రాత్రి కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్-1908లోని సెక్షన్-22ఏ ప్రకారం నిషేధిత జాబితా (ప్రొహిబిషన్ ఆర్డర్ బుక్)లో ఉన్నప్పటికీ భూములు, ఆస్తుల క్రయవిక్రయాలకు ప్రతిబంధకాలు ఉండబోవని తెలిపారు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), హైదరాబాద్ మెట్రోపాలిటల్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ) అనుమతులు ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అడ్డంకులు తొలగినట్లయింది. నిషేధిత జాబితాతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే జీవో నెం.118, జీవో నెం.76లను జారీ చేసిన ప్రభుత్వం.. తాజాగా తీసుకున్న నిర్ణయంతో ప్రజలకు మరింత ఉపశమనం కలగనుంది. రంగారెడ్డి జిల్లాలో 44 కాలనీలు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 65 కాలనీలు కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా 264 కాలనీల్లో ఆస్తులు/భూముల విక్రయాలకు స్వేచ్ఛ లభించినట్లయింది. అయితే ఏదైనా న్యాయస్థానం తీర్పులు ప్రతికూలంగా ఉంటే ఆ ఆస్తులు/భూములను రిజిస్ట్రేషన్ చేయరు. తుది తీర్పులకు లోబడే క్రయవిక్రయాలు ఉంటాయి. క్రయవిక్రయాలు చేసుకునే వారు విధిగా చెల్లుబాటయ్యే పత్రాలను చూపించాల్సి ఉంటుంది. లింక్ డాక్యుమెంట్లు సమర్పిస్తే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇస్తారు. ఈ ప్రక్రియలో ఏవైనా సమస్యలు తలెత్తితే వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు వీలుగా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా రిజిస్ట్రార్, హెచ్ఎండీఏ/పురపాలక సంస్థ/గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధి సభ్యులుగా ఉన్నారు.

ఏఎస్‌జీగా నర్సింహశర్మ పునర్నియామకం

హైదరాబాద్, సెప్టెంబరు 24 : మీడియా టుడే



కేంద్ర ప్రభుత్వం తరఫున తెలంగాణ హైకోర్టులో ప్రాతినిధ్యం వహించే కీలకమైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ)గా సీనియర్ న్యాయవాది బీ నర్సింహ శర్మ పునర్నియామకం అయ్యారు. ఇప్పటికే ఆ పదవిలో కొనసాగుతున్న నర్సింహ శర్మ పదవీకాలాన్ని పొడిగిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబరు 17 నుంచి మరో మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాదులు నర్సింహశర్మను సత్కరించారు.

సీఎం రేవంత్‌కు
ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు

ఉత్తమ ప్రజాసేవకుడిగా ఎంపిక

నేడు కేరళంలో ప్రదానం



హైదరాబాద్, సెప్టెంబరు 24 మీడియా టుడే

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్-బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డుకు ఎంపిక అయ్యారు. ఉత్తమ ప్రజాసేవకుడిగా గుర్తిం చి కేరళంకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది. ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళంలోని నిలంబూర్‌లో శుక్రవారం అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో పురస్కారం కింద రూ.లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ.వేణుగోపాల్ పాల్గొనున్నారు. తెలంగాణలో రైతులు, వెనుబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ చేపట్టిన విినూత్న కార్యక్రమాలు, దూరదృష్టిగల నాయకత్వానికిగానూఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. కాగా, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం కాంగట?స్రలో సీనియర్ నాయకుడు. 8సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడంతోపాటునాలుగు సార్లు మంత్రిగా సేవలు అందించారు.

నేడు గణపతి నిమజ్జనోత్సవం

హైదరాబాద్‌లో శోభాయాత్రకు విస్తృత ఏర్పాట్లు

మధ్యాహ్నంలోపు ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం

హైదరాబాద్, సెప్టెంబరు 24 మీడియా టుడే

కోట్లాది మంది భక్తులతో ఘనంగా పూజలందుకున్న విగ్నమూర్తి వినాయకుడు నేడు సెలవంటూ గంగమ్మ ఒడికి చేరనున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా గణపతి విగ్రహాల నిమజ్జనోత్సవం శుక్రవారం జరగనుంది. హైదరాబాద్‌లో గణేశ్ మహానిమజ్జనానికి, అంగరంగవైభంగా సాగే శోభాయాత్రకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే హుస్సేన్‌సాగర్ తీరం జనసంద్రంగా మారింది. నగరంలోని ప్రధాన నిమజ్జన కేంద్రాల వద్ద కూడా పరిస్థితి అలాగే ఉంది. ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్‌బండ్, పీపుల్స్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన క్రేన్ల వద్ద ఏకదంతుడి విగ్రహాలు బారులు తీరుతున్నాయి. హుస్సేన్‌సాగర్‌తోపాటు హైదరాబాద్‌లో 140 చోట్ల విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. ఇందులో 20 వరకు ప్రధాన నిమజ్జన కేంద్రాలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇక్కడ ఉదయం 7 గంటలకే శోభాయాత్రను ప్రారంభించాలని భావిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల్లోపు మహాగణపతి నిమజ్జనం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బాలాపూర్ గణపతి శోభాయాత్రను ఉదయమే ప్రారంభించేలా ఏర్పాట్లు చేసుకోవాలని పోలీసులు నిర్వాహకులకు సమాచారమిచ్చారు.

కరువు తీరా కురిసింది

వాగులు, ప్రాజెక్టులకు జలకళ... తీరం దాటాకా జోరు వాన

తీరం దాటిన ఉత్తరాంధ్రలో ఈదురుగాలుల బీభత్సం

అడుగంటిన జలాశయాల్లోకి భారీగా ప్రవాహాలు

ప్రకాశం బ్యారేజీలోకి 13,315 క్యూసెక్కుల నీరు

పోలవరం నుంచి 2.5 లక్షల క్యూసెక్కుల వరద

ప్రమాదకరంగా పొంగి పొర్లుతున్న వాగులు, గెడ్డలు

పలుచోట్ల నీట మునిగిన పంటలు

హైదరాబాద్, సెప్టెంబరు 24 మీడియా టుడే



తీవ్ర వాయుగుండం తీరం దాటేటప్పుడు, ఆ తర్వాత భారీ వర్షాలతో రాష్ట్రం తడిసి ముద్దయింది. మూడు నెలలుగా వణికించిన ఎల్‌నినో ప్రభావానికి చెక్ పెడుతూ, పైరు పచ్చలకు వరుస వానలు ప్రాణం పోశాయి. అడుగంటిన జలాశయాల్లోకి తిరిగి వరద ప్రవాహాలు చేరుతున్నాయి. సగం కూడా నిండని విశాఖలోని ముడసర్లోవ, గంభీరం, మేహాద్రిగెడ్డ రిజర్వాయర్లలోకి భారీగా నీరు చేరుతోంది. ఇసుక బయటపడిన ప్రకాశం బ్యారేజీకి రెండు రోజులుగా వచ్చిపడుతున్న వరదను సముద్రంలోకి వదిలేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వాయుగుండం తీరం దాటిన శ్రీకాకుళం జిల్లాలో, మరికొన్ని చోట్ల వరి పంట ముంపునకు గురైంది. అయితే, మొక్క ఇంకా పూత దశకు కూడా చేరుకోనందున వరికి ముప్పేం లేదని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఆ జిల్లాలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. చాలా చోట్ల రోడ్లపై భారీ వృక్షాలు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. మొక్కజొన్న 459.5 హెక్టార్లు, పత్తి 95 హెక్టార్లలో ముంపునకు గురైంది. గెలలతో ఉన్న అరటి చెట్లు విరిగిపడ్డాయి.

దెబ్బతిన్న పంటలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పరిశీలించారు. విశాఖలోని ఎండాడలో 280 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పురాతనమైన సెయింట్ ఆంథోనీ పాఠశాల గోడ కూలిపోయింది. పలుచోట్ల కొండ చరియలు జారిపడ్డాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అనకాపల్లి జిల్లాలో చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండిపోయాయి. విజయనగరం జిల్లా కొత్తవలస మండలంలో అత్యధికంగా 18.1సెంటీమీటర్ల వర్షం నమోదయ్యింది. 1,700 ఎకరాల్లో వరి, 150 ఎకరాల్లో పత్తి పంట మునిగిపోయింది. 129 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. 31 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి.

పొంగి పొర్లుతున్న వాగులు...

వర్షాలతో కాకినాడ జిల్లా తడిచి ముద్దయింది. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం 8.30 గంటలకు వరకు జిల్లావ్యాప్తంగా 23.46 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా జగ్గంపేటలో 15 సెంటీమీటర్ల వర్షం కురిసింది. కాకినాడ నగరంలో ఆర్టీసీ బస్టాండ్ మునిగిపోయింది. వర్షాలకు తాళ్లరేవులో ఓ ఇంటిగోడ కూలి లక్ష్మీనారాయణ(8) మృతి చెందాడు. ఉప్పాడలో సముద్రం అల్లకల్లోలంగా మారి, రాకాసి అలలు ఎగసిపడ్డాయి. జిల్లావ్యాప్తంగా 8,042 ఎకరాల్లో వరి పంట నీటమునిగింది. సుద్దగడ్డకు వరద పోటెత్తడంతో పిఠాపురం నియోజకవర్గంలో 2,700 ఎకరాలు నీటమునిగాయి. ఏలేరు వరద ముప్పు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సగటు వర్షపాతం 114.7గా నమోదైంది. ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో కొండవాగులు పొంగుతున్నాయి. ఎర్రకాలువ, పోగొండ, జల్లేరు జలాశయాల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. పశ్చిమగోదావరి జిల్లాలో రెండు రోజుల్లో దాదాపు 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలకు ఎర్రకాలువ పొంగి పొర్లడంతో రాకపోకలు నిలిచి పోయాయి. 850 ఎకరాల్లో వరిపంట ముంపుబారిన పడింది. ప్రకాశం జిల్లాలోని దర్శిలో అత్యధికంగా 28.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

పంటకు ప్రాణం

వర్షాలతో పల్నాడు జిల్లాలో పంటలు కళకళలాడున్నాయి. మిరప సాగు ఊపందుకోనున్నది. నర్సరీలకు పరిమితమైన మిరప నారును పొలాల్లో నాటేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. పత్తి, కంది పంటలకు వర్షం ప్రాణం పోసింది. గుంటూరు జిల్లాలో సగటు వర్షపాతం 66.4 మిల్లీమీటర్లు నమోదయింది. వాణిజ్య పంటలకు ఈ వర్షం మేలు చేస్తుందని రైతులు తెలిపారు. ఇక..కృష్ణా జిల్లాలో 135.5 మిల్లీమీటర్లు, ఎన్టీఆర్ జిల్లాలో 2,684.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఎన్టీఆర్ జిల్లాలో అత్యధికంగా తిరువూరులో 129 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 2500 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని చెరువులకు జలకళ వచ్చింది. దేవరపల్లి మండలంలోని పల్లంట్ల, దేవరపల్లి గ్రామాల్లో మిరప, కురుకూరులో అరటికి కొంతమేర నష్టం జరిగింది. అనపర్తి మండలం పొలమూరు రోడ్డులో ఎర్రకాలువ వంతెన వద్ద భారీ వృక్షం నేలకొరిగింది. నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయంలోకి వర్షపు నీరు చేరి కొద్ది గంటల పాటు నిలిచిపోయింది.

దానంపై
అనర్హతవేటు సబబే

పార్టీ ఫిరాయింపుల అంశంలో కఠినంగా వ్యవహరిస్తాం

అలాంటివారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేం: సుప్రీం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 మీడియా టుడే

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పదునును పునరుద్ఘాటిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం సమర్థించింది. ఒకసారి పార్టీ మారి అనర్హత ముద్ర పడిన తర్వాత, తిరిగి పాత పార్టీలోకి (ఘర్ వాపసీ) వచ్చినా ఆ అనర్హత చెరిగిపోదని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ క్రమంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శాసనసభ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ వాటిని కొట్టివేశారు. దీనిపై వారు హైకోర్టును ఆశ్రయించగా.. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పేరా 2(1)(ఎ) రెడ్ విత్ 191(2) ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించింది. దానం నాగేందర్ 19న సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. దానిపై గురువారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. తొలుత దానం నాగేందర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ చాలా కీలకమైనదని.. అందులోని మొదటి భాగం ప్రకారం ఎమ్మెల్యే స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకుంటేనే అనర్హత వేటు పడుతుందని పేర్కొన్నారు. అంతేకాదు 10వ షెడ్యూల్‌లో 'క్షమించే/మన్నించే' (కాండోనేషన్) నిబంధన లేదా 'ఘర్ వాపసీ' (స్వగృహానికి తిరిగొచ్చేయడం) సదుపాయం ఉందని... తమ కేసు సరిగ్గా ఈ 'ఘర్ వాపసీ' పరిధిలోకి వస్తుందని ధర్మాసనానికి నివేదించారు. దానం నాగేందర్ ఇప్పటికీ బీఆర్ఎ?సలోనే ఉన్నారని, పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యారని.. బీఆర్ఎస్ సైతం ఎలాంటి ఫిర్యాదు చేయలేదని వివరించారు. ఘర్‌వాపసీ ద్వారా తిరిగొచ్చినప్పుడు పార్టీ అంగీకరిస్తే.. పార్టీ మారిన మరక పోతుందని, రాజ్యాంగం కూడా తప్పు తెలుసుకుని తిరిగొచ్చిన వ్యక్తిని క్షమించడానికి అవకాశం కల్పిస్తోందని పేర్కొన్నారు.

వెంకట్రాంపురంలో కన్నులపండువగా గణేశుని నిమజ్జనోత్సవం

అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా ముగిసిన వినాయక నవరాత్రులు

టీడీపీ మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు



ఒక్క గ్రామ యువజన కమిటీ సభ్యులకు, భక్తులకు మరియు ప్రజలకు కీసరి నాగయ్య ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గరిడేపల్లి:సెప్టెంబర్24: మీడియా టుడే:

గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నవరాత్రుల భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న ప్రథమ పూజ్యుడు వినాయక స్వామి నిమజ్జన వేడుకలను గురువారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథునికి భక్తిప్రపత్తులతో వీడ్కోలు పలికారు. డప్పు చప్పుళ్లు, భజనలు మరియు యువకుల కోలాటాల నడుమ సాగిన వినాయకుని శోభాయాత్ర గ్రామ వీధుల్లో కనులపండువగా సాగింది. “గణపతి బప్పా మోరియా.. మళ్లీ రావయ్యా మా స్వామి” అంటూ భక్తులు చేసిన జైకారాలతో వెంకట్రాంపురం మార్మోగింది.?భారీగా అన్నదాన కార్యక్రమం :నిమజ్జన వేడుకల పురస్కరించుకుని గ్రామ ప్రజలు మరియు భక్తుల కోసం ప్రత్యేకంగా భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.?సాంస్కృతిక కార్యక్రమాల సందడి:ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు మరియు యువకులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు గ్రామస్థులను ఎంతగానో అలరించాయి. ఉత్సవాలు ప్రశాంతంగా, ఆనందకర వాతావరణంలో విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి

విద్యావేత్త ఊడుగుల సత్యనారాయణ గౌడ్ యాదిలో సంస్మరణ సభ

నివాళులర్పించిన విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
చెన్నారావుపేట,సెప్టెంబర్ 24

మండలం లోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన విద్యావేత్త, రాజకీయ నాయకుడు ఊడుగుల సత్యనారాయణ గౌడ్ యాదిలో గురువారం హనుమకొండలోని ఓ ప్రైవేటు హోటల్‌లో సంస్మరణ సభ నిర్వహించారు. దశదిన కర్మ సందర్భంగా ఆయన తమ్ముళ్లు శ్రీను, వివేక్, వేణు, శ్రావణ్, చెల్లెళ్లు స్వరూప, చంద్రకళ, కుమారులు చాణక్య, గౌతమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సత్యనారాయణ గౌడ్ విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సుమారు 40 ఏళ్ల క్రితం హనుమకొండ నడిబొడ్డున లిటిల్ స్టార్ పబ్లిక్ పాఠశాలను స్థాపించి వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించారని గుర్తుచేశారు.విద్యారంగంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లో ఆయన చేసిన సేవలు పలువురికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కుటుంబ సభ్యులు, తమ్ముళ్లు కొనసాగించాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ కోరారు.ఈ సందర్భంగా వరంగల్‌కు చెందిన కళాకారులు సత్యనారాయణ గౌడ్ మంచితనం, సేవలను స్మరిస్తూ ఆలపించిన పాటలు సభికులను భావోద్వేగానికి గురిచేశాయి. కళాకారులు యోచన, మానుకోట ప్రసాద్, మచ్చ దేవేందర్, నేర్నాల కిశోర్, రమాదేవి, తాళ్ల సునీల్, మైస ఎర్రన్న, శాలిని, బరిగేల రవి, యుగంధర్, సతీష్, హర్షవర్ధన్ తదితరులు పాటలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్ భార్య సరోజన, కుమారులు చాణక్య, గౌతమ్, కుటుంబ సభ్యులు, ఉప్పరపల్లి గ్రామ పెద్దలు చింతకింది అశోక్, కంరుద్దీన్, చింతల జయేందర్ రెడ్డి, మాటూరి కొమురయ్య, ఊడుగుల వీరస్వామి, మండ రామ్ నారాయణ, మేరుగు బాబు తదితరులతో పాటు మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, సామాజికవేత్త జిలకర శ్రీనివాస్, కళాకారులు, మిత్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ పోల్ విరిగి ఆవుపై పడిన వైర్లు

విద్యుదాఘాతంతో ఆవు మృతి.. రైతు కుటుంబానికి ఆర్థిక నష్టం

పాడి ఆవు పాలతోనే కుటుంబ జీవనానికి ఆసరా



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

విద్యుత్ పోల్ విరిగి వైర్లు తెగిపడటంతో గడ్డి తింటున్న ఆవు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన విషాద ఘటన హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గడ్డి పెద్ద ఆంజనేయులు తన వ్యవసాయ భూమి వద్ద ఆవును కట్టివేయగా, ఆవు గడ్డి తింటున్న సమయంలో సమీపంలోని విద్యుత్ పోల్ ఒక్కసారిగా విరిగిపడి విద్యుత్ వైర్లు ఆవుపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు మృతి చెందడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. వ్యవసాయ పనులతో పాటు పాడి ఆవు పాల ద్వారా వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు ఎంతో ఉపయోగపడేదని, నిత్యావసర ఖర్చులకు సైతం ఆ ఆదాయం ఆధారంగా ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంతోకాలంగా పశువును పెంచుకుంటూ పాల విక్రయంతో జీవనం సాగిస్తున్న తరుణంలో ఆవు మృతి చెందడం తమకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వైర్లను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. విద్యుత్ పోల్ విరిగి ఆవు మృతి చెందిన ఘటనపై సంబంధిత అధికారులు పరిశీలించి బాధిత రైతు కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మల్లంపల్లిలో పందుల మృతిపై
పశువైద్య అధికారుల పరిశీలన

మృతిచెందిన పందులకు పోస్టుమార్టం

నమూనాలు సేకరించి హైదరాబాద్‌కు పంపిన అధికారులు

ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యుల వెల్లడి - పశువైద్య అధికారి డాక్టర్ వడ్డేపల్లి రమేష్



జెడి మల్లంపల్లి సెప్టెంబర్ 24 (మీడియా టుడే)

జేడీ మల్లంపల్లి గ్రామానికి చెందిన గంట చిన్నకు చెందిన పందులు మృతి చెందుతున్నట్లు సమాచారం అందడంతో సెప్టెంబర్ 23న స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ వడ్డేపల్లి రమేష్,వరంగల్ జిల్లా అనిమల్ డిసీజ్ డయాగ్నస్టిక్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్‌తో కలిసి మృతిచెందిన పందులను పరిశీలించారు.అనంతరం పోస్టుమార్టం నిర్వహించి,పందుల నుంచి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌కు పంపించారు.ప్రస్తుతం అనుమానిస్తున్న వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ముందుజాగ్రత్తగా పందుల పాకను క్రిమిసంహారక మందులతో స్ప్రే చేయాలని గంట చిన్నకు సూచించారు.అనారోగ్యంగా ఉన్న పందులను మిగతా వాటి నుంచి వేరుచేసి,ఇమ్యూనిటీ బూస్టర్‌లు వినియోగించాలని సూచించారు.అలాగే ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఇతర పందుల పెంపకందారుల పందులకు వ్యాక్సినేషన్ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

వృద్ధుల సంక్షేమం , సాధికారత వారోత్సవం -- 2026



నిజామాబాదు సెప్టెంబర్ 24 (మీడియా టుడే ప్రతినిధి):

అంతర్జతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగముగా తేది: 24-09-2026 (గురువారము) న “వృద్ధుల సంక్షేమం , సాధికారత వారోత్సవం -- 2026 ప్రారంభ” కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నిజామాబాద్ చాంబరులో నిర్వహించారుఇట్టి కార్యక్రమములో వయో వృద్ధుల సంక్షేమానికై ప్రభుత్వము ద్వారా చేపట్టబడే వివిధ రకాల పతకములను మరియు వయో వృద్ధుల సంక్షేమానికి ఏర్పాటు చేయబడిన చట్టాల వివరాలను, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమములో అదనపు కలెక్టర్ భుజంగ రావు , జిల్లా సంక్షేమ అధికారిణి, సౌందర్య, పర్యవేక్షకులు,శ్రీనివాస్, రేఖ, పోలీసు శాఖ నుండి శ్రీ రాజు ఎస్ ఐ,జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు ఆజనేయులు , మాయావార్ రాజేశ్వర్, నారాయణ రెడ్డి , ఫయాజుద్దీన్ , వాసవి క్లబ్ రవి , , జిల్లాలో గల సీనియర్ సిటిజన్ ఫోరమ్స్/ అసోసియేషన్స్/ ట్రస్టులు/ ఫౌండేషన్స్, అధ్యక్షులు, కార్యదర్శులు , ప్రతినిధులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

ఆర్థిక, వ్యక్తిగత సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య


ఎస్ హెచ్ ఓ విశ్వేశ్వర్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,గీసుగొండ, సెప్టెంబర్ 24

ఆర్థిక, వ్యక్తిగత సమస్యలతో మనస్తాపానికి గురైన వంచనగిరి గ్రామానికి చెందిన ఎడ్డె రవికుమార్ (42) ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు.పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 20న ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో వంచనగిరి గ్రామంలోని బతుకమ్మ గడ్డ సమీపంలో రవికుమార్ గడ్డిమందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు తొలుత ఎంజీఎం ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఏకశిల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో మృతి చెందాడు.కొంతకాలంగా ఆర్థిక, వ్యక్తిగత సమస్యల కారణంగా రవికుమార్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు అతని భార్య ఎడ్డె సుమలత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భర్త మృతిపై ఎలాంటి అనుమానం లేదని ఆమె తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.భార్య ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ విశ్వేశ్వర్ తెలిపారు.

నామినేషన్ వేసిన జగన్ మోహన్ గౌడ్



నిజామాబాదు సెప్టెంబర్ 24 (మీడియా టుడే ప్రతినిధి):

అక్టోబర్ 4వ తేదీన జరగనున్న నిజామాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పోటీ చేయడం కోసం ఈరోజు రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయంలో న్యాయవాది మల్లెపూలు జగన్మోహన్ గౌడ్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను జిల్లాలో ఇంకా మరింత పటిష్టం చేయడం కోసం, సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడం తోపాటు ప్రజలకు ఎల్లవేళలా రక్తాన్ని అందించే విధంగా, జిల్లాలో అనేక సేవ నిర్వహించి ఇంకా అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నం చేయడం కోసం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలియజేశారు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మీ అమూల్యమైన ఓటును నాకు వేసి గెలిపించలని విజ్ఞప్తి చేస్తున్నాను అని తెలిపారు.

డిగ్రీ అడ్మిషన్లకు నేడు చివరి అవకాశం

మిగిలిన సీట్లకు రిజర్వేషన్ల ఆధారంగా ప్రవేశాలు

ఒరిజినల్ ధ్రువపత్రాలతో కళాశాలకు రావాలి: ప్రిన్సిపాల్ శార్వాణి

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 24

డిగ్రీ ప్రథమ సంవత్సరం మిగిలిపోయిన సీట్లలో ప్రవేశాలకు శుక్రవారం చివరి అవకాశమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శార్వాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు శుక్రవారం కళాశాలకు స్వయంగా హాజరై తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో సంప్రదించాలని సూచించారు.మిగిలిపోయిన సీట్లను నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ఆధారంగా కేటాయించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. శనివారం 26వ తేదీ విద్యార్థుల ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అనంతరం సీట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసి ఇప్పటివరకు డిగ్రీలో ప్రవేశం పొందని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ శార్వాణి కోరారు.

దాడికి యత్నించిన వ్యక్తిపై ఫిర్యాదు



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 24:

రాయికల్ మండలం అల్లీపూర్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎల్ఎం గంగారాజుపై దాడికి యత్నించిన అల్లీపూర్‌కు చెందిన రవిపై గురువారం విద్యుత్ శాఖ సిబ్బంది ఎస్సై సుధీర్ రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఈ నవీన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ సిబ్బందిపై దాడికి యత్నించినా వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎస్సైకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సిబ్బందితో దురుసుగా ప్రవర్తించవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెండవ రోజు గణేష్ నిమజ్జనం ఉత్సవాలు



జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 24

జగిత్యాల పట్టణంలో రెండవ రోజు కూడా గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న కూడా భక్తులు భజన కోలాహల నృత్యాల మధ్య గణపయ్యను గంగమ్మ ఒడిలోకి చేర్చుతున్నారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ వారు బంధవస్తు పర్యవేక్షిస్తున్నారు.. మున్సిపల్, వైద్య, రెవెన్యూ, అగ్నిమాపక మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో నిమజ్జన ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నాయి..

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 24:

రాయికల్ మండలం అల్లీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని మారంపల్లి వెన్నెల ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా “యువతకు పర్యాటక ప్రాముఖ్యత” అనే అంశంపై మండల స్థాయి ఉపన్యాసంలో ద్వితీయ స్థానం సాధించి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కిరణ్ తెలిపారు. వెన్నెలను ఎంఈఓ రాఘవులు, సర్పంచ్ గౌతమి అభినందించారు.

రామాజీపేట విద్యార్థులు.


మండలంలోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 26 నుండి జిల్లా స్థాయిలో జరిగే కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు రమేష్, విజయ్ కుమార్, కిరణ్ వర్మ తదితరులు అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 24:

రాయికల్ పట్టణంలో ఎస్‌జీటీయూ మండల శాఖ ఆధ్వర్యంలో 12మంది ఎస్‌జీటీ ఉత్తమ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ఎంఈవో శ్రీపతి రాఘవులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సమాజ అభివృద్ధికి వారి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి రాజేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పోషణ మాసం వేడుకలు



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 24:

రాయికల్ పట్టణంలో కౌన్సిలర్ కునారపు మానస భూమేష్ అధ్యక్షతన గురువారం పోషణ మాసం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాలు ఎక్కువ శాతం ఆకు కూరలు, కూరగాయలు, పప్పు దినుసులలో ఉంటాయని... ఐరన్ మునగాకులో ఎక్కువగా ఉంటుందని...వీటిని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రీస్కూల్ పిల్లల తల్లులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, రమాదేవి, పద్మ, ఉమాదేవి, రాజేశ్వరి, ఆయమ్మలు సుభద్ర, కమల, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల పై పోలీసుల దాడి దుర్మార్గం

-పాలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రావు.



మహబూబ్‌నగర్. సెప్టెంబర్ 24 మీడియా టుడే ప్రతినిధి:-

హైదరాబాద్ లోని అత్తపూర్ పోలీస్ స్టేషన్లో న్యాయవాదులపై పోలీసులు చేసినదాడి దుర్మార్గపు పనని పాలమూరు బార్ సోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు అన్నారు. గురువారం జిల్లా కోర్టు లో న్యాయవాదులందరూ తమ విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించి పోలీసులకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు . ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రావు మాట్లాడుతూ. ఎన్ని చట్టాలు వచ్చినా ,ఎన్ని నిబంధనలు చేసిన న్యాయవాదులపై దాడులు ఆగడం లేదని అన్నారు. పోలీసులు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు సందర్భాన్ని బట్టి న్యాయవాదులు కోరితే ప్రత్యేకమైన రక్షణ కల్పించాలని కోరారు .న్యాయవాది దాడి వెనుక ఎంతటి వారు ఉన్నప్పటికీ ఎవరిని వదిలిపెట్టకూడదని ఆయన కోరారు. మహిళ న్యాయవాదిపై పోలీసులు ప్రవర్తించిన తీరును ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేశీకటయ్య, ప్రధాన కార్యదర్శి డబ్బుల నర్సింహారెడ్డి, సీనియర్ న్యాయవాదులు చంద్రమౌళి, వెంకటేష్,నరేందర్ గౌడ్,పరమేష్ గౌడ్ మహిళా న్యాయవాది ఉమా మహేశ్వరి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే, ఇంజనీర్స్ డే వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 24:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట లైన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఆధ్వర్యంలో టీచర్స్ డే ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్-2 లయన్ వెంకటేశ్వ రరావు గూడపూరి హాజర య్యారు. సన్మాన గ్రహీతలుగాఇంజనీర్లు డి ఈ వెంకటేశం,సందీప్ రెడ్డి ఆశిష్ రాఘవ పాల్గొని సన్మానం అందుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల విభాగంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రహత్ ఖానం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ జగదీష్, కే.కోటేష్, కే.శేఖర్, పల్లె మోహన్ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి,మస్తాన్ తదితరులు సన్మానం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట అధ్యక్షులు డాక్టర్ భాస్కరరావు,సెక్రెటరీ లయన్ మహ్మద్ ఉస్మాన్, ట్రెజరర్ లయన్ గంటల నరేందర్ రెడ్డి,జోన్ చైర్ పర్సన్ జినుకల ప్రభాకర్, రీజియన్ చైర్ పర్సన్ లయన్ నంజీవరెడ్డి సిరిగిరెడ్డి,చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కృష్ణారెడ్డి యాపాల,లయన్ గుత్తా నర్సిరెడ్డి,బొడ్డు శంకరయ్య,సురేందర్ రావు,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు గణపతి లడ్డూకు భారీ డిమాండ్

60,116 రూ.లకు స్వీకరించిన జంగం సుధాకర్



గజ్వేల్ సెప్టెంబర్ 24మీడియా టూ డే

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డూ వేలం పాట బుధవారం రాత్రి అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ వేలం పాటలో కాలనీకి చెందిన ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీ పడ్డారు.చివరికి తీవ్ర పోటీ మధ్య హౌసింగ్ బోర్డు నివాసి ప్రముఖ వ్యాపారవేత్త జంగం సుధాకర్ 60,116 (అరవై వేల ఒక వంద 16 రూపాయలు) పలికి స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా జంగం సుధాకర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతోనే తనకు ఈ లడ్డూ దక్కిందని ఈ ప్రసాదం వల్ల తమ కుటుంబానికి కాలనీ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.లడ్డూ వేలం ద్వారా వచ్చిన ఈ నగదును ఆలయ కమిటీ వారు తదుపరి సేవా కార్యక్రమాలకు, ఉత్సవ నిర్వహణకు ఉపయోగించనున్నారు. లడ్డూను దక్కించుకున్న సుధాకర్‌ను కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.తిరుపతిరెడ్డి.ప్రధాన కార్యదర్శి.మైపాల్ రెడ్డి కాలనీ పెద్దలు తోకల జయసింహారెడ్డి. సోమేశ్వర్ రెడ్డి మహబూబ్ రెడ్డి సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, శ్రీనివాస్ రాజ నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పేర్ల యాదగిరి, ఎం. మధుసూదన్ రావు, పి. రమేష్,భాస్కర్ రావు, నంగునూరి విజయ్, బొడ్డు రమేష్, హౌసింగ్ బోర్డ్ కాలనీ ఇంటి యజమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నాలాల ఆక్రమణతో ఇండ్లలోకి చేరిన వరద నీరు

మూడు రోజుల్లో ఆక్రమణలు తొలగించి నాలాలను పునరుద్ధరించాలి.

డీఎఫ్ఓ మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి.



నడిగూడెం, సెప్టెంబర్ 24. మీడియా టుడే:
మండల కేంద్రంలో నాలాలు ఆక్రమణలకు గురికావడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక లోతట్టు ప్రాంతాల్లోకి చేరుతోంది. గురువారం ఉదయం కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వర్షపు నీరు చేరిన ఇళ్లను మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ దామోదర్‌రెడ్డి తహసిల్దార్ ఎల్ మంగ, స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, నాలాల ఆక్రమణల కారణంగానే వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యను పరిశీలించి నాలాలను ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి మూడు రోజుల్లో ఆక్రమణలు తొలగించి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా నాలాలను పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆక్రమణదారులు కూడా గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామ శ్రేయస్సు దృష్ట్యా అక్రమణ లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆక్రమణదారులను కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్. సెప్టెంబర్24(మీడియా టుడే ప్రతినిధి):-
జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , సామాజిక ఆరోగ్య కేంద్రాలు సబ్‌సెంటర్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పి.హెచ్.సి లు, సి.హెచ్.సిల వైద్యాధికారులు, జిల్లా టిబి, కుష్టు, ఎన్.సి.డి,ఎమ్ హెచ్ ఎన్ , ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని పి.హెచ్.సిలు, సి.హెచ్.సి లు, సబ్‌సెంటర్లలో మందుల లభ్యత, సిబ్బంది నిర్వహణ, మండల స్థాయి ఆరోగ్య సిబ్బంది , నర్సింగ్ సిబ్బంది విధుల కేటాయింపు, ల్యాబ్ టెక్నీషియన్ల నియామకం, స్వీపర్లు, ఇతర కంటింజెన్సీ సిబ్బంది నియామకం వంటి అంశాలను సమీక్షించారు. పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.మందుల కొరతపై ప్రత్యేకంగా సమీక్షించిన కలెక్టర్, అవసరమైన మందులకు ముందుగానే ఇండెంట్‌లు సమర్పించాలని, సరఫరాలో జాప్యం జరిగితే వివరాలను నమోదు చేసి నివేదించాలని ఆదేశించారు. ప్రతి నెల 15, 30 తేదీల్లో మందుల ఇండెంట్‌లు, సరఫరా పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న మందుల వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ప్రత్యామ్నాయాలపై కూడా దృష్టి సారించాలని తెలిపారు.పి.హెచ్.సిల్లో రోగుల రద్దీకి అనుగుణంగా సిబ్బంది విధులను పునర్వ్యవస్థీకరించాశీలని కలెక్టర్ సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రోగుల రద్దీని పరిశీలించి, అవసరానికి అనుగుణంగా సిబ్బంది షిఫ్టులను రూపొందించాలన్నారు. సిబ్బంది కొరత ఉన్నట్లు భావించిన చోట ముందుగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, నిజమైన కొరత ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు .సబ్‌సెంటర్లలో నిర్దేశిత రోజుల్లో విధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొదటి, మూడవ వారాల్లో గురువారాలను ప్రత్యేక సమీక్ష/ఫీల్డ్ కార్యక్రమాలకు కేటాయించి, మిగిలిన రోజుల్లో సబ్‌సెంటర్లలో సేవలు అందించేలా విధి నిర్వహణను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రతి పి.హెచ్.సి వైద్యాధికారి తన పరిధిలోని సబ్‌సెంటర్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో సబ్‌సెంటర్ల పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని సబ్‌సెంటర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన ఫాగింగ్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్‌ను వేగవంతం చేయాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలకు గ్రామాల వారీగా, ఆశా వారీగా లక్ష్యాలను నిర్దేశించి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు తదితరలను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన చికిత్స అందేలా చూడాలన్నారు. స్క్రీనింగ్‌లో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అదేవిధంగా ఎచ్.పి.వి టీకా కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన బాలికలకు ఎచ్.పి.వి టీకాపై అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్.బీ.ఎస్.కే. ద్వారా చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని కూడా సమీక్షించారు.హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో టిబి కేసుల నమోదు, చిన్నారుల టీకా కార్యక్రమం, స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆరోగ్య స్క్రీనింగ్, కార్యక్రమం కింద ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను కలెక్టర్ పీహెచ్‌సీ వారీగా సమీక్షించారు.జిల్లాలో ఇప్పటివరకు నమోదైన డెంగ్యూ, కుష్ఠు (లెప్రసీ), కేసుల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షల కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాల పురోగతి, సబ్‌సెంటర్ల నిర్మాణాలు, మరమ్మతుల పనుల పరిస్థితిపై కూడా సమీక్షించారు.ఆరోగ్య కార్యక్రమాల అమలులో ప్రతి వైద్యాధికారి బాధ్యతతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా వైద్యాధికారి డా. ఏ. శ్రీనివాసులు, జిల్లా డిప్యూటీ వైద్యాధికారి, పి.హెచ్.సి లు, సి.హెచ్.సిల వైద్యాధికారులు, ప్రాజెక్టు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం

సామాజిక సేవపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

'నా కోసం కాదు.. నీ కోసం' నినాదంతో సేవా కార్యక్రమాలు



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 24
ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్వకుర్తిలో గురువారం జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శార్వాణి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు డాక్టర్ పాపయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులకు జాతీయ సేవా పథకం ప్రాధాన్యాన్ని వివరించారు. మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ ప్రారంభమైందని తెలిపారు. 'నా కోసం కాదు.. నీ కోసం' అనే నినాదంతో ఈ పథకం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఎన్ఎస్ఎస్ చిహ్నం ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయ రథచక్రం నుంచి తీసుకున్నదని, ఇది నిరంతర సామాజిక సేవకు, కాలచక్రానికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. తరగతి గదులకే పరిమితమైన జ్ఞానాన్ని దాటి విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలోని సమస్యలను అర్థం చేసుకునేలా చేయడం ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యా సంవత్సరంలో కనీసం 120 గంటలు సామాజిక సేవలో పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా దత్తత గ్రామాల్లో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పారిశుద్ధ్యం, మొక్కలు నాటడం, అక్షరాస్యతపై అవగాహన, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, విపత్తు నిర్వహణ వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గౌడ్, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్ రాజు, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్, జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

అన్నదానం అనేది అన్ని దానాలకంటే గొప్పదైన మహాదానం

గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి



తొర్రూర్,సెప్టెంబర్ 24 (మీడియా టుడే)
అన్నదానం అనేది అన్ని దానాల కంటే గొప్పదైన మహాదానమని సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో వినాయక అసోసియేషన్ గణపతి మండపం వద్ద మహా అన్నదాన వితరణ దాతలు పులి శ్రీను మానస ల ఆధ్వర్యంలో మహానదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ చిదురాల శ్రీదేవి చంద్రయ్యలు పాల్గొని అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్నదానం చేయడం వల్ల కర్మ దోషాలు తొలగిపోతాయని జీవితంలో సానుకూలత మనశ్శాంతి కలుగుతాయని, అన్నదానం స్వీకరించిన వారి ఆశీస్సులు అన్నదానం చేసిన వారి జీవితంలో సానుకూలతను తెస్తాయని అన్నారు. గణేష్ నవరాత్రులలో భాగంగా అన్నదానం చేయడం వల్ల వారి కుటుంబానికి ఆ గణేష్ ను ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం విగ్రహ దాత ఎలికట్టి రవీందర్, అన్నదాన దాతలు పులి శ్రీను మానస, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను గణేష్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శేఖర్ సరస్వతి,రమేష్ స్వప్న, ప్రకాష్ లక్ష్మి, శ్రీను జ్యోతి, విష్ణు,గోవర్ధన్,సైదులు సుగుణమ్మ, మల్లయ్య పూలమ్మ, వెంకన్న ఎల్లమ్మ, నాగయ్య,జమున, ధనమ్మ, శ్రీను వినోద, వెంకన్నపద్మ,మురళి లావణ్య నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఘాటు కౌంటర్

గత బీఆర్ఎస్ పాలనలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపణ



మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 (మీడియా టుడే):
యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వేదికగా నల్గొండ జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్‌కు కౌంటర్‌గా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో బినామీ కాంట్రాక్టులు, కమిషన్ల పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేటీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారితే. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులకు ఏటీఎంలా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బొగ్గు అందుబాటులో లేని ప్రాంతంలో కేవలం కమిషన్ల కోసమే పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని, దూర ప్రాంతాల నుంచి బొగ్గును తరలించడం వల్ల ప్లాంట్‌పై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు. అభివృద్ధి పేరుతో పార్టీ ఫిరాయింపులకు పాల్పడి, పవర్ ప్లాంట్ నిర్మాణంలో కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. అదేవిధంగా పవర్ ప్లాంట్ కోసం భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు అన్యాయం జరిగిందని, స్థానిక భూ నిర్వాసితుల ప్రయోజనాలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించుకున్నారని ఆరోపించారు. నిర్మాణంలో ఉన్న నాలుగు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, త్వరలో ఐదో యూనిట్‌ను కూడా ప్రారంభించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. పవర్ ప్లాంట్ కోసం భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు అండగా నిలిచి, వారికి న్యాయం జరిగేలా, అర్హత మేరకు ఉద్యోగాలు లభించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేను ఎవరికీ భయపడను. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతాను. గతంలో జరిగిన అవినీతి, అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో విద్యార్థుల భాగస్వామ్యం

ఎన్ఎస్ఎస్‌దే కీలక పాత్ర



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, సెప్టెంబర్ 24:
సామాజిక సేవలో విద్యార్థులను భాగస్వాములుగా తీర్చిదిద్ది, వారి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయడంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) పాత్ర కీలకమని హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ చెన్నూరి గంగాధర్ అన్నారు. గురువారం కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ 1969లో విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు వారిని నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా, అనవసర ఆవేశాలకు గురికాకుండా, హింసా మార్గం వైపు వెళ్లకుండా నిరోధించాలనే ఉద్దేశంతో ఎన్ఎస్ఎస్ ఆవిర్భవించిందన్నారు. విద్యార్థి దశలోనే సేవాభావాన్ని అలవర్చుకోవడం ఎంతో ఉత్తమమని, 'నా కోసం కాదు.. మీ కోసం' అనే ధ్యేయ వాక్యం ప్రతి వాలంటీర్‌కు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. దేశం, సమాజం, గ్రామం, కళాశాల కోసం చేయగలిగినంత సేవ చేయాలనే భావన ప్రతి విద్యార్థిలో ఉండాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పచ్చదనం భవిష్యత్ తరాలకు మనం అందించే బహుమతని, ఒక మొక్కను నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రాణవాయువును అందించినట్లేనని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యత తీసుకుంటే ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తి నిజంగా నెరవేరుతుందని అన్నారు. కళాశాల విద్య పూర్తయిన తర్వాత కూడా సమాజానికి తాను ఏమి చేయగలననే ఆలోచన ప్రతి విద్యార్థిలో ఉండాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరునహరి రణధీర్ కుమార్ మాట్లాడుతూ హృదయంలో సేవాభావం ఉంటే సమాజంలో మార్పు తీసుకురావచ్చని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే శక్తివంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఎస్. రాజు, సుధగోని సత్యనారాయణ, వి. సదాశివ్, బి. ఎల్లయ్య, బి. వాల్య, ఎస్. వెంకట ముత్యం, సిహెచ్. విద్యాసాగర్, పి. చంద్రమోహన్, సిహెచ్. రాజిరెడ్డి, ఎస్. అశోక్, ఎం. వెంకటేష్, ఏ. మమత, గ్రంథపాలకులు ఆర్. వాసవి, వెంకటసాయి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీటీపీఎస్ గేటు వద్ద బిఆర్ఎస్ మహా ధర్నా

- నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలి : మాజీ మంత్రి పువ్వాడ.

- కాంగ్రెస్ కరెంటు కుట్రలు బయట పెడతాం : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.



పినపాక, సెప్టెంబర్ 24(మీడియా టుడే

:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండల సరిహద్దున నిర్మితమైన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు మహాధర్నా కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరవడం జరిగింది.పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా మోహరించిన పోలీస్ భద్రత బలగాల నడుమ చేపట్టిన ఈ మహా ధర్నా కార్యక్రమంలో భారీ సంఖ్యలో హాజరైన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు నాయకులతో ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు చోటుచేసుకున్నాయి. మహా ధర్నాను ఉద్దేశించి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ పాకిస్తాన్ లో ఉన్నామా... భారతదేశంలో ఉన్నామా అనే సందేహం వస్తుందని , నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రధాన ఉద్దేశాలతో ఎన్నో సంవత్సరాలు కొట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని,తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అవస్థలు గుర్తించి, పారిశ్రామిక అభివృద్ధి సాధించాలంటే విద్యుత్ రంగం చాలా ప్రథమ పాత్ర పోషిస్తుందని కేసీఆర్ ముందుచూపుతో సింగరేణి ప్రాంతమైన పినపాక, మణుగూరు మండలాల సరిహద్దు ప్రాంతంలో నిర్మితమైన భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఆ రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బెల్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో నిర్మించారన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసమర్థ పాలన వలన బి టి పి ఎస్ లో నిర్మితమైన నాలుగు యూనిట్లకు గాను, రెండు యూనిట్ల ద్వారా మాత్రమే విద్యుత్ ఉత్పత్తి చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు.నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయని సింగరేణి సంస్థ పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని, సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా ఆ సంస్థని నిర్వీర్యం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా చేస్తున్న ఈ నిరసన కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం అనుమతులు ఇవ్వకపోవడం నియంత పాలనకు నిదర్శనంగా ఉందని,అసమర్థ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు." అంగట్లో అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని" అనే చందాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉందని తెలంగాణ రాష్ట్ర వనరులని సరైన పద్ధతిలో ఉపయోగించుకోలేని అసమర్థ పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్డంకులను దాటుకుని విజయవంతంగా ఛలో కేటీపీపీ కార్యక్రమం

ముందస్తు అరెస్టులతో కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కుట్ర"

24 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రోడ్డు పై బయటాయింపు"

కరెంట్ కోతలకు ప్రభుత్వ అసమర్థతే కారణము"

ప్రజలకు చెప్పకుండానే కరెంట్ కోతలు.. ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం"నుండి అవసరమైనఅనుమతి"

రైతులకు, ప్రజలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్"



భూపాలపల్లి మీడియా టుడే డెస్క్ సెప్టెంబర్ 24: జిల్లాలోని గణపురం మండలం, చెల్పూర్ గ్రామంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి ఆధ్వర్యంలో సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్,తాటికొండ రాజయ్య,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, శంకర్ నాయక్,మాజీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి , భూపాలపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకరెంట్ కోతలకు ప్రభుత్వ అసమర్థతే కారణమని ఏద్దేవా చేశారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి సామర్థ్యంతో నడపకపోవడం,బొగ్గు నిల్వల నిర్వహణలో వైఫల్యం కారణంగానే రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఏర్పడుతున్నాయని ఆరోపించారు.రాష్ట్రంలో పరిశ్రమలు, ఇళ్లు, రైతులకు విద్యుత్ కోతలు తప్పడం లేదని విమర్శించారు. విద్యుత్ సమస్యపై బీఆర్ఎస్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు తెల్లవారుజామునే నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ భయానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఇళ్లకు కూడా ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారని,ఈ పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, విద్యుత్ రంగంలో సరైన నిర్వహణ లేకపోవడమే కారణమనిఅన్నారు.భూపాలపల్లి ప్రాంతంలోనే రెండు ఓపెన్కాస్ట్ గనులు ఉండటంతో పాటు తాడిచర్లలో కూడా బొగ్గు గనులు ఉన్నాయని, ఇంత పెద్ద బొగ్గు నిల్వలు ఉన్న ప్రాంతంలోనే విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు కొరత ఏర్పడటం పాలనా లోపాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు.సింగరేణి--జెన్కో మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలు, బకాయిల అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరా, విద్యుత్ కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు కొరత, థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో అంతరాయాలు రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని ఇటీవలి నివేదికలు కూడా పేర్కొంటున్నాయి అని వారన్నారు.మాకు కావాల్సింది రాజకీయాలు కాదు.. కరెంట్ అని ఆయన స్పష్టం చేశారు.రైతులకు సాగునీటి కోసం కరెంట్ కావాలి, ఇళ్లకు నిరంతర విద్యుత్ కావాలి, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కావాలని అన్నారు. విద్యుత్ సరఫరా సరిగా లేకపోతే పరిశ్రమలు, వ్యాపారాలు తీవ్రంగా ప్రభావితమవుతాయని పేర్కొన్నారు.ప్రజలసమస్యలనురాజకీయకోణంలోచడకుండా,తక్షణమే విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు,ప్రభుత్వ పాలనా వైఫల్యంతో ఏర్పడిన విద్యుత్ సంక్షోభం అని అన్నారు.రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గును అందుబాటులో ఉంచాలని, నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను పూర్తి సామర్థ్యంతో నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు.దేశంలోని 29 రాష్ట్రాల్లో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రైతులకు 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఉమ్మడి పాలనలో కరెంట్ కోతలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో ఆరుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని, తెలంగాణ ఉద్యమమే కరెంట్ పోరాటాల నుంచి పుట్టిందని గుర్తుచేశారు. 2014 నాటికి రాష్ట్రంలో 19 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వాటిని 30 లక్షలకు పెంచారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో ఒక్క కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. 2014 నుంచి 2023 వరకు విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థల కోసం కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష కోట్లు వెచ్చించిందని పల్లా తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి 5,500 మెగావాట్లుగా ఉన్న స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 22,000 మెగావాట్లకు పెంచిన ఘనత బీఆర్ఎస్ప్రభుత్వానిదేనన్నారు. కేటీపీపీ, భద్రాద్రి, యాదాద్రి పవర్ స్టేషన్లతో పాటు ఎన్టీపీసీలో 1,600 మెగావాట్లు, 5,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మూడు, నాలుగేళ్లలో భారీ థర్మల్ ప్రాజెక్టులు నిర్మించడంతోపాటు వేల కోట్లతో 400 కేవీ, 132 కేవీ సబ్స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి పటిష్టమైన విద్యుత్ నెట్వర్క్ నిర్మించామని పేర్కొన్నారు.సింగరేణి సంస్థకు జెన్కో విభాగం రూ.52 వేల కోట్ల బకాయిలు ఉండటంతో బొగ్గు సరఫరా నిలిపివేశారని ఆరోపించారు. రికార్డుల్లో 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు చూపుతున్నా వాస్తవంగా నిల్వలు లేవన్నారు. నాణ్యమైన బొగ్గును ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాలకు విక్రయిస్తూ తెలంగాణ ప్రాజెక్టులకు సరఫరా చేయడం లేదని విమర్శించారు. కేటీపీపీకి రోజుకు 5,000 టన్నుల బొగ్గు అవసరం ఉండగా కేవలం 1,500 టన్నులు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. యాదాద్రి, భద్రాద్రి, భూపాల పల్లి ప్లాంట్లలో సగానికిపైగా యూనిట్లను షట్డౌన్ చేసి కృత్రిమ విద్యుత్ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు.తాము వస్తున్నామని తెలిసి రెండు యూనిట్లను నడుపుతున్నట్లు చూపిస్తున్నారని, తమ పర్యటన ముగిసిన తర్వాత మళ్లీ షట్డౌన్ పేరుతో మూసివేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. మంత్రులు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా దోపిడీలో మునిగిపోయారనిఆరోపించారు. విద్యుత్ శాఖ మంత్రి కమీషన్ల వేటలో ఉండగా, ఇన్చార్జి మంత్రులు 30,40 శాతం వాటాల కోసం భూముల పంచాయితీలు, రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రికి కూడా రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడంపై చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రుల కంటే పెద్ద రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఎవరూ లేరని ఎద్దేవా చేశారు.కర్ణాటక, ఆంధ్రప్రదేశ్లో రిజర్వాయర్లు నిండుతున్నా తెలంగాణలో గోదావరి నిండుగా ప్రవహిస్తున్నా నీటిని ఎత్తిపోసే చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. సమ్మక్క సాగర్ వద్ద లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా పోతున్నా ఉమ్మడి వరంగల్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా సమీక్ష నిర్వహించారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ఎత్తిపోస్తే కేసీఆర్కు పేరు వస్తుందనే అక్కసుతో దేవాదుల మోటార్లు కూడా నడపడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో సమ్మక్క సాగర్ నిర్మాణం, 48 కిలోమీటర్ల టన్నెల్, రిజర్వాయర్ల నిర్మాణం జరిగితే ప్రస్తుత ప్రభుత్వం ఒక్క మీటర్ కాలువ కూడా తవ్వలేదని, ఒక్క తట్టెడు మట్టి తీయలేదని, ఒక్క మోటారు పెట్టలేదని విమర్శించారు. కరెంట్ లేదనే సాకుతో మోటార్లు నడపకుండా పంటలనుఎండబెడుతున్నారని ఆరోపించారు.

దివ్యాంగుల సమస్యలపై విసీకి వినతి

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీని కలిసిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 24:రామన్నపేట,ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ను విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కలిసి దివ్యాంగ విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో దివ్యాంగుల హక్కుల చట్టం--2016 ఆర్.బి డబ్ల్యూ డి యాక్ట్ పై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ వీసీని కోరారు. చట్టం పై సాధారణ విద్యార్థులకు కూడా దివ్యాంగుల హక్కులు, చట్టపరమైన రక్షణలు, సమాన అవకాశాలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా దివ్యాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం విశ్వవిద్యాలయంలో దివ్యాంగులకు అవసరమైన మౌలిక వసతులు,సౌకర్యాలు, అందుబాటులో కి తీసుకురావాలని దివ్యాంగులకు నైపుణ్య గల విద్యా కల్పించాలని కోరారు.ప్రతి దివ్యాంగ విద్యార్థికి వారి అర్హతకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలోని అన్ని కోర్సుల్లో సమాన అవకాశాలు కల్పించాలని, విద్యాభ్యాసంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా చర్యలు విద్యార్థుల సమస్యలు,హక్కులు మరియు చట్టపరమైనఅంశాలను వీసీకి వివరించి, సంబంధిత అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.దీనిపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వీసీ సానుకూలంగా స్పందిస్తూ, దివ్యాంగుల హక్కుల చట్టం--2016పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్.రాష్ట్ర సహాయక కార్యదర్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ విగ్రహ ఆవిష్కరణ వాయిదా



మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 24):

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేయనున్న ప్రజా యొద్దన్న ఒక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ వాయిదా పడింది గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో శనివారం జరగాల్సిన గద్దర్ విగ్రహణం ఆవిష్కరణ కార్యక్రమం వాయిదా వేసినట్లు కమిటీ కన్వీనర్ జక్కా వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రజా, కుల సంఘాల నాయకులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

క్రీడల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తాం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24(మీడియా టుడే): విద్యార్థుల భవిష్యత్కు బంగారు బాటలు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠ్లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎ+ఖీ) జోనల్ స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థుల పరేడ్ను స్వీకరించి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులు కష్టపడి చదువుతూ క్రీడల్లోనూ ఉన్నతస్థాయిలో రాణించాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు స్పోర్ట్స్ యూనిఫాం, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

మినీస్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన

ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మినీస్టేడియం ఏర్పాటు చేయాలన్న విద్యార్థుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. ఆర్డీవో, రెవెన్యూ అధికారులను పిలిపించి, కార్యక్రమం అనంతరం గురునానక్ కళాశాల ఎదురుగా సర్వే నంబర్ 320లోని స్థలాన్ని పరిశీలించారు. సుమారు 6.5 ఎకరాల స్థలాన్ని మినీస్టేడియం కోసం కేటాయించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆర్డీవోకు సూచించారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మినీస్టేడియం ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని విద్యార్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మరింత అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఆర్డిఓ శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్వో సునీత రెడ్డి, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐలాపురం బ్రిడ్జిపై భారీ గోతులు

పట్టించుకోని ప్రభుత్వం: రేగా కాంతారావు

పినపాక సెప్టెంబర్ 24(మీడియా టుడే):



పినపాక మండలం మణుగూరు--ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఐలాపురం బ్రిడ్జి వద్ద పెద్దపెద్ద గోతులు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం పినపాక మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డితో కలిసి బ్రిడ్జి ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. బ్రిడ్జిపై రహదారి దెబ్బతినడంతో ఇనుప సువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారిన పరిస్థితిని పరిశీలించారు. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రేగా కాంతారావు విమర్శించారు. వెంటనే బ్రిడ్జిపై ఏర్పడిన గోతులను పూడ్చి, ఇనుప సువ్వలు బయటకు రాకుండా మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

నడిగూడెం చౌదరి చెరువు పరిశీలన



నడిగూడెం సెప్టెంబర్ 24, మీడియా టుడే;

మండల కేంద్రంలోని చౌదరి చెరువును ఇరిగేషన్ డీ ఈ రాంప్రసాద్ గురువారం పరిశీలించారు. భారీ వర్షాలతో చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగు పోసే పరిస్థితి ఏర్పడితే వరద నీటి తాకిడితో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. చెరువు పరిసరాల్లో నీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చోట అప్రమత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ మంగ, సర్పంచ్ దున్న శ్రీనివాసులు, ఆర్ఐ బాబా, పంచాయతీ సెక్రెటరీ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు

శంకరగిరితండాలోవిషాదం

ప్రమాదవశాత్తుడ్రైనేజీలోపడి వ్యక్తి మృతి

నేలకొండపల్లి సెప్టెంబర్ 24 మీడియా టుడే ప్రతినిధి



మండలంలోని శంకరగిరితండా గ్రామంలో బుధవారం రాత్రి విషాదకర ఘటన జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన తేజావత్ బాలాజీ(60) గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనానంతరం ఇంటికి బయలుదేరాడు. తుఫాను కారణంగా రాత్రి కురిసిన భారీవర్షంలో బాలాజీ ఇంటికి వెళుతుండగా స్థానిక బొడ్రాయి సమీపంలోని డ్రైనేజీలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. రాత్రి సమయం కావడం వర్షంతో పాటు చీకటిగా ఉండడంతో బాలాజీ డ్రైనేజీలో పడిపోయిన విషయాన్ని స్థానికులు గుర్తించలేకపోయినట్లు తెలిపారు. గురువారం ఉదయం బాలాజీ స్థానిక డ్రైనేజీలో కనిపించడంతో స్థానికులు ఒక్కసారిగా కంగారుపడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకొని చూడగా అప్పటికే బాలాజీ డ్రైనేజీలో చనిపోవడాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో తమతో పాటు భోజనం చేసి ఇంటికి వెళ్ళాడనుకున్న వ్యక్తి మరుసటి రోజు ఉదయం ప్రమాదవశాత్తు డ్రైనేజీలో పడి విగతజీవిగా కనిపించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నీట్ పరీక్ష లో ప్రతిభ చాటిన పేదింటి విద్య కుసుమానికి ఆర్థిక కష్టాలు

దళిత బిడ్డను ఆదుకోవాలని వేడుకోలు

తొర్రూర్,సెప్టెంబర్ 24 (మీడియా టుడే)



పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన కొమ్ము ప్రకాష్ తండ్రి డేవిడ్ (లేట్) తల్లి కొమ్ము పద్మ, భర్త చనిపోయిన దగ్గర నుండి ఇండ్లలో పనిచేస్తూ తన కుమారుని చదివించు కొన్నది.తన ఆర్థిక స్థోమత అంతంత మాత్రం,తన కొడుకును ఆదుకోవాలని ఆ తల్లి ఆవేదన..కొమ్ము ప్రకాష్ కష్టపడి చదివి నీటిలో ప్రతిభ కనబరిచి సురభి మెడికల్ కాలేజీ సిద్దిపేట జిల్లాలో ఎంబీబీఎస్ సీటు సాధించడం గ్రామానికి తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణంగా నిలిచాడు.కటిక పేదరికంలో ఉన్న కొమ్ము ప్రకాష్ కు ఉండటానికి కనీసం ఇల్లు కూడా లేదు. పేదరికంలో ఉన్న కొమ్ము ప్రకాష్ ను ఆదుకోవాలని అతడి వైద్య విద్యకు అవసరమైన ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు...రూల్ నెంబర్-- 4206203140నీట్ స్కోర్-- 386నీట్ ర్యాంక్-- 307629క్యాస్ట్-- ఎస్సీ2నీట్ పర్సంటేజ్-- 84.4924359సెల్ నెంబర్-- 9347260970 ,9963385283

హోటల్ వైష్ణవి గ్రాండ్ లోని బిర్యానిలో బొద్దింక

:ప్రజల ప్రాణాలతో చెలగాటం, పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 (మీడియా టుడే): మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో గల ప్రముఖ హోటల్ అయిన వైష్ణవి గ్రాండ్ లో తినే ఆహారంలో బొద్దింక రావడం వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు హోటల్ లోకి వెళ్ళి కాజు బిర్యాని, బట్టర్ నాన్స్ ఆర్డర్ చేశారు. బిర్యానీతో పాటు ఇచ్చిన మజ్జిగలో బొద్దింక ఉన్నదని గమనించిన కస్టమర్, హోటల్ మేనేజర్ ను పిలిచి ఆరా తీయగా కిచెన్ లో పొరపాటు జరిగి ఉండవచ్చని పొంతన లేని సమాధానముతో మేనేజర్ బదులిచ్చారు. తినే ఆహారపదార్థాల పట్ల ఈ నిర్లక్ష్యం ఎంతవరకు సబబు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హోటల్ యాజమాన్యాలను పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు. పట్టణంలోనే పేరున్న హోటల్ లో సైతం ఇలాంటి నిర్లక్ష్యం పట్ల కస్టమర్లు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టణంలోని అనేక హోటల్స్ లో కనీస తనిఖీలు చేపట్టి హోటల్ యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకొని జాగ్రత్తలు పాటించే విధంగా చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు..

నెంటూర్ పల్లకిసేవ ఆదర్శం: రామకోటి రామరాజు

నాటి భక్తి సాంప్రదాయానికి నేటి ప్రతిరూపం -రామనామ స్మరణతో భక్తి పరవశం

పల్లకి సేవలో వెల్లివిరిసిన అపురూప భక్తి- గణనాథుడి పల్లకి సేవలో ఆధ్యాత్మిక వైభవం

సాంప్రదాయాన్ని కాపాడుతూ చాటిన అపార భక్తి - పలుమార్లు రామకోటి సంస్థచే సన్మానం అందుకున్నారు



గజ్వేల్ సెప్టెంబర్ 24మీడియా టూ డే

ప్రతి యేడు మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిచిన సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలో హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల ముగింపు సందర్భంగా గ్రామస్తులు గణనాథుడికి అరుదైన పల్లకి సేవ నిర్వహించారు.రామనామ స్మరణ చేస్తూ గణనాథుడిని పల్లకిలో మోస్తూ గ్రామ పురవీధుల గుండా భక్తులు ఘనంగా ఊరేగించారు. రామనామ స్మరణతో పాటు గణపతి నామజపంతో పురవీధులు మారుమోగాయి. పల్లకిలో గణనాథుడిని మోస్తూ భక్తులు సాగించిన ఈ సేవ నాటి ఆధ్యాత్మిక సాంప్రదాయాలను కళ్లముందు నిలిపింది.ప్రస్తుతం చాలా గ్రామాల్లో కనుమరుగవుతున్న పల్లకి సేవను నెంటూర్ భక్తులు నేటికీ భక్తిశ్రద్ధలతో కొనసాగించడం విశేషంగా నిలిచింది.నాడు మన పూర్వీకులు ఆచరించిన భక్తి సాంప్రదాయాన్ని నేడు నెంటూర్‌లో కళ్లారా చూస్తున్నాం అనేలా ఈ పల్లకి సేవ భక్తులను ఆకట్టుకుంది.సాంప్రదాయాన్ని కాపాడుతూ భావితరాలకు అందిస్తున్న నెంటూర్ భక్తుల ఆచరణ ఆదర్శనీయమని రామకోటి సంస్థ కొనియాడింది. ఈ సందర్భంగా భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి కాలంలో కనుమరుగవుతున్న పల్లకి సేవ వంటి ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని నెంటూర్ గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో కొనసాగించడం అభినందనీయమన్నారు. నాటి మన పూర్వీకుల భక్తి సాంప్రదాయాన్ని నేడు నెంటూర్‌లో కళ్లారా చూస్తున్నామన్నారు. రామనామ స్మరణతో గణనాథుడిని పల్లకిలో మోస్తూ గ్రామ పురవీధుల గుండా తీసుకెళ్లిన తీరు ఎంతో ఆకట్టుకుంది. భక్తితో పాటు మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు కూడా నెంటూర్ గ్రామస్తులు చక్కటి సందేశాన్ని అందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక సాంప్రదాయాలను భావితరాలకు అందించాలన్నారు. మట్టి గణపతిని ప్రతిష్ఠించిన అనంతరం గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. నెంటూర్ గ్రామస్తుల భక్తిశ్రద్ధలను గుర్తించిన రామకోటి రామరాజు వారిని ఘనంగా సన్మానించారు. తమ భక్తిని గుర్తించి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే, మట్టి విగ్రహాల ప్రతిష్ఠను ప్రోత్సహిస్తూ కొన్ని సంవత్సరాలుగా రామకోటి రామరాజు చేస్తున్న సేవలు అమోఘమని హనుమాన్ భక్త బృందం కొనియాడింది. ఈ సందర్భంగా రామకోటి రామరాజును ఘనంగా సన్మానించింది.

వైభవంగా శ్రీ సమర్థసాయి గణేష్ అన్నప్రసాద వితరణ కార్యక్రమం

హాజరైన ఎమ్మెల్యే, మున్సిపల్ ప్రజాప్రతినిధులు



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24 (మీడియా టుడే):

పట్టణంలోని బజార్ వాడి పరిధిలోగల హనుమాన్ టెంపుల్ ఆవరణలో కొలువైన శ్రీ సమర్థ సాయి గణేష్ మండలి వద్ద గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్‌లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు చిలువేరు వెంకటేశ్వర్లు, బాల కృష్ణా, నాగు బాయ్, దూదల లక్ష్మి పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్ సరస్వతి, కోవ లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ కోవ సాయి నాథ్, బిఆర్ఎస్ నాయకులు గంధం శ్రీనివాస్, రాపర్తి రవి, సాయి శ్రావణ్, సిహెచ్ రవి, పొన్నాల నారాయణ, గణేష్ మండలి నిర్వాహకులు మోహన్, నరేష్, సాయి, రాజ్ కుమార్, నాగరాజు, రవి, అజయ్, అరుణ్, నరేష్ , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 28న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాక

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 24):

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈనెల 28న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ నల్లమల్ల ప్రాంతానికి రానున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లో 69 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 220/33 కెవి సబ్ స్టేషన్ పనులను బట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే అచ్చంపేట నియోజకవర్గంలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా మార్చడమే లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 24):

అచ్చంపేట నియోజకవర్గంలో పూరి గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి నిరుపేద కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని,అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్నా ఏమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పూరి గుడిసెల లబ్ధిదారులతో గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూఇప్పటికే మొదటి విడత కింద లక్షలాది ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టగా, క్యాబినెట్ ఆమోదించిన రెండో విడతలో దాదాపు 2.5 లక్షల ఇళ్లను పూర్తి అయ్యాయని ప్రత్యేకంగా గుడిసెల్లో ఉండే వారికి కేటాయించ నున్నారు.గుడిసెల సమగ్ర సర్వే పక్కా గృహాలు లేని నిజమైన అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక అధికారుల ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) మరియు క్షేత్రస్థాయి పరిశీలనతో కూడిన సమగ్ర సర్వేను చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24, (మీడియా టుడే ప్రతినిధి)

ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏబీవీ పురం నివాసి శ్రీమతి లక్ష్మి, భర్త కిషోర్కు రూ.43,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ అందజేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, మస్తాన్ రెడ్డి, రంగమోహన్, వాసు తదితరులు పాల్గొన్నారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న చంద్రవాగు.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 24):



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గురువారం ఉదయం చౌటపల్లి నుండి వెళ్లే చంద్రవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. గత కొన్ని రోజులుగా వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు తాజాగా మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు రైతులకు కొంత ఊరటం ఇచ్చాయి. పంటలకు ఈ వర్షాలు ఎంత ఉపయోగపడతాయని రైతులు హతమార్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ అడాపల గోపాల్ రెడ్డికి ఘన సన్మానం.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 24):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మార్కెట్ నూతన కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అడాపల గోపాల్ రెడ్డిని గురువారం పలువురు నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రైతులకు అండదండగా ఉంటూ వారి సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేసి, మార్కెట్ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలనిఆకాంక్షించారుస్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆదేశాల మేరకు నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అడపాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల మేలు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాత్కుల శ్రీశైలం, అంబేద్కర్ సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి జక్క బాలకిష్టయ్య,, రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు విజయ్ మోహన్, గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు చెవ్వ పాండు, ఫ్రీడమ్ ఫైటర్ టీజేఏసీ శ్రీనివాస్, టీపీఫ్ నేత నగేష్ పాల్గొని నూతన చైర్మన్‌కు అభినందనలు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం-327(ఐఎన్టియుసి అనుబంధం) కార్యదర్శిగా పసుపులేటి మధు...



తొర్రూర్,సెప్టెంబర్ 24 (మీడియా టుడే)

తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఎంపిక గురువారం సర్వసభ్య సమావేశంలో పెద్దలు రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాలా శ్రీధర్, కంపెనీ అధ్యక్షులు పి.మహేందర్ రెడ్డి వీరి ఆశీస్సులతో పసుపులేటి మధు ను తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గా తొర్రూర్ డివిజన్ యూనియన్ ఆఫీసులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి సమావేశంలో డివిజన్ బాడీ తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.పసుపులేటి మధు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలపై అన్ని యూనియన్ లను కలుపుకొని జెఏసి గా ఏర్పడి విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం శ్రీధర్ సార్ శ్రమిస్తున్నారు అని,మా ఆర్టీజన్ కార్మికులకు సర్వీస్ రూల్స్ వర్తించేలా సార్ కృషి చేస్తున్నారు.వారి ఆదేశాలను సిరసా వహిస్తాను అని,నన్ను నమ్మి అవకాశాన్ని కల్పించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పదవికి న్యాయం చేస్తానని సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉపాధ్యక్షులు కే. వీరసోములు, జిల్లా అధ్యక్షులు సలుగు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాము వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ పాషా మరియు డివిజన్ అధ్యక్షులు కేశబోయిన బోజాలు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గారికి ఘన సన్మానం చేసిన దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 24:



ఈరోజు హైదరాబాద్ బుద్ధ భవన్ లో రెండవసారి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా శ్రీమతి నేరెళ్ల శారద గారు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, వారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటో మరియు ముత్యాల తలంబ్రాలు చైర్మెన్ రామారావు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మేక మల్ల అశోక్, మడిపల్లి గ్రామ సర్పంచ్ మేకమళ్ళ తిరుమల వెంకటేష్, ఏ ఏం సి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఉజ్మా షకీరాను కలిసిన మహిళా కాంగ్రెస్ నాయకులు


కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (మీడియా టుడే ప్రతినిధి):



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీమతి ఉజ్మా షకీరా గారిని గురువారం బుద్ధ భవన్‌లో కూకట్‌పల్లి ఏ-బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కూకట్‌పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమం, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై పరస్పరం చర్చించారు. మహిళల హక్కులు, సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ఉజ్మా షకీరా గారికి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా మహిళా నాయకులు ఉజ్మా షకీరాను సన్మానించి అభినందనలు తెలియజేశారు

క్రీడల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తాం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24(మీడియా టుడే):

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠ్‌లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (గ్రా+ఖీ) జోనల్ స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థుల పరేడ్‌ను స్వీకరించి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులు కష్టపడి చదువుతూ క్రీడల్లోనూ ఉన్నతస్థాయిలో రాణించాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు స్పోర్ట్స్ యూనిఫాం, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

మినీస్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన

ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మినీస్టేడియం ఏర్పాటు చేయాలన్న విద్యార్థుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. ఆర్డీవో, రెవెన్యూ అధికారులను పిలిపించి, కార్యక్రమం అనంతరం గురునానక్ కళాశాల ఎదురుగా సర్వే నంబర్ 320లోని స్థలాన్ని పరిశీలించారు. సుమారు 6.5 ఎకరాల స్థలాన్ని మినీస్టేడియం కోసం కేటాయించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆర్డీవోకు సూచించారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మినీస్టేడియం ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని విద్యార్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మరింత అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఆర్డిఓ శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్వో సునీత రెడ్డి, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

శ్రీ పడమటి ఆంజనేయ స్వామి గోపురం నిర్మాణం

ఆలయ గోపురం నిర్మానానికి పాడి పశు వర్ధక

యువజనడక్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కృషి



మక్తల్ ప్రతినిది, సెప్టెంబర్ 24, మీడియా టుడే:

డిసెంబర్ లో జరిగే జాతర ఉత్సవానికి గోపురం నిర్మాణం పుర్తి అవుతుంది అని ఆలయ ఈ ఓ నిత్యానంద రావు అన్నారు. గురువారం ఆలయ ఈ ఓ నిత్యానంద రావు మీడియా తో మట్లాడూతు తెలంగాణ ప్రబుత్వశి పాడి పశు వర్ధకడ యువజనడక్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కృషి తో కోటి రూపాయలతో మక్తల్ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం 5 అంతస్తుల గోపురం నిర్మాణం పనులు వెగంగా జరుగు తున్నయని తెలిపారు.మంత్రి కృషితో ఆంజనేయ స్వామి శితిలా వస్తాలో ఉన్నా కోనేరు ను 2025 లో డిసెంబర్ జాతరకు పుర్తి చెయి0చారు అని తెలిపారు. ఈ కార్యక్రమశి లో ఆలయ ధర్మకర్త పి ప్రణేశాచారి, జూనియర్ అసిస్టెంట్ శ్రీను తడితరులూ పాల్గొన్నారు .

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశుభ్రత-పచ్చదనం కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 24:రామన్నపేట,ప్రతినిధి

జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా గురువారం రోజు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల ఆధ్వర్యంలో 'పరిశుభ్రత పచ్చదనం' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఆయా కళాశాలలో చదివే లక్షలాది విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా రాణిస్తున్నారని అన్నారు. 'నా కోసం కాదు మీకోసం' అను నినాదంతో ఎందరో విద్యార్థులు జాతీయ సేవా పథకంలో వాలంటీర్లుగా చేరి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగానే గురువారం రోజు కళాశాలలో పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జె.చిన్నబాబు, డాక్టర్ జి.సునీతతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ మెన్ నుండి సర్పంచ్ గా పేద ప్రజల కోసం చివరి శ్వాస వరకు

పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి చిరబోయిన మల్లేష్ యాదవ్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని వాటర్ మెన్ నుండి సర్పంచ్ గా పేద ప్రజల కోసం తపించే మహోన్నతమైన వ్యక్తి చిరబోయిన మల్లేష్ యాదవ్ 1993 నుండి 2001 వరకు గ్రామంలో వాటర్ మెన్ గా పనిచేశారు. 2001 నుంచి 2026 వరకు తెలంగాణ రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి గ్రామంలోని ఏనలేని కృషి చేశారు.ప్రతి పేదవాని గుండెల్లో చిరస్మరణీయమని గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున ఆయన అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. కళాకారులు పాడే పాటలకు ప్రజలందరూ కంటతడి పెట్టి ఏడ్చేశారు. ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత,బూడిద బిక్షమయ్య గౌడ్,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి,కల్లూరి రామచంద్రారెడ్డి,మాజీ ఎంపీపీలు నీల ప్రభాకర్ రావు, గంధ మల్ల అశోక్,గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ -వెంకటేష్,వార్డు సభ్యులు,మాజీ సర్పంచులు మామిడాల సోమయ్య,నీల పద్మ,మోత్కూరి ఐలయ్య, గంగుల శ్రీనివాస్,ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి,అఖిలపక్షం నాయకులు గాదే సోమిరెడ్డి, జంగస్వామి,భోగ శ్రీనివాస్, మామిడాల బాల మల్లేష్, పొన్నబోయిన రవి,పోతు ప్రవీణ్,చెక్క వెంకటేష్,గడ్డం సిద్ధులు,తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ఖమ్మం ప్రజా కళాకారులు అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్24 :



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకొని..వారి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు, కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఈ రోజు ఆహార పదార్థాలు సిద్ధంగా ఉన్నాయో పరిశీలించారు.అనంతరం వసతి గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు హాస్టల్ లో వసతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

ఘనంగా జాతీయ సేవా దినోత్సవ వేడుకలు

నడిగూడెం, సెప్టెంబర్ 24. మీడియా టుడే:



నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు .జాతీయ సేవా దినోత్సవాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సేవా దృక్పథంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు ఎన్ఎస్ఎస్ యూనిట్లు వేదికగా నిలుస్తాయని జాతీయ సేవా పథకం యూనిట్ 2 అధికారి కర్నాటి శ్రీధర్ అన్నారు. కళాశాలలో ఉన్న రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా విద్యార్థులు గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసేందుకు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు .జాతీయ సేవా పథకం యూనిట్ వన్ అధికారి గుండు నాగరాజు అధ్యాపకులు కృష్ణ మహేష్ ఈశ్వర్ శ్రీనివాసరావు కొల్లు శ్రీనివాస్ ఉపేందర్ వీరన్న రజిత సుజాత మదర్ నగేష్ ధనుంజయ్ మనీ శైలజ నాగరాణి సుజాత తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కుట్రలను బయటపెట్టేందుకు మాజీమంత్రి జి జగదీష్ రెడ్డితో కలిసి సందర్శించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):



కరెంట్ కుట్రలను బయటపెట్టేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించిన గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ రంగంలో నెలకొన్న పరిస్థితులు, థర్మల్ పవర్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గడానికి గల కారణాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన థర్మల్ పవర్ ప్లాంట్ల పర్యటనలో భాగంగా, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపిఎస్)ను మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి సందర్శించారు.

సుప్రీంకోర్టు తీర్పు.. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు : కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 24:



పార్టీ ఫిరాయింపులకు పాల్పడి ప్రజాతీర్పును అపహాస్యం చేసిన దానం నాగేందర్ గారి అనర్హతను సమర్థిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను అని కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.ఒక పార్టీ గుర్తుపై ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి.. ఆ పదవిలో కొనసాగుతానే మరో పార్టీ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి విరుద్ధం అని అన్నారు.ఈ వ్యవహారంలో ప్రజాతీర్పును కాలరాయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల రాజకీయాలకు సమాన బాధ్యత ఉంది. ఒకరు పార్టీ ఫిరాయింపులకు తలుపులు తెరిస్తే.. మరొకరు అదే బాటలో.. ప్రజాభీష్టాన్ని అపహాస్యం చేయడంలో మరో రెండడుగులు ముందుకేశారు అని అన్నారు. ఇప్పుడు, ఖైరతాబాద్ అసెంబ్లీకి మళ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఖైరతాబాద్ ఓటర్లు ఇప్పుడు తమ తీర్పుతో ఈ రెండు పార్టీలకు సరైన సమాధానాన్ని ఇవ్వబోతున్నారు. రానున్న ఉప ఎన్నికలో బీజేపీ గెలుపు తథ్యం.సత్యమేవ జయతే!

భక్తిశ్రద్ధలతో సేవా యువజన సంఘం గణనాథుని నిమజ్జన ఊరేగింపు

ములుగు జిల్లా ఏటూరునాగారం, సెప్టెంబర్24(మీడియా టుడే)



ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సేవా యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణనాథునికి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, గురువారం స్వామివారి నిమజ్జన ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గంగమ్మ గుడి వద్దకు తీసుకెళ్లారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సేవా యువజన సంఘం సభ్యులు, మహిళలు, పిల్లలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఊరేగింపులో మహిళలు ప్రత్యేక డ్రెస్‌కోడ్‌తో ఉత్సాహంగా పాల్గొనగా, చిన్నారులు సైతం ఎంతో ఉత్సాహంతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ముఖ్యంగా భరతనాట్య ప్రదర్శనలు, చిన్నారుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గణనాథుని దర్శించుకునేందుకు మార్గమధ్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా సేవా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ.. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించామని, భక్తుల సహకారంతో నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

డిజిటల్ పంట నమోదుకు గడువు సమీపిస్తోంది

ఈ నెల 30లోగా పంట నమోదు పూర్తి చేసుకోవాలి

ప్రభుత్వ పథకాలకు,ఇతర సేవలకు ఇట్టి వివరాలే ప్రామాణికం



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24(మీడియా టుడే):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని ఆత్మకూరు రెవెన్యూ గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ పంట నమోదు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్ ఎస్ శ్రీనివాసులు సూచించారు. ప్రభుత్వం నియమించిన పంట నమోదు సిబ్బంది రైతుల పొలాలను సందర్శించి సర్వే నంబర్, సాగు విస్తీర్ణం, పంట రకం తదితర వివరాలను డిజిటల్‌గా నమోదు చేస్తున్నారని తెలిపారు. రైతులు వరి, పత్తి, కంది తదితర పంటల సాగు వివరాలను సిబ్బందికి స్వయంగా ఖచ్చితంగా తెలియజేసి, ప్రతి సర్వే నంబర్‌లో పంట వివరాలు సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులు సర్వే సమయంలో పొలాల వద్ద అందుబాటులో ఉండి సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని, ఫోన్ ద్వారా వివరాలు తెలియజేసి నమోదు చేయించుకోకుండా స్వయంగా పంట వివరాలను పరిశీలించాలని కోరారు. పంట వివరాలు నమోదు చేసిన అనంతరం రైతుకు మెసేజ్ రూపంలో వివరాలు అందుతాయని, సర్వే జరిగిన రోజు నుంచి 72 గంటల్లోపు పంట వివరాల్లో ఏవైనా తప్పులు లేదా సవరణలు ఉంటే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మార్పులు చేసుకోవాలని, 72 గంటల తరువాత అట్టి వివరాలను ప్రామాణికంగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. రైతు సర్వే సమయంలో తన పంట వివరాలను తెలియజేయని పక్షంలో సిబ్బంది నమోదు చేసిన వివరాలనే ప్రామాణికంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు తాము సాగుచేస్తున్న వరి రకాన్ని, సాగు విస్తీర్ణాన్ని తప్పక నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు వివరాలు పంట కొనుగోలు తదితర ప్రభుత్వ వ్యవసాయ సేవలకు ఉపయోగపడనున్నందున రైతులు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. డిజిటల్ పంట నమోదు చివరి తేదీ 30-09-2026 కావడంతో గడువు కోసం వేచి చూడకుండా ఇప్పటివరకు పంట నమోదు చేయించుకోని రైతులు వెంటనే సంబంధిత సిబ్బందిని సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సమీపంలోని రైతువేదికను సంప్రదించాలని వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసులు కోరారు.

ముఖ్యమంత్రి హోదాలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రేవంత్ రెడ్డి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 24:

తెలంగాణలో గ్రేడ్ 9 +9 బొగ్గు దొరకదని నిన్న రివ్యూ మీటింగ్‌లో పచ్చి అబద్ధాలు ఆడిన సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు.అసలు +9 బొగ్గు లేకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ రకం బొగ్గుతో ప్లాంట్‌ను నడిపిస్తామని ఒప్పందం ఎలా చేసిందంటూ నిన్న మీడియా సాక్షిగా తప్పుదు ప్రచారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.బీఆర్ఎస్ నాయకుల పవర్ ప్లాంట్ సందర్శనలో రేవంత్ రెడ్డి చెప్పినవి పచ్చి అబద్ధాలని నిరూపించిన జెన్‌కో ఇంజనీర్లు అని అన్నారు.+9 బొగ్గు సరఫరా చేస్తామని సింగరేణి చెప్పడంతోనే ఆనాడు ఆ రకం బొగ్గుతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నడిపేందుకు ఒప్పందం చేసుకున్నామని, వాస్తవానికి +7 నుంచి +13 వరకు టెక్నాలజీ ఉందని జగదీష్ రెడ్డికి తెలిపిన ఇంజనీర్లు.కానీ ఇప్పుడు ఉన్నపళంగా సింగరేణి +9 బొగ్గు సరఫరా చేయడం ఆపేసిందని తెలిపిన అధికారులు. దాదాపు 15 నుంచి 20 రోజుల విద్యుత్ ఉత్పత్తికి సరిపడా బొగ్గు నిల్వలు ఉంచాల్సిన నేపథ్యంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో కేవలం 4 రోజులకే బొగ్గు నిల్వలు ఉన్నాయని తెలిపిన ఇంజనీర్లు.మొత్తానికి బీఆర్ఎస్ నాయకుల పవర్ ప్లాంట్ సందర్శన కారణంగా, +9 బొగ్గుపై, బీఆర్ఎస్ పార్టీ ఒప్పందంపై తన అనుకూల మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి చేయించిన దుష్ప్రచారం బట్టబయలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణిలో వస్తున్న మంచి బొగ్గును ఏపీలో తన గురువు చంద్రబాబుకి, కర్ణాటకలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నాడు.

దీని వల్లే ఇబ్బంది అయింది తప్ప వేరే ఎలాంటి కారణం లేదు అని జగదీష్ రెడ్డి అన్నారు.ఈ రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి కారణం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులే అని అన్నారు.పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాము.. లేకుంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టము అని హెచ్చరించారు.

క్రాప్ బుకింగ్ లో వేగం పెంచాలి

జిల్లాలో ఎరువులకు కొరత లేదు

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యం చేరుకోవాలి

ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచాలి

అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యూరో : మీడియా టుడే, సెప్టెంబర్ 24 :

వ్యవసాయ శాఖ అధికారులు క్రాప్ బుకింగ్ లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. క్రాప్ బుకింగ్, ఎరువుల సరఫరా, ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పీఏసీ ఎస్ సెక్రెటరీలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, మార్క్ ఫెడ్ అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు క్రాప్ బుకింగ్ 56 శాతం పూర్తి అయిందని, మిగతా బుకింగ్ ను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ.. పర్యవేక్షణ చేస్తూ లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.

23 వేల, మెట్రిక్ టన్నులు సరఫరా..

జిల్లాలో వివిధ పంటల సాగు కోసం వ్యవసాయ శాఖ అంచనాల మేరకు మొత్తం 21,000 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి వరకు 23 వేల టన్నులు విక్రయాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా రెండు వేల టన్నుల ఎరువులు నిలువ ఉన్నాయని, జిల్లాలోఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు.

ఆయిల్ పామ్ సాగువైపు ప్రోత్సహించాలి

ఆయిల్ పామ్ తో వచ్చే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీపై రైతులకు అవగాహన కల్పిస్తూ.. సాగు వైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఆయిల్ పామ్ మద్దతు ధర, దిగుబడి రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉండాలని ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయిల్ పామ్ టన్ను ధర ప్రస్తుతం రూ. 24025 ఉందని వెల్లడించారు. రైతుల నుంచి ప్లాంట్, డ్రిప్ డీడీలు తీసుకుని సాగు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ఆయిల్ పామ్ దిగుబడి వస్తుందని, జిల్లాకు సమీపంలోనే ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. రైతులను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు.

లాభాలు వివరించాలి

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదు అవుతుందని తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, పీ ఏ సీ ఎస్ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్ల తోటలు, పప్పు ధాన్యాలు, ఇతర పంటలు సాగు చేసేలా .. లాభాలు వివరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్.శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారిణి అష్టల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RTC కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభం

మీడియా టుడే షాద్‌నగర్ సెప్టెంబర్ 24



షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వీఆర్ఏ ఎంజ కాలనీ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులను ఈరోజు అధికారికంగా ప్రారంభించారు. 2026--27 విద్యా సంవత్సరం నుంచి తొలిసారిగా ఈ ప్రీ-ప్రైమరీ తరగతులను పాఠశాలలో ప్రవేశపెట్టారు. చిన్నారులకు బాలలకు అనుకూలమైన వాతావరణంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాది ఏర్పడేలా ఈ తరగతులు ఉపయోగపడనున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి 8వ వార్డు కౌన్సిలర్ శ్రీ బి. ఎస్. సుధీర్ హాజరై పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యను ప్రారంభించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, స్థానిక ప్రాంతంలోని చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు పాఠశాల సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. రజిత, ఉపాధ్యాయులు వనజ, ధనలక్ష్మి, అమరావతి తదితరులు పాల్గొన్నారు. వీఆర్ఏ ంజ కాలనీలో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభంతో చిన్నారులకు చిన్న వయస్సు నుంచే విద్యా అభ్యాసంతో పాటు సామాజిక నైపుణ్యాలు, ప్రాథమిక అవగాహన మరియు అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకునే అవకాశం కలగనుంది.

పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

జనగామ జిల్లా కొడకండ్లమీడియాటుడే సెప్టెంబర్ 24:



కొడకండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని హాక్యా తండాకు చెందిన వాంకుడోతు ప్రకాష్ (తండ్రి: రాంగ్యా)ను పోలీసులు అరెస్ట్ చేశారు. సెప్టెంబర్ 22న డయల్ 112కు అందిన సమాచారం మేరకు కొడకండ్ల శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో బ్లూకోల్ట్స్ సిబ్బంది,రాజ-3668 సుంకరి రాకేష్, రాజ-3354 కె. వెంకటేష్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న ట్రాక్టర్‌తో బ్లూకోల్ట్స్ సిబ్బందిని ఢీకొట్టి తప్పించుకునేందుకు ప్రయత్నించడంతో పాటు, పోలీసు సిబ్బందితో దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి ప్రకాష్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, అనంతరం న్యాయ రిమాండ్‌కు తరలించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఆటంకం కలిగించడం, విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడులకు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని పోలీసులు తెలిపారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు 17 నామినేషన్లు

గడువు ముగిసే సమయానికి నామినేషన్ల స్వీకరణ పూర్తి

25న నామినేషన్ల పరిశీలన

రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారి డా. ధర్మ నాయక్

ములుగు జిల్లా సెప్టెంబర్24(మీడియా టుడే)



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు గురువారం నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని ఎన్నికల అధికారి డా. ధర్మ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భారత రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు.గడువు ముగిసే సమయానికి మొత్తం 17 నామినేషన్లు అందినట్లు వెల్లడించారు. ఈ నెల 25న ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లను పరిశీలించి, చెల్లుబాటైన నామినేషన్ల జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. పోటీ అనివార్యమైతే అక్టోబర్ 4న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, లెక్కింపు పూర్తయిన అనంతరం ఫలితాలను ప్రకటిస్తామని ఎన్నికల అధికారి ధర్మ నాయక్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

బోసి గ్రామంలో కర్ర వినాయకునికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు

నిర్మల్, సెప్టెంబర్ 24, 2026



తానూరు మండలం బోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్‌కు పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక శివాలయంలోని గణేశునికి, శివునికి పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు మొత్తం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. పండుగలన్నీ కలిసిమెలసి జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

గణేశ్ నిమజ్జనం, శోభాయాత్ర వేళ శాంతిభద్రతలకు

విఘాతం కలిగిస్తే ఏమాత్రం ఉపేక్షించేది లేదు

హైదరాబాద్ సీపీ వి.సి.సజ్జనార్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 24:



సోషల్ మీడియాలో పాత వీడియోలు, వదంతులతో సమాజంలో చిచ్చుపెట్టాలని చూసే వారిపై మా నిఘా ఉంటుంది.అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు ఫ్యాక్ట్ చెక్ చేసి నిజాలు నిగ్గతేలుస్తాం.. విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.ఉత్సవాల పేరిట అసభ్యకర పాటలు, అశ్లీల నృత్యాలతో పండుగ పవిత్రతను దెబ్బతీస్తే.. రికార్డైన దృశ్యాల ఆధారంగా తర్వాత్తైనా సరే కఠిన చర్యలు తప్పవు. ఈ పవిత్ర వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని.. పుకార్లను నమ్మకుండా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

భగత్‌సింగ్ నగర్‌లో ఘనంగా గణనాథుని పూజ

భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 24 న్యూస్ :

భగత్‌సింగ్ నగర్ ఫేజ్--1లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా చెలిమి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని పూజా కార్యక్రమానికి శ్రీధర్ గౌడ్, శివ గౌడ్ గార్ల ఆహ్వానం మేరకు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్ కుమార్, యువ నాయకులు భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. చెలిమి యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వేడుకలు

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 57 ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ చైర్మన్ ప్రొఫెసర్ జె రాజా రామ్ మాట్లాడుతూ ఎన్ఎస్ వాలంటీర్స్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్వచ్ఛభారత్ డ్రగ్స్ అవేర్నెస్ ఎయిడ్స్ అవేర్నెస్ లీడర్షిప్ క్వాలిటీస్ పెంపొందించుకోవాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నల్లబోలు ముత్యాలు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ డే ఆవిర్భావం గురించి ఇంటిగ్రేషన్ క్యాంపు స్పెషల్ క్యాంపు రెగ్యులర్ యాక్టివిటీస్ గురించి వివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్ మల్లేశం ఐక్యసి కోఆర్డినేటర్ ఎన్ సి సౌజన్య అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి రవీందర్ కళాశాల అధ్యాపకులు ప్రొఫెసర్ భారతి నందకుమార్ వెంకటేశ్వర్లు జానయ్య జ్యోతి చైతన్య అనిత లక్ష్మి నాన్ టీచింగ్ సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదబాధితుడి నగదు

సెల్ ఫోనును ఆసుపత్రి సిబ్బందికి అప్పగించిన108

సేవతోపాటుగా మానవత్వం చాటుకున్న108 సిబ్బంది

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):



ప్రజాసేవతోపాటు మానవత్వంలో ముందుంటాము అని చాటుకున్న 108 సిబ్బంది.15 వేల నగదు మొబైల్ ఆస్పత్రి సిబ్బందికి అప్పగించిన 108 ప్రజా సేవకులు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించిన 108 సిబ్బంది. వివరాలలోకి వస్తే మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు మహేష్ జనగామ జిల్లా వడ్లకొండ గ్రామానికి చెందిన అనే వ్యక్తి బైక్ పై హైదరాబాదు నుండి స్వంత గ్రామం వడ్లకొండకు ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా జారిపడి కింద పడిపోయాడు అతనికి గాయాలయ్యాయి స్పృహలో లేకపోవడం వలన 108కు సమాచారం అందించిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని 108 సిబ్బంది గాయాలైన మహేష్ కు నాణ్యమైన ప్రథమ చికిత్సను అందిస్తూ ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో మహేష్ దగ్గర 15000 రూపాయలను మరియు అతని యొక్క మొబైల్ ను అక్కడ ఉన్న స్థానికులు అందజేయడం జరిగింది.ఆ యొక్క నగదును వస్తువులను ఆలేరు108 సిబ్బంది మానవత్వంతో హాస్పటల్ సిబ్బందికి ఆలేరులో అందజేయడం జరిగింది. ఈఎంటి వెంకటేష్ మరియు పైలెట్ ప్రశాంత్ లను ప్రజలు హాస్పటల్ సిబ్బంది మానవత్వంతో అతని యొక్క నగదును మొబైల్ ను అందజేసినందుకు ప్రశంసించారు.

తీవ్ర వాయుగుండం ప్రభావంతో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):



రానున్న 48 గంటలు బంగాళాఖాతంలో తీరం దాటిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురువనున్నాయి అని అడ్డగూడూర్ పట్టణ ప్రజలతోపాటు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అడ్డగూడూర్ సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్ అన్నారు. వాయుగుండం తీవ్రత ఎక్కువగా ఉంది. వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని తెలంగాణ జిల్లాల్లో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన భీకర వర్షాలు కురిసే అవకాశముందని సర్పంచ్ వనజ సైదులుగౌడ్ పట్టణ ప్రజలను హెచ్చరించారు. వర్షాల ధాటికి గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించిపోయిందని అన్నారు.వరి,పత్తి పంటలు చేతికి వచ్చే తరుణంలో ఇలాంటి అకాల కుండపోత వర్షాలు పడుతుండటంతో రైతాంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. చేలలో ఉన్న పంటలు నీట మునిగే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వర్షాల ప్రభావం మరో రెండు రోజుల పాటు కొనసాగే సూచనలు ఉన్నందున ప్రజలు,రైతులు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని,విద్యుత్ స్తంభాలు,పాత భవనాల వద్ద నిలబడవద్దని ప్రజలను హెచ్చరించారు.పలుచోట్ల వాగులు అడ్డగూడూరు- గోవిందాపురం , మరియు అడ్డగూడూరు-ఖాన్ ఖానా , వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సర్పంచ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు .చెరువు నీటిమట్టాలను కూడా అంచనా వేసి సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తామని అన్నారు.

పహాడీ షరీఫ్‌లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటన

రద్దైన రూ.40 కోట్ల అభివృద్ధి పనులను వెంటనే పునరుద్ధరించాలి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 24 న్యూస్ : మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి సర్కిల్ పరిధిలోని పహాడీ షరీఫ్ ప్రాంతంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీ నాళాలు సక్రమంగా శుభ్రం చేయకపోవడం, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు, విద్యుత్ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

బస్తీల్లో పారిశుద్ధ్యంపై దృష్టి

జల్‌పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పరిస్థితులపై సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఈగలు పెరిగి ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆటోలు ఉన్నప్పటికీ ప్రతి బస్తీలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తున్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. బస్తీల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, నాళాలను వెంటనే శుభ్రం చేసి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.

రద్దైన రూ.40 కోట్ల పనులను పునరుద్ధరించాలి

గత ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ, ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా జల్‌పల్లి మున్సిపాలిటీకి సుమారు రూ.40 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరై, టెండర్ ప్రక్రియ పూర్తైనప్పటికీ ఆ పనులు రద్దయ్యాయని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రద్దైన పనుల్లో బస్తీలకు సంబంధించిన సుమారు రూ.2 కోట్ల విలువైన పనులు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రజల అవసరాల కోసం మంజూరైన, టెండర్లు పూర్తైన పనులను తిరిగి పునరుద్ధరించి వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే శాంక్షన్, టెండర్ ప్రక్రియ పూర్తైన డ్రైనేజీ పనులను కూడా ఆలస్యం చేయకుండా చేపట్టాలని సూచించారు.

సాదత్ నగర్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించాలి

సాదత్ నగర్‌లో నిర్మించిన భారీ వాటర్ ట్యాంక్‌ను వెంటనే ప్రారంభించి ప్రజలకు తాగునీరు అందించాలని ఎమ్మెల్యే కోరారు. పలు ప్రాంతాల్లో పైప్‌లైన్లు ఉన్నప్పటికీ నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని స్థానికులు ఆమెకు వివరించారు. వాటర్ ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి నీటి సరఫరాను మెరుగుపరిస్తే బస్తీల్లో తాగునీటి సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

పహాడీ షరీఫ్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని ఆమె కోరారు.

మహేశ్వరం నియోజకవర్గంలో రూ.270 కోట్ల పనులు రద్దయ్యాయన్న ఆరోపణ

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్, జల్‌పల్లి, తుక్కుగూడ, మహేశ్వరం, కందుకూర్ తదితర ప్రాంతాల్లో గతంలో మంజూరైన సుమారు రూ.270 కోట్ల విలువైన అభివృద్ధి పనులు రద్దయ్యాయని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. ప్రజల మౌలిక అవసరాల కోసం మంజూరైన పనులు రద్దు కావడంతో బస్తీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రద్దైన పనులకు సంబంధించిన నిధులను తిరిగి విడుదల చేసి పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



జల్‌పల్లి సర్కిల్‌కు ప్రత్యేక మాస్టర్ ప్లాన్

జల్‌పల్లి మున్సిపాలిటీలోని బస్తీల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జల్‌పల్లి బస్తీల ప్రజలు చాలా కాలంగా మౌలిక వసతుల సమస్యలను ఎదుర్కొంటున్నారని, గతంలో మంజూరైన నిధులను తిరిగి విడుదల చేసి రద్దైన పనులను వెంటనే ప్రారంభించాలని ఆమె కోరారు. జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ వెంకట్రాం, డీఈ, ఏఈలు, విద్యుత్ శాఖ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గణపతి బప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా!

బాలాపూర్, బడంగ్‌పేట్ గణనాథుల సన్నిధిలో బీఆర్ఎస్ నేతలు



బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 24 న్యూస్ : మహేశ్వరం నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గణనాథుడి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో బాలాపూర్‌లో కొలువుదీరిన భారీ గణనాథుడి సన్నిధి భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు (కేటీఆర్) బాలాపూర్ భారీ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేటీఆర్.. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలపై గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తదితరులు బాలాపూర్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లోనూ ప్రత్యేక పూజలు

బాలాపూర్ అనంతరం బీఆర్ఎస్ నాయకులు బడంగ్‌పేట్‌లో కొలువుదీరిన భారీ గణనాథుడిని కూడా దర్శించుకున్నారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని నాయకులు ఆకాంక్షించారు. బాలాపూర్, బడంగ్‌పేట్ ప్రాంతాల్లో జరుగుతున్న గణేష్ ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. భారీ గణనాథుల దర్శనం కోసం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. యువత, మహిళలు, చిన్నారులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్‌తో పాటు ఇతర నాయకులకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులతో కలిసి గణనాథుడి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మని గిరేష్, మున్నా, అరవింద్ గౌడ్, విజయ్, రితున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గణనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భక్తుల జైజైకారాలు, "గణపతి బప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా" నినాదాలతో బాలాపూర్, బడంగ్‌పేట్ ప్రాంతాలు మార్మోగాయి. గణనాథుడి దర్శనంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది.

ఇందిరమ్మ ఇచ్చిన పేదల భూములు.. దళారుల చేతుల్లో!

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):



ఇందిరమ్మ ఇచ్చిన పేదల భూములు-దళారుల చేతుల్లో! మహానేత ఇందిరమ్మ పేదల ఆత్మగౌరవం కోసం, ఎస్సీ, ఎస్టీ పేదలకు ఇచ్చిన అసైన్డ్, సీలింగ్ భూములు నేడు కబ్జాదారులు, దళారుల చేతుల్లోకి వెళ్లిపోవడం దారుణం, బాధాకరం.ఆకలి తీర్చడానికి ఇందిరమ్మ ఇచ్చిన భూమిని, కొందరు రియల్ ఎస్టేట్ దళారులు అక్రమంగా కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటు న్నారు. ఇది చట్టవిరుద్ధం, మానవత్వం లేని చర్య. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి!1. ప్రతి ఎకరా అసైన్డ్ భూమిపై సమగ్ర విచారణ జరిపించాలి.2. దళారుల చేతుల్లోకి వెళ్లిన భూములను స్వాధీనం చేసుకుని, తిరిగి అర్హులైన ఎస్సీ, ఎస్టీ పేదలకే పంచాలి.3. అక్రమ లావాదేవీలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఇది భూమి కోసం పోరాటం కాదు - పేదవాడి బతుకు కోసం, ఇందిరమ్మ ఆశయం కోసం చేసే పోరాటం!అంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమాస మధుసూదన్ గౌడ్.

నాణ్యత లోపంతో నిర్మితమైన ఆలేరు అండర్‌పాస్ బ్రిడ్జి

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రం ఆలేరు రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నాణ్యత లోపించింది.రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతుండగానే ఆరు నెలలు గడవకముందే ఇనుప చువ్వలు తేలాయి నాణ్యత లోపించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆలేరు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కమిటీ విమర్శిస్తుంది.కోట్లాది రూపాయలతో నిర్మాణం కొనసాగుతున్న రైల్వే అండర్ పాస్ నిర్మాణం నత్తనడకన సాగుతుంది నాణ్యత నియమాలు పాటించకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ నాయకులు ఇక్కిరి శ్రీనివాస్ ఆరోపించారు తక్షణమే సంబంధిత అధికారులు అండర్ పాస్ బ్రిడ్జిని పరివేక్షణ చేసి లోపాలను గుర్తించి నిర్మాణం సజావుగా జరిగే విధంగా చేయాలని వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్మాణాలు చేపట్టాలని కోరారు.

ఘనంగా యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే కార్యాలయ గణనాథుడి నిమజ్జనం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కార్యాలయంలో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జనం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా బీర్ల అయిలయ్య-అనిత దంపతులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం బీర్ల నిలయం నుంచి వైకుంఠ ద్వారం వరకు గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లారు.భక్తులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సైదాపూర్ చెరువుకు చేరుకుని గణనాథుడిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

రైతులకు 24 గంటల విద్యుత్ అందించి

పంట పొలాలను కాపాడాలి : సిపిఎం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24 (మీడియా టుడే):



విచ్చలవిడిగా విధిస్తున్న అనధికార కరెంట్ కోతల వల్ల పంట పొలాలు నిలువునా ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసి పంట పొలాలను కాపాడాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన హామీలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు అస్సలు పొంతన లేదని మండిపడ్డారు. నమ్ముకున్న వర్షాలు లేక, భూగర్భ జలాధారాలపై ఆధారపడి రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు ఇప్పుడు కరెంట్ కోతల కారణంగా కండ్ల ముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్లు నడవడానికి సరిపడా విద్యుత్ అందకపోవడంతో, చేతికొచ్చే దశలో ఉన్న పంటలు దెబ్బతింటున్నాయని, దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న పాలకులు క్షేత్రస్థాయిలో కరెంట్ కోతలను అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారని వారు విమర్శించారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు రాత్రి వేళల్లో కూడా పొలాల వద్దే పడిగాపులు కాయాల్సి వస్తోందని, ప్రభుత్వ ఉదాసీన వైఖరి వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి మండల వ్యాప్తంగా అన్ని వ్యవసాయ కనెక్షన్లకు ఎలాంటి కోతలు లేకుండా తక్షణమే 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని, విద్యుత్ కొరత వల్ల ఇప్పటికే ఎండిపోయిన పంట పొలాలను అధికారులు పరిశీలించి, నష్టపోయిన రైతులకు తగిన ఆర్థిక సాయం అందించాలి, లో-వోల్టేజీ మరియు సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, రైతులకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేసినారు. అన్నదాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకపోతే, రైతాంగాన్ని ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణా, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్యపురం బాల్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో వినాయక నిమజ్జనానికి హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24(మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వినాయక నిమజ్జనానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్.ఈ కార్యక్రమంలో కొల్లూరు సర్పంచ్ సుధారాణి శ్రీపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ గాజుల దశరథ,మాజీ సర్పంచ్ పిల్లల మారి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు యాదవ్, ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దార బాలస్వామి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి లక్ష్మయ్య, వార్డ్ మెంబర్స్ అచ్చిని బిక్షపతి, గ్యాదపాక లక్ష్మయ్య, దార సురేష్,కాన్రాజ్ సురేష్, కోటగిరి చందు,గాజుల మల్లికార్జున్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యాదపాక మల్లేష్, దార కుమార్,గవ్వల పరమేష్, గవ్వల మహేష్,గాజుల కర్ణాకర్,గాజుల శ్రీకాంత్, హరిబాబు,చిన్న మల్లేష్, కట్కూరు అశోక్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బరపటి నర్సింగ్,ఉపాధ్యక్షులు కాన్రాజు కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

విధులను బహిష్కరించిన కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 24 :

సెప్టెంబర్ 22 న హైదరాబాద్‌లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాదులు షేక్ అకీబ్ జునైద్ , లేడీ అడ్వకేట్ ఫిజా షా ల పై పోలీసుల దురుసు ప్రవర్తన, బెదిరింపులు, అసభ్య ప్రవర్తన , శారీరక దుర్వ్యవహారానికి నిరసనగా గురువారం కోర్టు విధులకు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. కోర్టు ఆవరణలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి లు గడ్డం లక్ష్మణ్, సి హెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యం లో నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ మన తోటి న్యాయవాదుల గౌరవం, హక్కులు భద్రత భంగం కలిగించిన పోలీస్ అధికారులు పై విధుల నుండి తొలగించి, కటిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు బాస సత్యనారాయణ, కొరివి వేణు గోపాల్, పెంచాల ప్రభాకర్ రావు, పూరేళ్ళ రాములు, మర్రి వెంకట స్వామి, ప్రభాకర్, గోపాల్ రెడ్డి, యన్ నరేందర్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరేళ్ల శారద ప్రమాణస్వీకారం

కూకట్‌పల్లి,సెప్టెంబర్ 24 (మీడియా టుడే ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా శ్రీమతి నేరేళ్ల శారద గారు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కూకట్‌పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం నేరేళ్ల శారద గారు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ కృష్ణవేణి శుభాకాంక్షలు తెలియజేశారు

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గారికి ఘన సన్మానం చేసిన దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 24:



ఈరోజు హైదరాబాద్ బుద్ధ భవన్ లో రెండవసారి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా శ్రీమతి నేరెళ్ల శారద గారు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, వారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమెంటో మరియు ముత్యాల తలంబ్రాలు చైర్మెన్ రామారావు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మేక మల్ల అశోక్, మడిపల్లి గ్రామ సర్పంచ్ మేకమళ్ళ తిరుమల వెంకటేష్, ఏ ఏం సి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం327(ఐఎన్టియుసి అనుబంధం) కార్యదర్శిగా పసుపులేటి మధు



తొర్రూర్,సెప్టెంబర్ 24 (మీడియా టుడే)

తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఎంపిక

గురువారం సర్వసభ్య సమావేశంలో పెద్దలు రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాలా శ్రీధర్, కంపెనీ అధ్యక్షులు పి.మహేందర్ రెడ్డి వీరి ఆశీస్సులతో పసుపులేటి మధు ను తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గా తొర్రూర్ డివిజన్ యూనియన్ ఆఫీసులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి సమావేశంలో డివిజన్ బాడీ తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.పసుపులేటి మధు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలపై అన్ని యూనియన్ లను కలుపుకొని జెపిసి గా ఏర్పడి విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం శ్రీధర్ సార్ శ్రమిస్తున్నారు అని,మా ఆర్టీజన్ కార్మికులకు సర్వీస్ రూల్స్ వర్తించేలా సార్ కృషి చేస్తున్నారు.వారి ఆదేశాలను సిరసా వహిస్తాను అని,నన్ను నమ్మి అవకాశాన్ని కల్పించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పదవికి న్యాయం చేస్తానని సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉపాధ్యక్షులు కే. వీరసోములు, జిల్లా అధ్యక్షులు సలుగు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాము వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ పాషా మరియు డివిజన్ అధ్యక్షులు కేశబోయిన బోజాలు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోఅగ్నిప్రమాదం


పాక్షికంగా దెబ్బతిన ఇంటిని పరిశీలించిన

మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్

మండల తహసిల్దార్ శ్రీనివాస్

ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్

చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 24



చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన సంపంగి ఈశ్వర్ ఇంట్లుపిడుగుపాటుకు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని చిన్నంబావి మండల ఎంపీడీవో తాహసిల్దార్ కి సమాచారం ఇచ్చి పిడుగుపాటుకు దెబ్బతిన్న సంపంగి ఈశ్వర్ ఇంటిని పరిశీలన చేశారు. విద్యుత్ వైర్లలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంట్లోని విద్యుత్ పరికరాలు, సామగ్రి దెబ్బతిన్నట్లు సమాచారం. అగ్ని ప్రమాదంతో ఇంట్లో కూలరు, వాషిం, ఇంట్లో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, గోడలు, కరెంటు వైర్లు బోర్డులు మీటరు పైభాగం తదితర ప్రాంతాలు పొగతో నల్లగా మారి పూర్తిగాదెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇంట్లోని సామగ్రి, ఇతర ఆస్తులకు నష్టం వాటిల్లడంతో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది. పిడుగుపాటుకు ప్రాణనష్టం తప్పినా.. ఆస్తి నష్టం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ఘటనతో సంపంగి ఈశ్వర్ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి ఘటనను పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గుంటిపెల్లి దుర్గేశ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం..

7వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్.

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్ పట్టణంలో రోడ్డు వెడల్పు పేరుతో మహనీయులైన ఆనభేరి ప్రభాకర్ రావు విగ్రహాలను తొలగించిన అధికారులు తిరిగి నెలకోల్పోటంలో నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదు.. అలాగే స్వర్గీయులైన ఎంతో మంది మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవలసిన స్థానంలో ఎక్కడో మైదానంలో కానీ క్రీడా స్థలాలలో కానీ ఏర్పాటు చేయవలసిన బొమ్మలను తీసుకువచ్చి మహనీయులను గుర్తు చేసుకునేలా ఏర్పాటు చేసుకోవాల్సిన విగ్రహాల స్థానంలో ఆ బొమ్మలను నెల కొల్పడం దేనికి నిదర్శనమో అధికారులు చెప్పాలని తొలగించిన విగ్రహాలను వెంటనే నెల కోల్పోకపోతే గుంటుపల్లి దుర్గేశ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నిరసన కార్యక్రమాలతో నిరాహార దీక్షలతో అధికారులను నిలదీసే కార్యక్రమం త్వరలోనే చేపడతామని గడిపె మల్లేశ్ అన్నారు. పేదలకు అన్యాయం జరుగుతుంది అని తెలిసిన క్షణం పేదల వెంటే ఉంటు బాధితులకు న్యాయం జరిగే వరకు అధికారులకు ఏమాత్రం భయపడకుండా ఎర్రజెండాను చేతిలో పట్టుకుని అన్యాయాల ఎదుర్కొనే గొప్ప నాయకున్ని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) కోల్పోయి 7 సంవత్సరాలు గడిచినా దుర్గేశ్ వర్ధంతి కార్యక్రమం స్థానిక అనభేరి, సింగిరెడ్డి అమరుల భవనంలో హుస్నాబాద్ మండల సిపిఐ పార్టీ పక్షాన ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ గుంటిపెల్లి దుర్గేశ్ చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తహసీల్దారు కార్యాలయం ముట్టడి,కొత్త చెరువు శిఖం భూమి కబ్జాకు గురికాకుండా చేసిన పోరాటాలు అభినందనీయమని మనం కోల్పోయిన ముఖ్య సిపిఐ నాయకులు దుర్గేశ్ ఆశాయాల సాధనకు ప్రజా పోరాటాలను కొనసాగిస్తూ మన మందరం ఎర్రజెండ చేతబుని నేడు దేశంలో జరుగుతున్న అన్యాయాలను ఎక్కడికక్కడే ఎండగట్టి నప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందని అంతవరకు పోరాటాలు చేయాలని అప్పుడే అమరుల ఆశయాలు ఫలిస్తాయని దుర్గేశ్ లాంటి ప్రజా నాయకులకు ఘన మైన అని గడిపె మల్లేశ్ అన్నారు.ఈ కార్య క్రమంలో భారతజాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లాఅధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, అయిలేని మల్లారెడ్డి, మహ్మద్ అక్బర్,వంగ రాజు,అంకం శ్రీనివాస్,పెద్ది నిర్మల అంకం సాయి కుమార్ గుంటిపెల్లి దుర్గేశ్ కుటుంబ సభ్యులు, గుంటిపెల్లి అజయ్, గుంటిపెల్లి శైలేజ,ముద్రకోల శ్యామల, ముద్రకొల రవీందర్ పాల్గొన్నారు.

పిఎసిఎస్, ఎఫ్‌పిఓ వారి ఆధ్వర్యంలో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 24):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో పిఎసిఎస్ లో సభ్యత్వం ఉన్న రైతులకు వేరుశన గ విత్తనాలను టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద రైతులను దృష్టిలో పెట్టుకుని ఒక్కొక్క రైతుకు ఒక్క యూనిట్ ఈ సీడ్ విత్తనాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. కాబట్టి రైతులందరూ వినియో గించుకోవాలని కోరారు.అధికారులు ముఖ్యంగా రైతులకు భూమి ఉండాలని,భూమితోపాటు బోరు ఉండాలని,వీటితో పాటు రైతు వ్యవసాయం చేస్తూ ఉండాలి అలాంటి రైతులను గుర్తించి విత్తనాలు పంపిణీ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనే ఉద్దేశంతో రైతులకు అనేక పథకాలు శ్రీకారం చుట్టడం జరిగిందని, స్పిన్నర్స్ సెట్, రైతు బోనస్, రైతుబంధు, రైతు బీమా ఇవే కాకుండా మద్దతు ధరకు విత్తనాలు కొనడం , సబ్సిడీపై విత్తనాలు మరియు సకాలంలో ఎరువులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ముఖ్యంగా కూరగాయల సాగు, పాల ఉత్పత్తి ,ఆయిల్ ఫామ్ పత్తులపై ప్రత్యేకంగా దృష్టి సాధించారు కాబట్టి వాటిని అమలు చేసే విధంగా అగ్రికల్చర్ ఆఫీసర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం రైతులకు ఏ పథకాలు అమలు చేసినా ఎలాంటి అవకతవకలు జరగకుండా నేరుగా రైతులకే చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ చట్టం నిబంధనలు పారదర్శకంగా వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 24:

జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను చట్టబద్ధంగా, పారదర్శకంగా పూర్తి చేయుటకు భూ సేకరణ చట్టం, నిబంధనలు మరియు పారదర్శకంగావ్య వహరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులకు సూచించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూ సేకరణలో భూసేకరణ చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పులపై రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి హెచ్ఎండీఏ, టిజిఐఐసిలో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న మనోహర్ తో కలిసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇరిగేషన్, సింగరేణి, జెన్‌కో, జాతీయ రహదారులు తదితర అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూసేకరణ జరుగినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో భూ సేకరణ జరిగిందని, అర్హులైన రైతులకు చట్టప్రకారం పరిహారం, పునరావాసం, పునరావాస ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సేకరణలో రైతుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ జాప్యానికి తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఓఎస్డీ మనోహర్ తెలిపారు. భూసేకరణ చట్టాలకు అనుగుణంగా ప్రతి దశను పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రక్రియకు సంబంధించిన మినిట్స్‌ను నమోదు చేయడంతో పాటు అవసరమైన చోట్ల వీడియో రికార్డింగ్ చేపట్టాలని సూచించారు.భూములు ఇచ్చే రైతులను కేవలం భూమి ఇచ్చేవారిగా కాకుండా ప్రాజెక్టుల్లో భాగస్వాములుగా గౌరవించాలని, అధికారుల వైఖరి వల్ల వారి మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని అన్నారు. అసైన్డ్, ప్రభుత్వ భూములకు సంబంధించి తలెత్తే వివాదాలను నిబంధనల ప్రకారం విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూముల్లో సాగు చేసుకుంటున్న వారి అర్హతలను తహసీల్దార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. భూసేకరణలో భూమి విస్తీర్ణం, రికార్డుల వివరాలు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగావ్యవహరించాలని మనోహర్ సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఏఓ శ్రీనివాసులు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన

మియ్యపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు

బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు


చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 24



పితృవియోగంతో బాధలో ఉన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని మియ్యపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. ఈ సందర్భంగా సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీ.శే. బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మియ్యపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీరం లక్ష్మారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. “లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం” బీరం లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న వారందరికీ తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మియ్యపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, శివశంకర్, పెద్ద బీరయ్య, పవన్ కుమార్, గనుకొండ రాజు, క్యాతూరు భాస్కర్, శివ, జీవన్ రెడ్డి, శంకర్, రాము, మియాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ అడాపల గోపాల్ రెడ్డికి ఘన సన్మానం

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 24):



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మార్కెట్ నూతన కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అడాపల గోపాల్ రెడ్డిని గురువారం పలువురు నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రైతులకు అండదండగా ఉంటూ వారి సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేసి, మార్కెట్ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలనిఆకాంక్షించారుస్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆదేశాల మేరకు నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అడపాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల మేలు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాత్కుల శ్రీశైలం, అంబేద్కర్ సంఘం రాష్ట్ర సహయకార్యదర్శి జక్క బాలకిష్టయ్య,, రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు విజయ్ మోహన్, గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు చెవ్వ పాండు, ఫ్రీడమ్ ఫైటర్ టీజేఏసీ శ్రీనివాస్, టీపీఫ్ నేత నగేష్ పాల్గొని నూతన చైర్మన్‌కు అభినందనలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24, (మీడియా టుడే ప్రతినిధి)

ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏబీవీ పురం నివాసి శ్రీమతి లక్ష్మి, భర్త కిషోర్కు రూ.43,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, మస్తాన్ రెడ్డి, రంగమోహన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల,రామన్నపేటలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 24:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్-1 ఉ 2 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యాపకులు,అధ్యాపకేతరులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజం పట్ల బాధ్యత, సేవాభావం అలవర్చుకోవడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందడానికి ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం కళాశాల సిబ్బంది సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఎన్ఎస్ఎస్ చరిత్ర,సామాజిక సేవ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, యువత సమాజ అభివృద్ధికై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ చైర్మన్ జగదీష్, ప్రసునదేవి,మాల వెంకట్ రెడ్డి,పున్నా రావు మందడి వెంక రెడ్డి,కిరణ్ కుమార్, కవిత,నిర్మల,రాజేశ్వరి, నరసింహారావు,నగేష్, శ్రీకాంత్, ఉపేందర్ రావు, కరుణ,ఉమారాణి, పరిసరం శ్రవణ్,నాగమణి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అశోక్ కుమార్,అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మాజీ సర్పంచ్



నారాయణఖేడ్: పారిశుద్ధ్య కార్మికుడు విధులకు హాజరుకాకపోవడంతో గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మాజీ సర్పంచ్ స్వయంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా మారి సేవలందించారు. ఈ ఘటన నారాయణఖేడ్ మండల పరిధిలోని చాప్ట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో మాజీ సర్పంచ్ గంగయ్య స్వామి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో బాధ్యత తీసుకుని సేవ చేయడం పట్ల గ్రామస్తులు ఆయనను అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులు విధులకు రాకపోయినా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్వయంగా రంగంలోకి దిగి సేవ చేయడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు కొనియాడారు.

ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 60 సీట్లు ఖాళీ

వరంగల్ /నర్సంపేట, సెప్టెంబర్ 24, మీడియా టుడే:


వరంగల్ జిల్లా నర్సంపేటలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఈనెల 26 వరకు కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించబడుతున్నది. ఈ ప్రవేశాల్లో ఎంపీసీ విభాగంలో 30 సీట్లు, బైపీసీ విభాగంలో 30 సీట్లు అందుబాటులో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సంగీత్ సాగర్ తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేశాల సమయంలో విద్యార్థులు ఎస్ఎస్సి మెమో, టీసీ, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, నివాస ధృవీకరణ పత్రం తదితర అవసరమైన ధృవపత్రాలను వెంట తీసుకురావాలన్నారు.
నారాయణపేట జిల్లా,

పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు కల్పించాలి

గుండుమల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను

ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నారాయణపేట, సెప్టెంబర్ 24, మీడియా టుడే ప్రతినిధి:



గుండుమల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం చేస్తున్న బాలికల వద్దకు వెళ్లి భోజనం నాణ్యత, రుచిగా ఉందా లేదా, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల విద్యాభ్యాసంపై కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాలలో కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయా, వాటిపై ఎలాంటి శిక్షణ పొందుతున్నారు, డ్రాయింగ్‌తో పాటు ఇతర అంశాల్లో ఏమేమి నేర్చుకుంటున్నారు, ఫిజిక్స్ తదితర సబ్జెక్టుల బోధన ఎలా జరుగుతోందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ప్రహరీ గోడ అక్కడక్కడా కూలిపోవడంతో బయటి నుంచి పశువులు, ఇతర జంతువులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయించాలని ఆదేశించారు.అనంతరం అదే పాఠశాల ఆవరణలోని జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాశాలలో ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సెకండ్ ఇయర్ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. సెకండ్ ఇయర్ పూర్తయిన అనంతరం ఉన్నత విద్యలో ఏ కోర్సులు చదవాలనుకుంటున్నారు, భవిష్యత్‌లో ఏ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారు అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.రోడ్డు విస్తరణలో భాగంగా ప్రాథమిక పాఠశాలకు చెందిన మరుగుదొడ్లు తొలగిపోయాయని, విద్యార్థుల సౌకర్యార్థం కొత్త మరుగుదొడ్లు నిర్మించాలని ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ రెండు రోజుల్లో పంచాయతీరాజ్ ఈఈని పంపించి పరిస్థితిని పరిశీలింపజేస్తానని తెలిపారు. కొత్త మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఫైల్ రూపొందించాలని సూచించారు. ప్రతిపాదనలు సిద్ధమైన అనంతరం కడ నిధులతో కొత్త మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

హనుమకొండకు బస్సు సర్వీసులు మంజూరు చేయాలని ఆర్టీసీ ఆర్ఎంకు వినతి

వరంగల్/ నర్సంపేట, సెప్టెంబర్ 24, మీడియా టుడే :



నర్సంపేట మున్సిపాలిటీ 16వ వార్డుకు చెందిన మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్శ నాయక్ తండా, నారాయణ తండా, తిమ్మంపేట, లక్నెపల్లి మీదుగా హనుమకొండకు రోజుకు రెండు ఆర్టీసీ బస్సు సర్వీసులు మంజూరు చేయాలని కోరుతూ 16వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ గురువారం హనుమకొండలోని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నవీన్ నాయక్ మాట్లాడుతూ, ఆయా గ్రామాలు, తండాల ప్రజలు హనుమకొండకు రాకపోకలు సాగించేందుకు సరైన ప్రజా రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధానంగా విద్యార్థులు, కూలీలు, ఉద్యోగులు, వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు నిత్యం హనుమకొండకు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్శ నాయక్ తండా, నారాయణ తండా, తిమ్మంపేట, లక్నెపల్లి మీదుగా హనుమకొండకు రోజుకు రెండు ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ బస్సు సర్వీసులు అందుబాటులోకి వస్తే ఆయా ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

చిన్నారుల విద్యాభ్యాసానికి ప్రీ ప్రైమరీ దశ ఎంతో కీలకం

ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 24): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రీ ప్రైమరీ తరగతులను తరగతి గదుల్లో విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానం, విద్యార్థుల హాజరు, వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించిన, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల విద్యాభ్యాసానికి ప్రీ ప్రైమరీ దశ ఎంతో కీలకమని, ఈ దశలోనే విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, భాషా పరిజ్ఞానం, సంఖ్యా జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందేలా బోధనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆటలు, కథలు, పాటలు, చిత్రాలు, వివిధ విద్యా కార్యకలాపాల ద్వారా చిన్నారులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన అందించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి విద్యార్థి విద్యా సామర్థ్యాన్ని నిరంతరం పరిశీలిస్తూ, వెనుకబడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చిన్నారులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని అన్నారు.ప్రీ ప్రైమరీ తరగతులకు హాజరవుతున్న చిన్నారులకు అవసరమైన ఫర్నిచర్, తాగునీరు, పరిశుభ్రమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, ఆటలు మరియు అభ్యసనకు అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్నారుల వయస్సు, అభ్యసన స్థాయికి అనుగుణంగా తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల సామర్థ్యాలను బలోపేతం చేయడం ద్వారా తదుపరి తరగతుల్లో వారు మెరుగైన విద్యా ప్రగతిని సాధించేలా పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, ఈడబ్ల్యూడీసీ ఈఈ రామచందర్, ఇంజనీరింగ్ అధికారులు, వంగూరు తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో శారద, మండల విద్యాధికారి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 24 న్యూస్ : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తనకు అప్పగించిన బాధ్యతల నేపథ్యంలో పార్టీ పెద్దలను కలిసి వారి ఆశీస్సులు, సూచనలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్‌పర్సన్, మాజీ ఎంపీ శ్రీ మధుయాష్కి గౌడ్ను, అలాగే ఎంపీలు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డా. మల్లు రవిలను పారిజాత నర్సింహారెడ్డి వేర్వేరుగా కలిసి మర్యాదపూర్వకంగా మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా తనను నియమించడంలో సహకరించినందుకు ఆయా నాయకులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాయకులు సూచించినట్లు తెలిపారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచుతూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.డీసీసీ అధ్యక్షురాలిగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. పార్టీ సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలపడేలా కృషి చేస్తానని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. నూతన డీసీసీ అధ్యక్షురాలికి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

జన్మదిన వేడుకల పేరిట డబ్బు వృథా చేయొద్దు

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

జంగపల్లి హైస్కూల్ విద్యార్థులకు సర్పంచ్ దంపతుల ప్లేట్ల పంపిణీ



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :
మీడియా టుడే , సెప్టెంబర్ 24 :

జన్మదిన వేడుకల పేరుతో డబ్బును ఆర్భాటంగా ఖర్చు చేయకుండా సమాజానికి, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలకు వెచ్చించాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామ సర్పంచ్ తాడూరి కరుణశ్రీ--రమణారెడ్డి దంపతుల కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు , గ్లాసుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ కుమార్తె జన్మదినం సందర్భంగా సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు అందించడం అభినందనీయమన్నారు. జన్మదిన వేడుకల పేరుతో తల్లిదండ్రులు ఆర్భాటాలకు వెళ్లి అధికంగా డబ్బు ఖర్చు చేస్తున్నారని, ఆ మొత్తాన్ని విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించేందుకు లేదా ఇతర సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తే మరింత సార్థకత ఉంటుందని అన్నారు. పిల్లలు కూడా తమ పుట్టినరోజు సందర్భంగా తోటి విద్యార్థులకు పుస్తకాలను కానుకగా అందించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.

ఫోన్లకు దూరంగా.. చదువుపై దృష్టి

విద్యార్థులు సెల్‌ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి చదువుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులపై టీవీలు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర సామాజిక మాధ్యమాల ప్రభావం అధికంగా ఉందన్నారు. వాటికి దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఇచ్చే హోంవర్క్‌ను ఇంటికి వెళ్లిన తర్వాత పూర్తి చేయడంతో పాటు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతిరోజూ వార్తాపత్రికలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు.

మంచి విద్యాసంస్థల ఏర్పాటే లక్ష్యం

మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో నాణ్యమైన విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. ఇప్పటికే తిమ్మాపూర్ మండలంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, బెజ్జంకి మండలంలో అగ్రికల్చర్ కాలేజీ, మోడల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేసినట్లు చెప్పారు. ఈ ప్రయత్నాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిని ఉన్నత స్థాయిలో చూడాలన్నదే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.

త్వరలో గుండ్లపల్లి--పొత్తూరు రోడ్డు పూర్తి

గుండ్లపల్లి--పొత్తూరు మార్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్డు పనులు పూర్తయ్యేలా నిరంతరం ప్రయత్నిస్తున్నానని చెప్పారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో పనులు ముందుకు సాగడంలో జాప్యం జరుగుతోందన్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరించి రోడ్డు పనులను పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తయిన రహదారిని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇప్ప నరేంద్రచారి, ఎంపీడీవో సురేందర్, మండల విద్యాధికారి రామయ్య, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కట్కం తిరుపతి,పార్టీ నాయకులు కొమ్మర రవీందర్‌రెడ్డి, మాతంగి అనిల్, వర్కోలు వెంకట్, ప్రభాకర్ జయ రాజేశ్వరి రాపోలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 24): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు.గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని వంగూరు, పోల్కంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ సభ్యు లు , సబ్ కలెక్టర్ సలోని చాబ్రా లతో కలిసి, పాఠశాలలో నిర్మానులకు సంబంధించిన ప్రభుత్వం ఆమోదించిన మ్యాపులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు. ప్రస్తుత నిర్మాణాలు మ్యాపులకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అన్నయ అంశాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో వినియోగిస్తున్న మెటీరియల్ నాణ్యతతో పాటు, పనుల్లో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మ్యాప్, డిజైన్, నిర్మాణ ప్రణాళిక ప్రకారమే పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. నిర్మాణ సామగ్రి నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, ప్రతి నిర్మాణ దశలో నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తదుపరి పనులను చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల పురోగతిపై పాఠశాలల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడమే తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. పాఠశాల భవనాలు ఆకర్షణీయంగా ఉండటంతో పాటు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూరేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాలల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేగంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ఆమోదించిన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

వాటర్ ప్లాంట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్, సెప్టెంబర్ 24: బాలవికాస సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు వాటర్ ప్లాంట్లను సందర్శించి పరిశీలించారు. గిర్నీబాయి, రాజ్యా తండా, పీజీ తండా తదితర గ్రామాల్లోని ప్లాంట్ల పనితీరు, నిర్వహణ, రికార్డులు, ప్రజలకు తాగునీటి సరఫరా విధానాన్ని పరిశీలించారు. యంత్ర పరికరాల లోపాలతో పనిచేయని ప్లాంట్లను గుర్తించి, వాటికి త్వరితగతిన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. పలు రాష్ట్రాల్లో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నట్లు కేడం లింగమూర్తి తెలిపారు. అవసరమైన గ్రామాల్లో కొత్త వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. హుస్నాబాద్‌లో బాలవికాస ఆధ్వర్యంలో ఇప్పటికే ఒక వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నామని, త్వరలో మరో రెండు ప్లాంట్లను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో బాలవికాస సంస్థ చీఫ్ మేనేజర్ ఫ్రాన్సిస్ రెడ్డి, మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, జోనల్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, యాకూబ్‌రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ నరేష్, ఫీల్డ్ కోఆర్డినేటర్ మల్లారావు, సంస్థ ప్రతినిధులు, సభ్యులు, గ్రామాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు గణపతి లడ్డూకు భారీ డిమాండ్

60,116 రూ.లకు స్వీకరించిన జంగం సుధాకర్

గజ్వేల్ సెప్టెంబర్ 24మీడియా టూ డే



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డూ వేలం పాట బుధవారం రాత్రి అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ వేలం పాటలో కాలనీకి చెందిన ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీ పడ్డారు.చివరికి తీవ్ర పోటీ మధ్య హౌసింగ్ బోర్డు నివాసి ప్రముఖ వ్యాపారవేత్త జంగం సుధాకర్ 60,116 (అరవై వేల ఒక వంద 16 రూపాయలు) పలికి స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా జంగం సుధాకర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతోనే తనకు ఈ లడ్డూ దక్కిందని ఈ ప్రసాదం వల్ల తమ కుటుంబానికి కాలనీ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.లడ్డూ వేలం ద్వారా వచ్చిన ఈ నగదును ఆలయ కమిటీ వారు తదుపరి సేవా కార్యక్రమాలకు, ఉత్సవ నిర్వహణకు ఉపయోగించనున్నారు. లడ్డూను దక్కించుకున్న సుధాకర్‌ను కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.తిరుపతిరెడ్డి.ప్రధాన కార్యదర్శి.మైపాల్ రెడ్డి కాలనీ పెద్దలు తోకల జయసింహారెడ్డి. సోమేశ్వర్ రెడ్డి మహబూబ్ రెడ్డి సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, శ్రీనివాస్ రాజ నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పేర్ల యాదగిరి, ఎం. మధుసూదన్ రావు, పి. రమేష్,భాస్కర్ రావు, నంగునూరి విజయ్, బొడ్డు రమేష్, హౌసింగ్ బోర్డ్ కాలనీ ఇంటి యజమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇంద్ర పాలనగరంను సందర్శించిన
డిగ్రీ కళాశాల యువ టూరిజం క్లబ్

గత వైభవాన్ని గుర్తు చేస్తున్న ఇంద్రపాలనగరంను పురావస్తు శాఖ ఈ ప్రాంతాన్ని గుర్తించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 24:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ప్రాచీన సామ్రాజ్య రాజధానియైన ఇంద్రపాల నగరమును సందర్శించారు.క్రీస్తు శకం నాలుగవ శతాబ్ది కాలంలో ఎంతో వైభవంగా వెలుగొందిన ఇంద్రపాల నగర ప్రాంతం గత వైభవాన్ని ఒకసారి నెమరు వేసుకొని అప్పటి చారిత్రక కట్టడాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త,తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోనే కాక భారతదేశ వ్యాప్తంగా ఉన్న అనేక చారిత్రక కట్టడాలను,సుప్రసిద్ధ ప్రదేశాలను విద్యార్థులు సందర్శించడమే కాకుండా వాటి పట్ల అవగాహన పెంపొందించుకొని,గత పాలకుల వైభవాన్ని, పరిపాలనా విధానాన్ని, ప్రజల సంస్కృతిని, భౌగోళిక స్థితిగతులను అధ్యయనం చేసుకోవలసిన అవసరం ఉందని అన్నారు.యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.కిషన్ మాట్లాడుతూ చారిత్రక కట్టడాలను,సుప్రసిద్ధ ప్రదేశాలను మరింత అభివృద్ధి చేసి భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, విష్ణుకుండినుల రాజధానియైన ఇంద్రపాలనగరంలోని శిథిలమైన కట్టడాలు గత వైభవాన్ని గుర్తు చేస్తున్నాయని,పురావస్తు శాఖ ఈ ప్రాంతాన్ని గుర్తించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి. కరుణాకర్,అధ్యాపకులు అమర్,నరేష్,రాంబాబు, కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన

వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ మను చౌదరి



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 24 గబ్బిలాల పేటలో అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించేందుకు గాను స్థలాన్ని పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి. గురువారం కాప్రా మండలంలోని గబ్బిలాల పేటలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలు లోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. అధార్ లేని పిల్లలకు ఆధార్ క్యాంప్ నిర్వహించి ఆధార్ అందించాలని కాప్రా తహసీల్దారును ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం నూతన భవనాన్ని నిర్మించేందుకు స్థల సేకరణ నిమిత్తం స్థల వివరాలను తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. గబ్బిలాల పేటలోని సర్వే నంబర్లు 285, 299, 300, 185 లలో అందుబాటులో ఉన్న స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సర్వే నంబర్లలో ఏమైనా భూ సమస్యలు, కోర్టు కేసులు ఉన్నాయా అనే వివరాలను నివేదిక పంపాలని తహసీల్దారుకు సూచించారు. స్థానికులు 300 లేదా 185 సర్వే నంబర్లలలో నిర్మిస్తే అందరికి అందుబాటులో ఉంటుందని కోరగా, పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ వారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాడానికి ముందుగానే అనుమతించడం జరిగిందని వివరించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, కాప్రా మండల తహసీల్దార్ మతిన్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మౌలాలి హనుమాన్ నగర్ శివాజీ యూత్ అసోసియేషన్ మదనబోయిన సతీష్ ఆధ్వర్యంలో గణనాథుని నిమజ్జన ఊరేగింపు



నూతి విజయకుమార్,సెప్టెంబర్24, (మీడియా టుడే)

మౌలాలి హనుమాన్ నగర్ శివాజీ యువజన సంఘం మదనబోయిన సతీష్ ఆధ్వర్యంలో గణనాథునికి పదవ రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, బుధవారం స్వామివారి నిమజ్జన ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.10వ రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నామస్మరణలు, మహిళలు, పిల్లలు,పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణనాథుని దర్శించుకునేందుకు భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించామని, భక్తుల సహకారంతో నిమజ్జన కార్యక్రమానికి కె. పోచయ్య, సాయి రెడ్డి, బి.వెంకన్న, జి.శేఖర్ ముదిరాజ్, ఎం. శామ్ కుమార్, కె. రాకేష్ కుమార్, నర్సింహా రెడ్డి చెరిత్ రెడ్డి, ఏశ్వంత్ ఎం. గగన్, ఎం. కుషాల్ ,శివ రెడ్డి,బి. హనీష్, బి.మనిషి, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా.. జై బోలో గణేష్ మహారాజ్! .

సమ్మె బాటలో ప్రభుత్వ రంగ బ్యాంకులు

సూర్యాపేట, సెప్టెంబర్ 24. మీడియా టుడే :

బ్యాంక్ యూనియన్లు భారత ప్రభుత్వం ఆర్థిక శాఖతో జరిపిన చర్చలు విఫలమైనందున 28-09-2026 నుండి 30-09-2026 వరకు అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు సమ్మెలో పాల్గొన్నాయి. ఈ సమయంలో ఆన్లైన్ బ్యాంకింగ్, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ సేవలు మినహా ఇతర బ్యాంకింగ్ సేవలు పని చేయవు కావున ఈ విషయాన్ని ప్రజలు గమనించి తదనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు

హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేటర్ గోకుల్‌పై చర్యలు తీసుకోవాలి

శాట్స్ ఎండీకి కయాకింగ్ అండ్ కెనోయింగ్ అసోసియేషన్ ఫిర్యాదు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 24

హైదరాబాద్,హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేటర్, హైదరాబాద్ జిల్లా యువజన క్రీడల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఏ.ఎన్.కె. గోకుల్ అమానుష వైఖరి, పరిపాలనా లోపాలు మరియు నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ కయాకింగ్ డ కెనోయింగ్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రుద్రవరం సునీల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) మేనేజింగ్ డైరెక్టర్ సోని బాల దేవిని గురువారం కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ హైదరాబాద్, కాచిగూడలో మీడియాతో మాట్లాడుతూ... గతంలో కూడా క్రీడా పరిపాలనకు సంబంధించి గోకుల్‌పై సస్పెన్షన్, క్రమశిక్షణా చర్యలు తీసుకున్న దాఖలాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడాకారు లు, అసోసియేషన్ సభ్యుల సమక్షం లోనే అసభ్యకర, అభ్యంతరకర పదజాలంతో దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ఒకటి, రెండు ఎడిషన్ల 'సీఎం కప్' రెజ్లింగ్ టోర్నమెంట్‌లో ఆయన తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలు, వివాదాస్పద తీర్పులతో పాటు గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన పరిపాలనా బాధ్య తలపై కూడా తీవ్ర ఆరోపణలు ఉన్నట్లు గుర్తుచేశారు. తాజాగా సెప్టెంబర్ 18న జరిగిన 8వ 'ఖేలో ఇండియా' సెలెక్షన్స్‌లో కయాకింగ్, కెనోయింగ్ కోచ్‌ల పట్ల ఆయన అత్యంత దూకుడుగా, దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. పోటీల్లో కూడా వాటర్ స్పోర్ట్స్ క్రీడలకు సరైన ఏర్పాట్లు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. సాధారణ శిక్షణ సమయంలో అడ్డంకులు సృష్టించడమే కాకుండా, తెలంగాణ పోలీస్ జట్టు శిక్షణకు సైతం అవసరమైన సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు.ా హైదరాబాద్ డీవైఎస్ఓ, ట్యాంక్‌బండ్ వాటర్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేట ర్, రెజ్లింగ్ ఇన్‌ఛార్జ్‌గా ఒకే అధికారికి మూడు కీలక బాధ్యతలు అప్పగించడంతో ఆయన ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. క్రీడాకారులు, కోచ్‌ల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయనపై నిష్పాక్షిక విచారణ జరిపి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, ఆ బాధ్యతల నుంచి ఆయనను తప్పించి అర్హులైన ఇతర అధికారులకు అప్పగించాలని అసోసియేషన్ తరపున శాట్స్ ఎండీని ఆయన కోరారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా

విద్యుత్ సరఫరా, సాగునీటి విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 (మీడియా టుడే):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూచనతో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద ధర్నా నిర్వహించారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ రెండు పంటలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ధర్నా అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. భారీగా పోలీసు బలగాలను మోహరించి బారికేడ్లు ఏర్పాటు చేసి బీఆర్ఎస్ శ్రేణులను ఎక్కడికక్కడ నిలువరించారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్లాంటు లోపలికి వెళ్లి సిఈ ని కలిసి ఎంత ఉత్పత్తి అవుతుందనీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ రైతులకు సరిపడా విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తే, చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు సరఫరా చేయకుండా అమ్ముకొని విద్యుత్ ఉత్పాదనలో ఆటంకం కల్పిస్తున్నారని వాపోయారు. రైతులకు సాగు సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, రెండు పంటలకు అవసరమైన సాగునీటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి కోటిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, హైళ్ళ శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, తిప్పన విజయసింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు పిల్లుట్ల రఘు, నరసింహ రెడ్డి, ఇస్లావాత్ రామచందర్ నాయక్, పల్లె రవి, చింతల వెంకటేశ్వరారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, మందడి సైది రెడ్డి, ఎండి.యాసుఫ్, బైరం సంపత్, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, వీరకోటి రెడ్డి, అంగోతు హతిరాం నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, బాలాజీ నాయక్, కుర్ర శ్రీను, ఎండి.ఇలియాస్ ఖాన్, చౌగాని బిక్షం గౌడ్, వేలిచేటి రామకృష్ణ, మరేడ్డి, బండి వెంకటేశ్వర్లు, సోము సైది రెడ్డి, బాల సత్యనరయన, రాయికింది సైదులు, కొనకంచి సత్యనారాయణ, వింజం శ్రీధర్, బారేద్ది అశోక్ రెడ్డి, పాశం నరసింహ రెడ్డి, లావుడి సుధాకర్ నాయక్, సంతోష్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, రామావత్ వినోద్ నాయక్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పెద్దపంగా సైదులు, చలికంటి యాదగిరి, నంద్యాల శ్రీరాంరెడ్డి, ఒగ్గు జానయ్య, గుగులోతు వీరబాబు, యర్రమల్ల దినేష్, ఎండి.షోయబ్, కొండరావు బ్రదర్స్, రఫీ, బైరం గోపి, భూక్యా రాంబాబు, కొనకంచి శేఖర్, మాతంగి రవి, అనిల్ నాయక్, పునాటి లక్ష్మి నారాయణ, పాచు నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, లావూరి శ్రీను, ధనావత్ శ్రీను నాయక్, గడ్డం వెంకన్న, బాల శంకర్ నాయక్, మాలోతు కిషన్ నాయక్, మస్తాన్ నాయక్, షైక్ మస్తాన్, కోట్యా నాయక్, మారుతి వెంకట్ రెడ్డి, పలసాని రాంరెడ్డి, కందుల నాగిరెడ్డి, హనిమి రెడ్డి, వంకుదోత రావినదర్ నాయక్, టక్కు రమేష్ నాయక్, మాలవాత్ రవీందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫణిగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాదాయ భూముల ఆక్రమణ



సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 24. మీడియా టుడే :

హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయ దేవుడిమాన్యం భూముల విషయంలో జరుగుతున్న పరిణామాలపై హుజూర్‌నగర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. సుమారు నాలుగు తరాలుగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలను పక్కనపెట్టి, ఇతర వ్యక్తులకు భూములపై హక్కులు కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, బాధితులు తమ ఆవేదనను బీజేపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ దేవుడి మాన్యం భూములను కాపాడాల్సిన బాధ్యత దేవాదాయ శాఖ మరియు ప్రభుత్వ యంత్రాంగం పై ఉందన్నారు. బాధిత కుటుంబాలకు అన్యాయం జరిగేలా ఎలాంటి చర్యలు చేపట్టినా బీజేపీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ మొత్తం అధికార పార్టీ నేతల కనుసన్నల్లో జరుగుతుందని ఆరోపించారు. అలాగే అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గకుండా, భూముల పూర్వ చరిత్ర, రికార్డులు, సాగు హక్కులు మరియు శిస్తు వివరాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని తమ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తెలియజేస్తామని వారి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వారి తరపున బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, దేవాదాయ భూముల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని ప్రజాస్వామ్య మార్గాల్లో పోరాడుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తో పాటు బిజెపి జిల్లా నాయకులు బెల్లంకొండ నరేష్, సోమగాని ప్రదీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి కంటు నాగరాజు, దళితమోర్చ నాయకులు మేళ్ళచెరువు లక్ష్మణ్, నాయకులు కొప్పెర సాయిరాం, పంగ రమేష్ మరియు బాధిత రైతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి 325 సర్వేలో రైతుల ఆగ్రహజ్వాల - ఉద్రిక్తత

నోటీసులు తిరస్కరించి అధికారులను వెనక్కి పంపిన రైతులు - హద్దులు తేల్చకుంటే సర్వే అడ్డుకుంటామని హెచ్చరిక

పట్టా భూములకు హద్దులు చూపకుండా సర్వే ఎలా చేస్తారు? - ప్రశ్నిస్తున్న శివారు వెంకటాపూర్ రైతులు



మర్కూక్ సెప్టెంబర్ 24మీడియా టూ డే

మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామం సర్వే నంబర్ 325లో విలీనమైన శివారు వెంకటాపూర్ పట్టా భూముల వివాదం రోజురోజుకూ ముదురుతోంది. బుధవారం రైతుల ఆగ్రహంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.గురువారం రోజు 35, 41,47,48,85,86,88, 89,100,101,162సర్వే నంబర్లకు చెందిన రైతులకు నోటీసులు జారీ చేసేందుకు రెవెన్యూ అధికారులు శివారు వెంకటాపూర్ గ్రామానికి వచ్చారు.అయితే అప్పటికే ఆగ్రహంతో ఉన్న రైతులు అధికారులను అడ్డుకున్నారు.గత కొంతకాలంగా తమ పట్టా భూముల హద్దుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా హద్దులు తేల్చకుండా నోటీసులు ఎలా ఇస్తారని రైతులు అధికారులను నిలదీశారు. తమకు ధరణి పాస్ పుస్తకాలు ఇందిరమ్మ పట్టాలు ఉన్నా కూడా తమ భూములను 325 సర్వే నంబర్ లో కలిపి కొలుస్తున్నారని ఇది తమకు తీవ్ర అన్యాయమని వాపోయారు.తమ సమస్యను పరిష్కరించకుండా నోటీసులు ఇస్తే తీసుకోబోమని స్పష్టం చేస్తూ నోటీసులు తీసుకునేందుకు రైతులు నిరాకరించారు. దీంతో రైతుల డిమాండ్ తో చేసేది లేక అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దశాబ్దాలుగా మేము సాగు చేసుకుంటున్న భూములకు హద్దులు చూపకుండా సర్వే చేయడం సరికాదు.మా పట్టా భూముల హద్దులు తేల్చకపోతే సమగ్ర భూ సర్వేను పూర్తిగా అడ్డుకుంటాం అని తెగేసి చెప్పారు.అధికారుల తీరు వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని తమ భూములకు భద్రత లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తమ పట్టా భూములకు హద్దులు నిర్ధారించి న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

హలో ముదిరాజ్ చలో రాజన్న సిరిసిల్ల

జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్



భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 24

గణపురంసెప్టెంబర్ 26 శనివారం రోజు న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిసి - ఏ సాధనే లక్ష్యంగా తలపెట్టిన సింహగర్జన ముదిరాజ్ భారీబహిరంగ సభను విజవంతం చెయ్యాలి అని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు ముదిరాజుల ముఖ్య డిమాండ్ బి సి- ఎ సాధన ఎన్నికల మేనిపెస్టో హామీ కామారెడ్డి బహిరంగ సభలో ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లకు ఇచ్చిన హామీ బి సి డి నుండి బి సి ఎ లోకి వెంటనే అమలు చెయ్యాలి.. మూడు సంపత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఆ హామీ ప్రస్తావన రాకపోవడంపట్ల ఆగ్రహంతో రాష్టంమంతట ముదిరాజ్ బిసి -ఎ సాధన పోరాట సభలు నిర్వహించడం జరుగుతుంది అని వారు తెలిపారు ఈ సభకు మన జిల్లా నుండి వందలాదిగా యువత నాయకులు కదలిపోవాలని పిలుపునిచ్చారు..బిసి -ఎ మన హక్కు - సామజిక న్యాయం మన లక్ష్యం మనమేంతో మనకంత అనే నినాదాన్ని మన బలం మన గళం మన బలగం మన చైతన్యం ఆ సభ ద్వారా నిరూపించాలని రిజర్వేషన్ ద్వారా మన పిల్లల భవిష్యత్తు విద్య ఉద్యోగ ఉపాధి సామాజిక రంగాలలో వారికీ ఆర్థిక రాజకీయ రంగాలలో మనకు ఎంతో దోహదపడుతుందని ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

డిసిసి కార్యవర్గ, మండల పార్టీ కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిది (సెప్టెంబర్ 24):



అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డిసిసి కార్యవర్గ సభ్యులు పట్టణ అధ్యక్షులతో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని,ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండల, పట్టణ అధ్యక్షులు ప్రజలకు అందుబాటులో ఉండాలని,కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని,పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పిస్తాం అని అన్నారు.సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు.

ఘనంగా శ్రీనివాస్ రావు పుట్టినరోజు వేడుకలు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 24:



మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు మియాపూర్‌లోని హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్న తో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ కేక్ కట్ చేసి శ్రీనివాస్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి యాదవ్ శ్రీను అన్నకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా సేవలో మరింతగా ఎదిగి రాజకీయ రంగంలో మంచి ఉన్నత పదవిని అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్న, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల భాస్కర్ రావు , సుబ్బరాజు , మల్లారెడ్డి , మరియు అల్ డివిజన్ సీనియర్ నాయకులూ, కార్యకర్తలు పాల్గొని గోపరాజు శ్రీనివాస్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంత్ నగర్ గణనాథ మండపంలో మహా అన్నసమారాధన

చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 2500 మందికి అన్న ప్రసాద వితరణ...

శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 24



శేరిలింగంపల్లి ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 2500 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చింతకింది గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలోనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించానని అన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్ గణనాథ మండపాల వద్ద వెయ్యి మంది చొప్పున ఇప్పటికే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్సాహంగా పూర్తి చేశామన్నారు. ప్రశాంత్ నగర్ కాలనీ గణనాథ మండపం వద్ద 2500 మందికి పైగా అన్న ప్రసాద వితరణకు అవకాశం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పరిసర కాలనీల ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 24, 2026



జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూముల రీ సర్వే ప్రక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన రీ సర్వే వివరాలు, పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 16 సర్వే యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, 16 ప్రత్యేక బృందాల ద్వారా సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి సర్వే బృందంలోని సిబ్బంది సమన్వయంతో, నిర్దేశిత విధానాలను పాటిస్తూ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. భూమి యజమాని, సరిహద్దు భూముల రైతుల సమక్షంలో సర్వే నిర్వహించి, ఎటువంటి వివాదాలకు తావులేకుండా ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే నిర్వహించే తేదీ, సమయానికి సంబంధించిన సమాచారాన్ని ముందుగానే సంబంధిత రైతులకు తెలియజేయాలని సూచించారు. అలాగే, గ్రామాల వారీగా సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయడంతో పాటు ఖచ్చితమైన మ్యాపులను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తూ, నిర్దేశిత లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏ.డీ. ల్యాండ్ సర్వే రికార్డ్స్ విఠల్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి లడ్డూకు రూ.17.01 లక్షలు

ఆరేళ్లుగా వేలంలో పాల్గొంటున్న మాచాపూర్ భక్తుడు సంగమేశ్వర్

నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పంచగామ గ్రామంలోని పంచలింగేశ్వర దేవస్థానంలో కొలువుదీరిన గణనాథుడి లడ్డూ వేలంపాటలో రికార్డు ధర పలికింది. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి తాలూకా మాచాపూర్ గ్రామానికి చెందిన రంగ సంగమేశ్వర్ అనే భక్తుడు రూ. 17 లక్షల ఒక రూపాయికి లడ్డూను దక్కించుకున్నారు. గత ఆరేళ్లుగా గణనాథుడి లడ్డూ వేలంలో పాల్గొంటున్న సంగమేశ్వర్ వరుసగా లడ్డూను దక్కించుకుంటున్నారు. మొదటి ఏడాది రూ. 50 వేలకు, రెండోసారి రూ. 80 వేలకు, మూడోసారి రూ. 1.50 లక్షలకు, నాలుగోసారి రూ. 4.26 లక్షలకు, ఐదో ఏడాది రూ. 2.21 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది ఏకంగా రూ. 17.01 లక్షలు వెచ్చించి లడ్డూను సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ.. గణనాథుడి లడ్డూను తీసుకున్నప్పటి నుంచి తన వ్యవసాయంతో పాటు వ్యాపారంలో కూడా కలిసివస్తోందని తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఏడాది లడ్డూ వేలంలో పాల్గొంటున్నానని చెప్పారు. భారీ మొత్తానికి లడ్డూను దక్కించుకోవడంతో భక్తులు అభినందనలు తెలిపారు.

ఈ నెల 30న సీఎం చేతుల మీదుగా కలెక్టరేట్ ప్రారంభోత్సవం

మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, సెప్టెంబర్ 24 :

కరీంనగర్ జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ఈనెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పండుగ వాతావరణంలో ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారంతో పాటు కార్యాలయ భవనాన్ని సుందరంగా అలంకరించాలని, స్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు.కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా భవనం పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ప్రధాన ద్వారం, కలెక్టర్ కార్యాలయం, ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలతో పాటు ఇతర ముఖ్య ప్రాంగణాలను సుందరంగా అలంకరించాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.



తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ప్రాంగణం పరిశీలన:

సమీక్ష అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఏర్పాటు చేస్తున్న ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కూడా చర్చించారు. కలెక్టర్ నూతన ఛాంబర్, సమావేశ మందిరంతో పాటు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక కోసం నూతనంగా నిర్మించిన హెలిప్యాడ్‌ను కూడా మంత్రి పరిశీలించారు. హెలిప్యాడ్‌కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో చేరుకున్న తర్వాత కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం నూతన కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రాయిచేడ్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను
నాణ్యతా ప్రమాణాలతో పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 24):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం రాయిచేడ్ గ్రామంలో అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి, పాఠశాల నిర్మాణానికి చేపట్టాల్సిన పనులు, ప్రస్తుత పనుల పురోగతి, నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలతో పాటు వాతావరణం కల్పించే విధంగా పాఠశాల నిర్మాణాన్ని చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తరగతి గదులు, విద్యార్థుల వసతి, భోజన సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, క్రీడా సౌకర్యాలు తదితర అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ ను ఎంతో అభివృద్ధి చేశాను : మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 24

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తవడంతో, ఉమా సఫైర్ హైట్స్‌కు చెందిన ఓ కాలనీ వాసి అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలుపుతూ వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయడాన్ని పురస్కరించుకుని కొందరు కాలనీ నాయకులు, పార్టీ నాయకులు తనపై వేధింపులకు పాల్పడుతున్నారంటూ ప్రసన్న కుమారి ఆవేదన వ్యక్తం చేసినట్లు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.అలాంటి వారిని మేము తలుచుకుంటే బయట తిరగనియ్యమని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హెచ్చరించారు.ఒక మహిళ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేసిన వారిని అభినందిస్తే ఆమెను వేధించడం,బెదిరించడం సరైన విధానం కాదని గంగాధర్ రెడ్డి అన్నారు.ఇది చూసిన కొందరు పార్టీ నాయకులమని చెప్పుకునే తమ కార్యకర్తలను గంగాధర్ రెడ్డి పేరు చెప్పవద్దు అంటూ భయపెట్టే ప్రయత్నాలు చేస్తూ మరోసారి ఆయన పేరు చెప్తే కాలనీలో తిరగనివ్వమంటూ సదరు మహిళ ను బెదిరించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజకీయ విభేదాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తం చేయాలని సూచించారు.తాను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే తో కలిసి డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని బస్తీలు, కాలనీలు, ప్రధాన రహదారులు, డ్రైనేజీ, మంచినీరు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.ఇక్కడ స్థానికుడిగా 20 సంవత్సరాల నుండి అప్పటి ఎమ్మెల్యే దివంగత బిక్షపతి యాదవ్ బిజెపి నేత రవి కుమార్ యాదవ్ ల నేతృత్వంలో పనిచేస్తూ స్థానికులకు ఎలాంటి సమస్య లేకుండా చూస్తున్నాము పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి కొనసాగుతుంది అని గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ భేదాలను పక్కనపెట్టి నల్లగండ్ల హుడా కాలనీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు.ప్రజా సమస్యలు, కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని గంగాధర్ రెడ్డి తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి అవసరమైన చోట సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఒక మహిళను వేధిస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజాస్వామ్య విలువలు, మహిళల గౌరవాన్ని కాపాడేలా వ్యవహరించాలని గంగాధర్ రెడ్డి సూచించారు. తప్పుడు ప్రచారం చేస్తూ, బురదజల్లే ప్రయత్నం చేసిన చేసినా, చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఎవరు కూడా ఆధైర్య పడవద్దని, తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. అభివృద్ధి విషయంలో కానీ,తన కార్యకర్తలు,నాయకుల పట్ల నమ్మకంగా ఉంటూ వారికి అండగా నిలబడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, నల్లగండ్ల డివిజన్‌ఐ అధ్యక్షులు కిషన్ గోలి, సీనియర్ నాయకులు లక్ష్మణ్, శేఖర్ , రాకేష్,అనుష్మాన్ మిశ్రా, రంజిత్ పూరి, దొర బాబు, మహేష్, ప్రసన్న కుమారి ఉదయ లక్ష్మీ, శ్రీ లక్ష్మీ, హేమ నళిని, తదితరులు పాల్గొన్నారు

కొండారెడ్డిపల్లి పీహెచ్‌సీ నిర్మాణ పనులు అక్టోబర్ 5లోగా పూర్తి చేయాలి

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి.

మౌలిక వసతులు ముందుగానే సిద్ధం చేయాలి.

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 24):

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ గురువారం పరిశీలించారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్ దేవ సహాయం సంబంధిత అధికారులతో కలిసి ఆయన నిర్మాణ స్థలాన్ని సందర్శించి పనుల పురోగతిని, భవన నిర్మాణ నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. భవన నిర్మాణంలో వినియోగిస్తున్న సామగ్రి, పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి అక్టోబర్ 5వ తేదీలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు.అవసరమైన చోట అదనపు సిబ్బందిని, వనరులను వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో నాణ్యత విషయంలో మాత్రం ఎలాంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. భవన నిర్మాణంలో నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.పీహెచ్‌సీ భవనం ప్రజల ఆరోగ్య సేవలకు ఉపయోగపడే కీలకమైన ప్రభుత్వ భవనం కావడంతో నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. భవనం దీర్ఘకాలం మన్నికగా ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని, నాణ్యతలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యతను పరిశీలించడంతో పాటు, పనులు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలనిఅధికారులకు సూచించారు. పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు.నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణంతో పాటు వైద్య సేవలకు అవసరమైన సదుపాయాలు, ఇతర మౌలిక వసతులను కూడా సిద్ధం చేయాలని సూచించారు.పీహెచ్‌సీ ప్రారంభించే సమయానికి భవనం పూర్తిస్థాయిలో వినియోగానికి సిద్ధంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు సమర్థవంతంగా అందేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, భవనం నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రజలకు సేవలు అందుబాటులోకి వచ్చేలా సంబంధిత శాఖల అధికారులుసమన్వయంతో పనిచేయాలని సూచించారు.నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, గడువు పొడిగింపులకు అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో పనులు కొనసాగించాలని సూచించారు.



మూతపడనున్న
బ్యాంకింగ్ వ్యవస్థ

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 24

బ్యాంక్ యూనియన్లు భారత ప్రభుత్వం ఆర్థిక శాఖతో జరిపిన చర్చలు విఫలమైనందున 28-09-2026 నుండి 30-09-2026 వరకు అన్ని ప్రభుత్వ రంగి బ్యాంకులు సమ్మెలో పాల్గొన్నాయి. ఈ సమయంలో ఆన్లైన్ బ్యాంకింగ్, ఏటీఎం మరియు మొబైల్ బ్యాంకింగ్ సేవలు మినహా ఇతర బ్యాంకింగ్ సేవలకు కలగవచ్చు ఈ విషయాన్ని ప్రజలు గమనించి తదనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



బోసి గ్రామంలో కర్ర వినాయకునికి
జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు

నిర్మల్ జిల్లా: తానూర్ మండలం (మీడియా టుడే) సెప్టెంబర్ 24, 2026

తానూరు మండలం బోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక శివాలయంలోని గణేశునికి, శివునికి పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు మొత్తం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. పండుగలన్నీ కలిసిమెలసి జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి
జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా: బాసర (మీడియా టుడే) సెప్టెంబర్ 24, 2026



గోదావరి పుష్కరాలకు బాసరకు వచ్చే భక్తులందరికీ అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసరలో పుష్కరాల పనులను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల పార్కింగ్, వీఐపీ, వీవీఐపీ ల పార్కింగ్, హెలిప్యాడ్ నిర్మించనున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల రాకపోకల సామర్థ్యానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను ఆయా మార్గాలవారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. భక్తుల అవసరాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు అంతా పుష్కరాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని చెప్పారు.అనంతరం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు.ఈ పరిశీలనలో ఖైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గీతంలో పరిశ్రమ-ఆధారిత అభ్యాసం
డేటా సైన్స్ ఆచరణాత్మక శిక్షణపై రెండు రోజుల కార్యశాల ప్రారంభం

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 24 :



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం, డేటా సైన్స్ ఆచరణాత్మకంగా వినియోగించడంపై దృష్టి సారించి, విద్యార్థులకు పరిశ్రమ-ఆధారిత అభ్యాస అనుభవాన్ని అందించేందుకు గాను 'డేటా సైన్స్: ఆచరణాత్మక శిక్షణ' పేరిట రెండు రోజుల కార్యశాలకు గురువారం శ్రీకారం చుట్టింది. డేటా సైన్స్ సాధనాలు, డేటా విశ్లేషణ, ప్రీప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్, టాబ్లో ఉపయోగించి డేటా విజువలైజేషన్, వాస్తవ ప్రపంచ కేస్ స్టడీస్, పరిశ్రమ అనువర్తనాలపై ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా, విద్యాపరమైన అభ్యాసానికి, పరిశ్రమ పద్ధతులకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేలా ఈ కార్యశాలను రూపొందించారు. హబ్ల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు, ఏజిస్ సాఫ్ట్ టెక్ యొక్క టెక్ లీడ్, టాబ్లో రాయబారి దేవాంశు తాయల్ ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించి, ఆచరణాత్మక సెషన్లు, పరిశ్రమ-కేంద్రీకృత అంతర్దృష్టుల ద్వారా విద్యార్థులను నిమగ్నం చేశారు. బి.టెక్. మూడవ, నాల్గవ ఏడాది, ఎం.టెక్. విద్యార్థులు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొంటూ, డేటాను అర్థవంతమైన అంతర్దృష్టులుగా, ప్రభావంగా మారుస్తూ, నేర్చుకోవడానికి, అన్వేషించడానికి, విశ్లేషించడానికి, దృశ్యమానం చేయడానికి, ఆవిష్కరించడానికి ఒక అవకాశాన్ని పొందారు. సీఎస్ఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మహబూబ్ షేక్ బాషా ప్రారంభోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించారు. కార్యక్రమ నిర్వాహకురాలు ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్, ప్రధాన శిక్షకుడిని ఆహ్వానించి, విద్యార్థులకు పరిచయం చేశారు. జ్యోతి బంకపల్లి, డాక్టర్ యు. శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు.

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుపై పని ఒత్తిడి తగ్గించాలి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 24



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆత్మహత్యాయత్నం నకు కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని,నిరంతర అధికారుల పర్యవేక్షణ మరియు ఉపాధ్యాయుల కొరత వల్ల మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యా యత్నం చేసుకోవడం జరిగింది. దీనికి కారణమైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఇటువంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ నేడు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన విరామం లో సల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో కేవలం ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని ఐదు తరగతులు 18 సబ్జెక్టులు 15 వరకు బుక్స్ బోధించడం మరియు అనేక బోధ నేతర ప్రధానోపాధ్యాయ బాధ్యతల వల్ల ప్రాథమిక ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పదేపదే తనిఖీ చేయడం వల్ల ఈ ఒత్తిడి మరింత రెట్టింపు అయింది.జి ఓ ఎం .ఎస్ నెంబర్ .25 ప్రకారం 60 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో కేవలంఇద్దరుఉపాధ్యాయులు మాత్రమే ఉండాలని సూచిస్తుంది. ఇది పూర్తిగా ఆశాస్త్రీయమైనది అసంబద్ధమైనది, అర్థరహితమైనది. కావున వెంటనే ఈ జీవో

పీఎం కుసుమ్-2 మెగావాట్ల
సౌర విద్యుత్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం



మీడియా టుడే ఎర్రుపాలెం:

పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను 33/11 కేవీ వెంకటాపురం సబ్‌స్టేషన్ కు గురువారం అనుసంధానం చేశారు.ఎర్రుపాలెం మండల వెంకటాపురం సబ్‌స్టేషన్ పరిధిలో గతంలో అనుసంధానం చేసిన ఒక మెగా వాట్ సౌర విద్యుత్తు తో పాటు మరొక రెండు మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ (మొత్తం మూడు మెగావాట్లు) ఈరోజు గ్రిడ్‌కు విజయవంతంగా అనుసంధానం (సింక్రనైజేషన్) చేశామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు.ఎస్ఈ మాట్లాడుతూ సౌర విద్యుత్ వ్యవస్థ ద్వారా సౌరశక్తిని వినియోగించుకోవడంతో పాటు పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం లభించనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా సంస్థకు అదనపు విద్యుత్ లభ్యత పెరిగి, స్థానికంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానున్నదన్నారు.రైతులకు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం లభిస్తుందన్నారు.ఇప్పటి వరకు పి ఎం కుసుం పథకం కింద ఐదు ప్లాంట్ల ద్వారా 11 మెగా వాట్స్ సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను గ్రిడ్ కు అనుసంధానం చేయటం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 55 సౌర విద్యుత్తు ప్లాంట్లకు 93.5 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక చేయగా, మిగతా ప్లాంట్స్ పనులు పురోగతిలో ఉన్నవి.ఇవి రెండు లేదా మూడు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. ఇవే కాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్ల దగ్గర్లో ఉన్న ప్రభుత్వ భూములు సేకరించి సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లా విద్యుత్ శాఖ సన్నాహాలు చేస్తుందన్నారు. ఇప్పటికే తిరుమలాయపాలెం, పెద్దగోపతి ,తల్లాడ సబ్ స్టేషన్ లో సంస్థ స్వయంగా ఒక్కో మెగావాట్ విద్యుత్ ప్లాంట్ల పనులు చేపట్టామన్నారు. పీఎం కుసుమ్ పథకం ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ, సుస్థిర విద్యుత్ ఉత్పత్తి దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ వేగంగా అడుగులు వేస్తుందనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, డి ఈ ఎం ఆర్ టి కిరణ్ చక్రవర్తి, కన్స్ట్రక్షన్ ఏడీఈ రామకృష్ణ, మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ,ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జి. అనుష, ఏఈ సతీష్ తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక పరిశోధనను ప్రజోపయోగంగా మార్చాలి
గీతం ఆతిథ్య ఉపన్యాసంలో శాస్త్రవేత్త డాక్టర్ బిపిన్ కుమార్ గుప్తా



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 24 :
ప్రాథమిక పరిశోధనను ప్రజోపయోగంగా మార్చాలిన ఆవశ్యకత

ఎంతైనా ఉందని, పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయాలని న్యూఢిల్లీలోని సీఐఎస్ఆర్-జాతీయ భౌతిక శాస్త్ర ప్రయోగశాల శాస్త్రవేత్త డాక్టర్ బిపిన్ కుమార్ గుప్తా అన్నారు. శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించుకోవాలని, లక్ష్యాలను పట్టుదలతో సాధించాలని, భారతదేశ సాంకేతిక స్వావలంబనను బలోపేతం చేయగల స్వదేశీ సాంకేతికతల అభివృద్ధికి దోహదపడాలని విద్యార్థులను ప్రోత్సహించారు. హైదరా బాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ కోసం కొత్తగా అభివృద్ధి చెందుతున్న నానో/క్వాంటం పదార్థాల రూపకల్పన, ఆవిష్కరణ, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. సెమీకండక్టర్, క్వాంటం సాంకేతికతల కేంద్రం సహకారంతో, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. డాక్టర్ గుప్తా విద్యార్థులకు నానోపదార్థాలు, అభివృద్ధి చెందుతున్న టుడీ (ద్విమితీయ) పదార్థాలు, క్వాంటం పదార్థాలను ప్రాథమికంగా పరిచయం చేస్తూ, వాటి పరిమాణంపై ఆధారపడిన లక్షణాలు, సంభావ్య అనువర్తనాలను వివరించారు. క్వాంటం పదార్థాల పరిశోధన పరిణామ క్రమాన్ని ఆయన వివరిస్తూ, నానో/క్వాంటం సాంకేతికతలలోని పురోగతులు ఆరోగ్య సంరక్షణ, బయోమెడికల్ ఇమేజింగ్, ఫార్మాస్యూటికల్స్, కమ్యూనికేషన్స్, ప్రజాభద్రత, నకిలీ నిరోధక సాంకేతికతలకు ఎలా దోహదపడతాయో వివరించారు. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంతరెడ్డి ముడిమాల, అతిథికి స్వాగతం పలికి, విద్యార్థులకు ఆయనను పరిచయం చేసి, సత్కరించారు. ఈఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ శాంతను సాహా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాయికల్ జలపాతం ఉగ్రత
రాయికల్ గ్రామ సర్పంచి అఖిల



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 24

కరీంనగర్ జిల్లాసైదాపూర్ మండల కేంద్రంలోని రాయికల్ గ్రామంలో రాయికల్ వాటర్ ఫాల్స్ కురుస్తున్న వర్షాలకు వాటర్ ఫాల్స్ ఉగ్రత బుధవారం సాయంత్రం నుండి కురుస్తున్న వర్షాలతో రాయికల్ వాటర్ ఫాల్స్ ఉధృతంగా వస్తుంది చుట్టూ పచ్చని చెట్లు పక్షుల కిల కిల మధ్య ఆ నీటి సౌండ్స్ ల తో ముందు సామజిక అడవి పెంపకం , తరువాత మోదీన్ చెరువు తో పర్యాటక్కులని ఎంతగానో ఆకర్షస్తున్న సహజసిద్ధమైన రాయికల్ వాటర్ ఫాల్స్ కలదు. రాష్ట్రము లోనే దగ్గర దాకా వెళ్లి ఆనంధించే వాటర్ ఫాల్స్ రాయికల్ వాటర్ ఫాల్స్ దీనికి ప్రత్యేక గుర్తింపు కలదు. దాదాపు 70 మీటర్స్ ఎత్తునుండి 5వర్షలలో క్రిందికి పడుతుంది పర్యాటకులు దగ్గర దాకా వెళ్లి నీటిలో తడిసి మంత్ర ముద్దులు కావచ్చు ఇట్టి వాటర్ ఫాల్స్ గుట్ట క్రింది నుండి దాదాపు 500 మీటర్ల మీద గుట్ట ఎక్కిన తర్వాత ఈ వాటర్ ఫాల్స్ కనబడుతుంది.ఈ వాటర్ ఫాల్స్ కరీంనగర్ నుండి 55 కిలోమీటర్ల దూరం వరంగల్ నుండి 47 కిలోమీటర్ల, సిద్దిపేట నుండి 73 కిలోమీటర్ల దూరంలో మూడు జిల్లాలసరిహద్దులో కలదు. ఇట్టి వాటర్ ఫాల్స్ దాదాపు 12 సంవత్సరంలో క్రితం నుండి వివిధ సామజిక మధ్యామల ద్వారా ఫేస్బుక్, వాట్సాప్, ప్రింట్ మీడియ, మరియు ఎలక్రానిక్ మీడియా ద్వారా ప్రచుర్యం లోకి వచ్చింది.రాయికల్ గ్రామం నుండి దాదాపు 5 ఎ దూరం లో గల అడవి ప్రాంతం లో కలదు. ఈ గుట్టలు వంగర శివారు నుండి ఉమ్మాపూర్ శివారు వరకు విస్తరించి ఉన్నాయి. కరీంనగర్ నుండి కేశపట్నం, సైదాపూర్, రాయికల్ సుమారు 1 నుండి1.5 గంటల ప్రయాణం, వరంగల్ నుంచి ముల్కనూర్ వంగర రాయికల్, సుమారు53 కి.మీ. జలపాతం ఉన్న ప్రాంతం పూర్తిగా గ్రామీణ అడవి ప్రాంతం కావడంతో అక్కడ ఇలాంటి దుకాణాలు, హోటల్స్, లేదా, రెస్ట్ రూమ్ వంటి సౌకర్యాలు ఉండవు. ఈ వాటర్ ఫాల్స్ పశ్చిమ వైపు బయన్న కిల్ల కలదు అక్కడ ఆనాటి కోటలు కట్టడాల ఆనవాళ్లు బయన్న దేవుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలు కూడా ప్రస్తుతం కలవు.సర్వయపేట గ్రామ శివారులో ప్రస్తుతం సర్దార్ సర్వపాపన్న విగ్రహం ఏర్పాటు మ్యూజియం ఏర్పాటు జరుగుతుంది. ఉత్తరంవైపు ఫారెస్ట్ అర్బన్ పార్క్ జిల్లాలగడ్డ లో ఏర్పాటు చేయడం తూర్పున వంగర లో మాజీ ప్రధానిపీ.వీ.నరసింహారావుపార్క్ ల మధ్యలో రాయికల్ వాటర్ ఫాల్స్ కలదు. గత 12 సంవత్సరాలనుండి ఈ వాటర్ ఫాల్స్ కి 1రూపాయి కూడా ప్రభుత్వం ఖర్చు చేయలేదు కనీసము ప్రాథమిక మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు.అప్పటి జిల్లా కలెక్టర్ సర్వరాజ్ హమ్మద్ , పోలీస్ ఉన్నత అధికారి సీపీ కమలసన్ రెడ్డి, అప్పటి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, వరంగల్ అప్పటి ఫారెస్ట్ కాంజార్వేటర్ అగ్బర్ మరియు పర్యాటక శాఖ డైరెక్టర్ బుర్ర వెంకటేశం సందర్శించిన ఎటువంటి మౌలిక సదుపాయంలు కల్పించలేదు. ప్రస్తుతం మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గత 32 మాసాలలో కూడా ఒక రూపాయి ఈ వాటర్ ఫాల్స్ కిఖర్చుచేయలేదు. పర్యాటకులకు రాయికల్ గ్రామం నుండి వాటర్ ఫాల్స్ చేరడానికి దాదాపు 5 కిలోమీటర్ల దూరం మట్టి రోడ్డు దాదాపు రెండు ఫీట్ల మేర అడుగడుగు గుంతలమయంతో కనీసం మోటార్ సైకిల్ వెళ్లలేని పరిస్థితి మరియు పర్యాటకులకు డ్రెస్సింగ్ రూమ్స్ టాయిలెట్ సీడ్స్ మంచినీటి వసతి గుట్ట పైకి మెట్ల మార్గం మోదిన్ చెరువు కట్టని అభివృద్ధి చేయడం విద్యుత్ సరఫరా లాంటి కనీస మరమ్మతులు కూడా లేకుంటుండడం ద్వారా పర్యాటకులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున మంత్రివర్యులు నీ రాయికల్ గ్రామ సర్పంచ్ చాడ అఖిల, మూడుసార్లు కలిసి కనీసం గుంతలు కూడపాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రివర్యులు డిఎంఎఫ్టి కింద పది లక్షల రూపాయలు గుంతలు కూడపడానికి కలెక్టర్ కి లెటర్ పంపిన ఇప్పటివరకు ఎటువంటి నిధులు మంజూరు ఇవ్వలేదు దయచేసి రాయికల్ వాటర్ ఫాల్స్ కి ప్రాథమిక మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని రోడ్డు మార్గాన్ని గుంతల పూడ్చాలని వాహనాలు చివరి వరకు వెళ్ళవు, ఖచ్చితంగా కాలినడకన (ట్రక్కింగ్) వెళ్ళవలసి ఉంటుంది. తాగునీరు, తినుబండారాలు, మీతో పాటు తెచ్చుకోవాలి. రాళ్లు జారే స్వభావం కలిగి ఉంటుంది. కాబట్టి నడకలో తగు జాగ్రత్తలు అవసరం, చీకటి పడేసారికి తిరిగి రావడం మంచిది.

భారీ వర్షాలు వల్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి
సర్పంచి నండ్రు అశ్విని
వాగులు వంకలు పార్లుతున్న ప్రదేశాలకు వెళ్లవద్దు



మీడియా టుడే ఎర్రుపాలెం:

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు,వంకలు , కాలువలు, చెరువులు ఉప్పొంగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎర్రుపాలెం సర్పంచి నండ్రు అశ్విని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున చేపలు పట్టేందుకు యువతులు ఉత్సాహపడతారని ఈ క్రమంలో వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని మేసులుకోవాలని సూచించారు. వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్లిళే రైతులు కల్వర్టులు, వాగులు, నీటి ప్రవాహాలు దాటేటప్పుడు అత్యంత జాగ్రత్త వహించాలని తెలిపారు, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితులను వాహన ప్రయాణాలు చేయొద్దని హెచ్చరించారు. వర్షాల కారణంగా చిన్నపిల్లలు వృద్ధులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు పోలీసు, రెవెన్యూ శాఖకు సహకరించి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏదైన అత్యవసర పరిస్థితి ప్రమాదం పొంచి ఉన్న ఎడల స్థానిక సర్పంచికి సమాచారం అందించాలని ఆమె కోరారు

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

తిపురారం: సెప్టెంబర్ 24 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



త్రిపురారం మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చెరుకుపల్లి సతీష్‌కు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. గురువారం ఉదయం గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేతకు వెళ్లిన గేదె సుమారు ఉదయం 5 గంటల సమయంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు యజమాని సతీష్ తెలిపారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ జేఎల్ఎం లావుడి రవి, పశు వైద్యాధికారి ఎల్. రామకోటి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని సతీష్ తెలిపారు. గేదె మృతితో తాను ఆర్థికంగా నష్టపోయానని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత యజమాని కోరారు.

వర్షానికి కూలిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
తృటిలో తప్పిన ప్రమాదం.. సిబ్బందికి స్వల్ప గాయం

త్రిపురారం సెప్టెంబర్24 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



త్రిపురారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి దెబ్బతిని కొంత భాగం కూలిపోయింది. ఈ ఘటనలో ఆఫీస్ సబార్డినేట్‌పై భవనం శిథిలాలు పడటంతో భుజానికి గాయమైంది. అయితే పెద్ద ప్రమాదం తప్పడంతో ఆసుపత్రి సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.ఘటన విషయం తెలుసుకున్న ఎంపీడీవో కుని రెడ్డి విజయకుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవనం పరిస్థితిని పరిశీలించి, సిబ్బంది భద్రతపై వివరాలు అడిగి తెలుసు కున్నారు.వర్షాల కారణంగా భవనం మరింత దెబ్బతినే అవకాశం ఉండటంతో సంబం ధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

హుజూర్ నగర్ లో గత 24 గంటలుగా
ఎడతెరిపి లేకుండా భారీ వర్షం

సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 24. మీడియా టుడే :

హుజూర్ నగర్ పట్టణం లొ ఏడ తెరపి లేకుంట నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తుంది. ఇంకా 24 గంటలు కూడా వర్షం వచ్చే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలియజేసినది. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండగలరు. పాత ఇండ్లలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లగలరు.ఎక్కడైనా పాత ఇండ్లు కూలినా, చెట్లు పడిపోయినా, కరెంట్ స్తంభాలు పడిపోయినా, డ్రైనేజీలు పొంగి రోడ్లపైకి నీరు వచ్చినా వెంటనే మా దృష్టికి తీసుకురాగలరు. అవసరం లేకుండా బయటకు రావద్దు వాగులు, వంకల దగ్గరకు వెళ్లవద్దు, మేము అందుబాటులో ఉన్నాము. దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సతీష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అశోక్, కోతి సంపత్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్.

" ముదిరాజ్ సింహ గర్జన "
చలో 26 న. సిరిసిల్ల
జిల్లా ఫిషరీస్ చైర్మన్ : చొప్పరి రామచంద్రం

రాజన్న సిరిసిల్ల స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 24 :



శనివారం 26 న , "ముదిరాజ్ సింహ గర్జన" సిరిసిల్ల అంబేద్కర్ సర్కిల్లో జరగబోయే మహాసభకు రాష్ట్రంలోని ముదిరాజ్ రాష్ట్ర నాయకులు, విద్యావంతులు, ఉద్యోగులు, న్యాయవాదులు, పాత్రికేయులు, యువకులు, విద్యార్థులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం కోరారు. ఆయన మాట్లాడుతూ. మా ముదిరాజ్ జాతి బిడ్డలకు అన్యాయం జరుగుచున్నదని , మా ప్రాదాన డిమాండ్లు:(1).బీసీ . డీ నుండి బీసీ ఎ లోకి మార్చాలి,జనాభాలో అత్యధికంగా ఉన్నా బీసీ . డి లో బలమైన కులాలతో పోటీ పడలేక విద్య, ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుంది. సామాజికంగా అత్యంత వెనుకబడిన మమ్ముల్ని బీసీ ఎ లోకి మార్చాలి. (2) చెరువులపై పూర్తి హక్కు ,మా జీవనాధారం చేపలు , వృత్తి పండ్లు ఫలాలు,. ప్రతి చెరువుపై మత్స్యకారులకే పూర్తి హక్కు కల్పించాలి. (3) 50 ఏళ్లు నిండిన ముదిరాజులకు , మత్స్యకారులకు పెన్షన్,జీవితాంతం చెరువులో కష్టపడి వయసు పైబడిన మత్స్యకారులకు నెల నెలకు పెన్షన్ ఏర్పాటు చేయాలి అని చొప్పరి రామచంద్రం కోరారు

విద్యుత్ ప్రమాదం చెప్పిరాదు
అప్రమత్తం అవసరంవిద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి

సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 24. మీడియా టుడే :

ఆర్నబ్ తుఫాన్, దాని యొక్క ప్రభావం వలన, గాలులు మరియు వర్షల వలన ప్రజలు విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన తగిన జాగ్రత్తలు: 1.తడిసిన కరెంట్ స్తంబాలను ముట్టుకోరాదు. 2.తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు. 3.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు. 4.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత, మీ ఊరు లైనమన్ కి మరియు కరెంటు ఆఫీసుకి తెలియచేయవలెను. 5.పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు. 6.ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు. 7.బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి. 8.కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు. 9.చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి. 10.మీ ఇల్లు లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు. 11.గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు. 12.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. 13.ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను. 14.వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను,లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. 15.కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు. ఉరుములు, మెరుపులు పిడుగులు వలన ప్రమాదాలు జరగవచ్చును. 16.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో ఆ ఊరికి సంబంధించిన, మీ ఊరులో ఉన్న, దగ్గర లో ఉన్న, అధికారి అయినా జె లఎల్ ఎం, ఎ ఎల్ ఎం, ఎ ఎల్ ఎం, మండల ఎ ఈ లేదా 1912 దృష్టికి తీసుకెళ్లాలి. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోండి.

సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్

ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 24 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్ తెలిపారు.గురువారం ఆలేరులోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ఆయన అధ్యక్షతన ట్రస్ట్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొట్ల పరమేశ్వర్ మాట్లాడుతూ దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని వచ్చే నెల 26వ తేదీ సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ట్రస్ట్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాయిబాబా స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. వార్షికోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ట్రస్ట్ సభ్యులు, భక్తులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. దేవాలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సాయిబాబా దేవాలయం అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహం నిమజ్జన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడికి వీడ్కోలు పలికారు.ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు కామిటికారి అశోక్, ఎలగందుల శ్రీనివాస్, సముద్రాల సత్యం, సముద్రాల శ్రీనివాస్ (ఐడియా), పల్లా వెంకట్ రెడ్డి, సీతా నవీన్, పడగల రాజేశ్వర్, కందుల నర్సింగరావు,మొగుళ్ల రాజిరెడ్డి తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

బుచ్చినాయక్ తండలో భక్తిశ్రద్ధలతో గణపయ్య నిమజ్జనం

భక్తి, ఐక్యత, సేవాభావంతో ఘనంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 24(మీడియాటుడే న్యూస్)



గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుచ్చినాయక్ తండలో గణపయ్య నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. నిమజ్జన వేడుకల్లో డప్పులు, తాళాల చప్పుళ్లు, భక్తిగీతాలు, నృత్యాలతో తండ వీధులు సందడిగా మారాయి. మహిళలు, యువత, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. బుచ్చినాయక్ తండ పెద్దల గౌరవ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవాభావానికి ప్రతీకగా నిలిచాయి. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు. “వచ్చే ఏడాది మరింత ఘనంగా మళ్లీ మా తండకు రావాలి గణపయ్యా” అంటూ భక్తులు భావోద్వేగంతో వీడ్కోలు పలికారు.

కొత్తపేట వద్ద పొలంలో బోల్తా పడిన ఆలుగడ్డల లారీ

108 సిబ్బంది కరుణాకర్,ఆమర్ చొరవతో క్షతగాత్రుడికి అత్యవసర చికిత్స

తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను ఎం జి ఎం కు తరలించిన 108 సిబ్బంది

నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి సెప్టెంబర్ 24 (మీడియా టుడే)న్యూస్



వరంగల్ జిల్లా వరంగల్ మండలం కొత్తపేట గ్రామం మూలమలుపు వద్ద ఆలుగడ్డల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి పొలంలో బోల్తా పడింది. ఎదురుగా మరో లారీ రావడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ అనిల్ సింగ్ (30) తీవ్రంగా గాయపడ్డాడు. ఎడమ చేయి విరిగింది. సమాచారం అందుకున్న వరంగల్ రైల్వే స్టేషన్ 108 అంబులెన్స్ సిబ్బంది ఈ ఎం టి కరుణాకర్, పైలట్ అమర్ సంఘటనా స్థలానికి చేరుకుని అత్యవసర చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనిల్ సింగ్‌ను వరంగల్ ఎం జి ఎం ఆసుపత్రికి తరలించారు.

వాణినగర్‌లో ఘనంగా లక్కీ కూపన్ డ్రా విజేతలకు అవార్డులు

అందజేసిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్


జగిత్యాల మీడియా టుడే– సెప్టెంబర్ 24



జగిత్యాల పట్టణంలోని వాణినగర్‌లో సనాతన ధర్మ వెల్ఫేర్ సొసైటీ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ కూపన్ డ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై లక్కీ కూపన్ విజేతలకు అవార్డులు, బహుమతులను అందజేశారు. అలాగే కార్యక్రమంలో నిర్వహించిన లడ్డూ వేలంపాటలో లడ్డూను ?71,116కు వడ్లకొండ చంద్రకళ, మణిదీప్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూ వేలంలో విజేతలుగా నిలిచిన చంద్రకళ, మణిదీప్‌ను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అభినందించారు. ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ యువత సనాతన ధర్మం, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజంలో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ దినేష్ కుమార్, కానిస్టేబుల్ రాజేందర్, సనాతన ధర్మ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మేడిశెట్టి నవీన్ కుమార్, కొప్పుల కృష్ణ, మంచాల శ్రవణ్, ఉప్పుగళ్ల విక్రం, ఉప్పుగళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

డీజే సౌండ్ సిస్టమ్ వాహనం సీజ్

జనగామ జిల్లాకొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 24:



మండలపరిధి లోని లక్ష్మక్కపల్లి గ్రామంలో నిబంధనలు అతిక్రమించి డీజే వినియోగించడంతో కొడకండ్ల పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి డీజే సౌండ్ సిస్టమ్‌ను వినియోగించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు చేయడంతో పోలీసులు డీజే సౌండ్ సిస్టమ్‌తో పాటు వాహనాన్ని సీజ్ చేశారు.
డీజే నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం అమల్లో ఉందని పోలీసులు తెలిపారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే డీజే యజమానులు, నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ చింత రాజు హెచ్చరించారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్‌గా ప్రతికంఠం పూర్ణచందర్ రాజు నామినేషన్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24(మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికల అధికారికి ఆత్మకూరు(ఎం)మాజీ జెడ్పీటీసీ సభ్యులు రెడ్ క్రాస్ సీనియర్ సభ్యుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు నామినేషన్ దాఖలు చేసారు.జిల్లా ఎన్నికలు అక్టోబర్ 4 వ తేదిన జరుగుతున్నట్లు వీరు తెల్పారు.ఈ కార్యక్రమంలో సోలిపురం ఎల్లారెడ్డి,జెట్ట యాదగిరి,కొత్తకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంట నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఏఈఓ ఎం అశోక్ కుమార్

డిజిటల్ పంట నమోదుకు గడువు సమీపిస్తోంది

ఈ నెల 30లోగా పంట నమోదు పూర్తి చేసుకోవాలి

ప్రభుత్వ పథకాలకు,ఇతర సేవలకు ఇట్టి వివరాలే ప్రామాణికం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24(మీడియా టుడే):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్ సూచించారు. ప్రభుత్వం నియమించిన పంట నమోదు సిబ్బంది రైతుల పొలాలను సందర్శించి సర్వే నంబర్, సాగు విస్తీర్ణం, పంట రకం తదితర వివరాలను డిజిటల్‌గా నమోదు చేస్తున్నారని తెలిపారు. రైతులు వరి, పత్తి, కంది తదితర పంటల సాగు వివరాలను సిబ్బందికి స్వయంగా ఖచ్చితంగా తెలియజేసి, ప్రతి సర్వే నంబర్‌లో పంట వివరాలు సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులు సర్వే సమయంలో పొలాల వద్ద అందుబాటులో ఉండి సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని, ఫోన్ ద్వారా వివరాలు తెలియజేసి నమోదు చేయించుకోకుండా స్వయంగా పంట వివరాలను పరిశీలించాలని కోరారు. పంట వివరాలు నమోదు చేసిన అనంతరం రైతుకు మెసేజ్ రూపంలో వివరాలు అందుతాయని, సర్వే జరిగిన రోజు నుంచి 72 గంటల్లోపు పంట వివరాల్లో ఏవైనా తప్పులు లేదా సవరణలు ఉంటే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మార్పులు చేసుకోవాలని, 72 గంటల తరువాత అట్టి వివరాలను ప్రామాణికంగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. రైతు సర్వే సమయంలో తన పంట వివరాలను తెలియజేయని పక్షంలో సిబ్బంది నమోదు చేసిన వివరాలనే ప్రామాణికంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు తాము సాగుచేస్తున్న వరి రకాన్ని, సాగు విస్తీర్ణాన్ని తప్పక నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు వివరాలు పంట కొనుగోలు తదితర ప్రభుత్వ వ్యవసాయ సేవలకు ఉపయోగపడనున్నందున రైతులు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. డిజిటల్ పంట నమోదు చివరి తేదీ 30-09-2026 కావడంతో గడువు కోసం వేచి చూడకుండా ఇప్పటివరకు పంట నమోదు చేయించుకోని రైతులు వెంటనే సంబంధిత సిబ్బందిని సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సమీపంలోని రైతువేదికను సంప్రదించాలని వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ కుమార్ కోరారు.



సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ మల్లూరు ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

ఆలయ విశిష్టత, స్వామివారి గొప్పతనం ప్రతిబింబించేలా మాస్టర్ ప్లాన్.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

ములుగు జిల్లా మంగపేట మండలం సెప్టెంబర్24 (మీడియా టుడే)

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లోని సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ, క్షేత్ర విశిష్టత ప్రతిబింబించేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు తో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్, చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు, దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులతో ఎవరికీ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మల్లూరు క్షేత్రంలోని దట్టమైన అడవులు, వందల ఏళ్ల నాటి వృక్షాలు, స్వచ్ఛమైన గాలి, సహజ జలవనరులతో కూడిన ఆహ్లాదకర వాతావరణం ఎంతో అరుదైనదని పేర్కొన్నారు. ఇటువంటి ప్రకృతి సంపదను కొత్తగా నిర్మించలేమని, ఎంత ఖర్చు చేసినా కొనుగోలు చేయలేమని తెలిపారు. ఆలయ పరిసరాల్లోని సహజత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల అవసరాలు, భవిష్యత్తులో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి ప్రదేశాలు, వాహనాల నిలుపుదల, రాకపోకలకు అనువైన మార్గాలు వంటి సౌకర్యాలకు మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ చరిత్ర, పురాణ నేపథ్యం, స్వామివారి విశిష్టతను భక్తులకు తెలియజేసేలా ఆకర్షణీయమైన శిల్పాలు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్ర గొప్పతనం ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా మాస్టర్ ప్లాన్‌ను అద్భుతంగా ఆవిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి సంపదను కాపాడుతూనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, మల్లూరు క్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ మండపం విస్తరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, భక్తుల సౌకర్యార్థం వసతి గదులు, కల్యాణ మండపం, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాలకు జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆలయ ఈ ఓ వీరస్వామి,తహసిల్దార్ రవీందర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంలో ఈనెల 28, 29, 30 తేదీలలో

జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

అఖిల భారత రైతు కూలీ సంఘం(ఎఐకెఎంఎస్) జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు24(మీడియా టుడే):



ఖమ్మంలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో జరుగు అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) జాతీయ మహాసభల పోస్టర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అడివ అడవయ, కుమార్ లు మాట్లాడుతూ అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్)నాలుగవ జాతీయ మహాసభల సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 28న వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో ప్రజలు, రైతు కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉన్న రైతాంగ సమస్యలు, వ్యవసాయ రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం, దేశాన్ని రక్షించుకోవడం తదితర అంశాలను ఈ మహాసభలలో చర్చించుకుని భవిష్యత్తు ప్రణాళికను, కర్తవ్యాలను రూపొందించు కోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయక విప్లవమే ప్రధానంగా ఈ మహాసభలలో చర్చలు జరుగుతాయన్నారు. భూమి సమస్య, పట్టాదారు పాసుపుస్తకాల సమస్య, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల సమస్యలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం అఖిలభారత రైతు కూలీ సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు, మిగులు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు కల్పించి రైతాంగానికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల బాలమల్లేష్ జిల్లా కోశాధికారి బర్మ బాబు, మండల నాయకులు మేకల వెంకటేష్,పాకాల నరేష్,పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, నల్ల నర్సింగరావు, దాసి అంబదాస్, జోగు లక్ష్మయ్య, వైద్యుల సత్తయ్య, నాగపురి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం.

అడవిలోనూ అద్భుత ప్రతిభ.. పట్టణ విద్యార్థులకు దీటుగా మామిడిగూడెం చిన్నారులు.

ఉత్తమ గురువులు...విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చగలరు.

మామిడిగూడెం, కొమరం భీమ్‌నగర్ కాలనీల్లో నూతన పాఠశాలలను ప్రారంభించిన...

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

ములుగు జిల్లా మామిడి గూడెం సెప్టెంబర్24(మీడియా టుడే)



మారుమూల గిరిజన గూడాల్లోని చిన్నారులకు విద్యను చేరువ చేసి, నాణ్యమైన విద్యావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరునాగారం మండలం మామిడిగూడెం గ్రామంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సమకూర్చిన 15 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో ఏర్పాటు చేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, కొమరం భీమ్‌నగర్ కాలనీలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 5 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో ఏర్పాటు చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలో ఎక్కడ పుట్టినా, ఎక్కడ పెరిగినా ప్రతి చిన్నారికి చదువుకునే అవకాశం ఉండాలన్నారు. పాఠశాలలు, రహదారులు, విద్యుత్ సౌకర్యం లేని మారుమూల అటవీ ప్రాంతాల్లోనూ విద్యకు ఆటంకం కలగకుండా అవసరమైన చోట కంటైనర్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గుత్తికోయ ఆదివాసీ గూడెమైన మామిడిగూడెంలో పరిమిత సౌకర్యాల మధ్య విద్యార్థులు ప్రదర్శిస్తున్న ప్రతిభ ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో పాటలు, కథలు, సంభాషణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారని ప్రశంసించారు. పట్టణ ప్రాంతాల విద్యార్థులకు దీటుగా గిరిజన చిన్నారులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు ఇర్ప మధు, సారంగం సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పట్టుదల కలిగిన గురువు విద్యార్థుల జీవితాలను మార్చగలరని, దేశానికి గొప్ప శాస్త్రవేత్తలు, విద్యావంతులు, ఉన్నత వ్యక్తులను అందించగల శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థుల కోసం సమయాన్ని కేటాయిస్తూ సరైన మార్గదర్శనం అందించే గురువులు వారి జీవితాల్లో శాశ్వత ముద్ర వేస్తారని మంత్రి పేర్కొన్నారు.జిల్లాలో విద్యావ్యవస్థ బలోపేతానికి పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, విద్యాశాఖ అధికారుల కృషిని మంత్రి అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించి, వారి చదువుకు పూర్తి సహకారం అందించాలని కోరారు.మామిడిగూడెంలో త్వరలో బోరు మంజూరు చేసి తాగునీటి సదుపాయం కల్పించడంతోపాటు సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.మంజూరైన రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు పొందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అటవీశాఖ సహకారంతో అంబులెన్సులు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించేలా మార్గాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి వెల్లడించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులతో మంత్రి ముఖాముఖిగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఏటూరునాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణబాబు, తహసీల్దార్, మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.